ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
23-5-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 113 పేజీలు: 12 వెల: 6.50

కూటమి అధికారంలోకి వస్తే
**అగ్నివీర్ రద్దు: రాహుల్**
5లో

బిజెపికి 305 పైనే
లోక్‌సభ సీట్లు: లాన్ బ్రెమ్మర్

# ఇవిఎంలలో డేటా భద్రం

- పోలింగ్ రోజున 9 చోట్ల ఇవిఎంలు ధ్వంసం
- వాటిలో ఏడు ఘటనలు మాచర్లలోనే
- ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై కేసు నమోదు
- మిగిలిన ఘటనలపై కూడా దర్యాప్తు చేస్తున్నాం
- మీడియాతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా




**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున తొమ్మిది చోట్ల ఈవీఎంలు ధ్వంసమయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.వీటిలో 7 ఘటనలు మాచర్ల నియోజకవర్గంలోనే చోటు చేసుకున్నాయన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ఇవిఎంలను ధ్వంసం చేసారు.కేవలం ఎన్నికలను ఆపాలనే దురుద్దేశంతో ఈ చర్యలకు పాల్పడ్డారన్నారు. ఇవిఎంల ధ్వంసం ఘటనలన్ని వెబ్‌కాస్టింగ్ ద్వారా పరిశీలించామన్నారు.అయితే ఇవిఎంలను ధ్వంసం చేసినా డేటా భద్రంగానే ఉందన్నారు.అందువలనే కొత్త ఈవీఎంలతో పోలింగ్ కొనసాగించా మన్నారు. మాచర్ల ఎంఎల్ఎ స్వయంగా ఈ ఘటనల్లో పాల్గొన్నారనడానికి తమ వద్ద కచ్చితమైన సాక్ష్యాలున్నాయన్నారు. ఇటువంటి ఘటనలు ప్రజా స్వామ్య వ్యవస్థలో సిగ్గుతో తలదించుకోవాల్సి నవన్నారు. ఈ ఘటనకు సంబంధించి సిట్‌కు పోలీసులు అన్ని వివరాలను అందించారన్నారు. 20వ తేదిన రెంటచింత ఎస్ఐ ఈ ఘటనపై కోర్టులో మెమో దాఖలు చేసారన్నారు.ఈ కేసులో మొదటి నిందితునిగా పిన్నెల్లి ఉన్నారన్నారు.10 సెక్షనుల కింద ఆయనపై కేసులు పెట్టారు.వీటిలో ఆయనకు ఏడేళ్ల వరకు శిక్షలు పడే అవకాశం ఉందన్నారు.ఆయనను అరెస్ట్ చేయడానికి పోలీసులు బృందాలుగా వెళ్లారన్నారు.మిగతా చోట్ల కుడా కేసులు పెట్టి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎవర్ని వదిలిపెట్టే ప్రశ్న లేదన్నారు.ఈ ఘటనపై ఇసి ఆదేశాలతో అధికారుల బదిలీలు జరిగాయన్నారు. ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనలో మేము ఏమీ దాచిపెట్టలేదన్నారు. ఘటన జరిగిన మురుసటి రోజునే పోలీసులకు అన్ని ఆధారాలు అప్పగించి నట్లు వివరించారు.

ఇసి పోలింగ్ రోజు,తరువాత రోజు జరిగిన అన్ని ఘటనల్లోను పారదర్శకంగానే వ్యవహరించింద న్నారు. తగిన ఆధారాలు చూపిన ఫిర్యాదులను బట్టి వివిధ స్థాయిల అధికారులను,పోలీసులపై చర్యలు తీసుకున్నామన్నారు.ఈ నేరాభియోగ కేసులో నిందితులున్నా,వారి హోదా,స్థాయిని పట్టించుకోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజున గొడవలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో 82శాతం వరకు పోలింగ్ జరిగిం దన్న, అక్కడక్కడ తప్పించి ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయన్నారు.ఇందుకు ఇసి ముందస్తు చర్యల్లో భాగంగా తీసుకున్న పకడ్బంది ఏర్పాట్లు అన్నారు.ఇక రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్ జరిగే పరిస్థితులు లేవన్నారు.



బుధవారం తిరుమలేశుని దర్శించుకున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు

## కొత్త ప్రభుత్వంతో సత్సంబంధాలు సాగిస్తాం

### తిరుమలలో తెలంగాణ ప్రభుత్వ నిర్మాణాలు

### రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో భక్తులకు సౌకర్యాలు

### తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి


**తిరుమల, మే 22ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వం సహ కారంతో రెండు తెలుగురాష్ట్రాల మధ్య సత్సంబం ధాలు నెలకొనాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలంగాణా ముఖ్యమంత్రి కె.రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమలకు వచ్చే తెలం గాణ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు తెలంగాణ ప్రభుత్వం తరపున తిరుమలలో కల్యాణ మండపం, వసతిగృహం నిర్మాణానికి కృషిచేస్తాన న్నారు. ఇందుకు ఏపిలో ఏర్పాటుకానున్న కొత్త ప్రభుత్వం సహకారం తీసుకుంటానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అందరూ సంతోషంగా ఉన్నా రని, వాతావరణం అనుకూలించి సకా >>2

## అల్పపీడన ప్రభావం

### రాష్ట్రానికి భారీ వర్ష సూచన

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బంగాళా ఖాతంలో ఏర్పడునున్న అల్పపీడన ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.ఉపరితల ఆవర్తనం కారణంగా ఏర్పడే అవకాశాలున్న అల్పపీడన ప్రభావం సముద్ర తీర ప్రాంతాలపై ఉంటుంది.ఇది క్రమంగా వాయుగుండంగాను మారే అవకాశాలు ఉన్నాయి. వాతావరణ శాఖ అందిస్తున్న సమాచారాన్ని అనుసరించి ఉపరితల ఆవర్తనం కారణంగా నేటి రాత్రికి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడ నుంది. ఇది తమిళనాడు పరిసర ప్రాంతంలో ఆవరించి ఉంటుంది.ఇది క్రమంగా ముందుకు జరుగుతూ ఈశాన్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయానికి వాయుగుండంగా మారే అవకాశ ముంది. దీని ప్రభావంతో ఈ రోజు రాత్రికి, గురువారం విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, >>2





మాచర్ల ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నేరాభియోగాన్ని ధృవీకరిస్తూ పోలీసులు విడుదల చేసిన సిసి పుటేజీ, పక్కన పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి

## పోలీసుల అదుపులో ఎమ్మెల్యే పిన్నెల్లి!

### ఇవిఎం ధ్వంసం కేసులో రామకృష్ణారెడ్డిని నిందితునిగా చేర్చిన పోలీసులు

### ఆయన అరెస్టుకు ఆదేశాలు జారీ చేసిన సిఇసి

### సంగారెడ్డిలో అదుపులోకి తీసుకుని మాచర్ల తీసుకువస్తున్న పోలీసులు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా మాచర్ల ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు బుధవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు.ఆయనను విచారించిన మీదట అరెస్ట్‌ను అధికారికంగా దృవీకరిస్తారు.నియోజకవర్గ పరిధిలో ఉద్దేశపూర్వకంగా అల్లరు రెచ్చగొట్టిన కేసులో ఆ అసెంబ్లీ సిగ్మెంట్ ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్ట్ చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు చేసింది.ఇందుకు అనుగు ణంగా పోలీసులు సన్నద్ధమవుతున్నారు. ఆయన కోసం గాలింపు చర్యలు మమ్మురం చేసారు. తాను ఎక్కడికి పారిపోలేదు, హైదారాబాద్‌లో ఉన్నట్లు వీడియో షార్టలతో పిన్నెల్లి ప్రకటించిన నేపథ్యంలో ఆ నగరానికి పోలీసులు బయలు దేరారు. మాచర్ల అసెంబ్లీ సిగ్మెంట్‌లోని పోలింగ్ కేంద్రం 202 ఇవిఎంను ధ్వంసం చేసిన ఘటనలో ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని నిందితునిగా పోలీసులు చేర్చారు. ఇవిఎం ధ్వంసానికి సంబం ధించిన అన్ని వీడియో పుటెజీలు పల్నాడు జిల్లా కలెక్టరు కేంద్ర ఎన్నికల సంఘానికి >>2

## అల్లర్ల నిందితులు ఎవరినీ వదలం

### 4668 మంది నేరస్తులుగా గుర్తింపు

### కొందరి అరెస్టు, మరికొందరికి నోటీసులు

### 301 సమస్యాత్మక ప్రాంతాల్లో మూడు రోజులుగా కార్డన్ సర్చ్, అదుపులో శాంతి భద్రతలు: డిజిపి హరీష్ కుమార్ గుప్త



**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున,అనంతరం రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలకు బాధ్యులైన ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని ఎపి డిజిపి హరీష్‌కుమార్ గుప్తా స్పష్టం చేసారు.నిందితులు ఎంతటి వారైన అరెస్ట్ చేసి తీరతామన్నారు. రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలకు సంబంధించి 4668మందిని నేరస్తులుగా గుర్తించామన్నారు. వీరిలో కొందరిని అరెస్ట్ చేసామన్నారు.కొందరికి నోటీసులు జారీ చేసామని తెలిపారు. డిజిపి హరీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 33 కేసులు ఇప్పటికే నమోదైనట్లు తెలిపారు.మరి కొన్నికేసులు సిట్ దర్యాప్తు సందర్భంలో పోలీసు దృష్టికి వచ్చాయన్నారు.ఈ క్రమంలో ఆయా కేసుల్లో ఉన్న 85 మందిపై నేరచరిత్రకు సంబంధించి షీట్ తెరచినట్లు తెలిపారు. ముగ్గురిపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, మరో ఇద్దరిని బహిష్కరణ చేయాలని ఆయన ఎస్‌డిపివోలకు ఆదేశాలను జారీ చేసా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 301 సమస్యాత్మక ప్రాంతాల్లో గత మూడు రోజులుగా కార్డన్ సర్చ్ నిర్వహించామన్నారు. ఇది ఇంకా కొనసాగిస్తామ న్నారు. ఇప్పటికి ఎటువంటి పత్రాలు లేని 1,104 వాహానాలను జప్తు చేసినట్లు వెల్లడించారు.482 లీటర్ల ఐడీ లిక్కర్,33.32 లీటర్ల మద్యం,436 లీటర్ల నాన్ డ్యూటీ లిక్కర్‌ను స్వాధీనం చేసుకు న్నట్లు వివరించారు.


ఎక్కడైనా చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్య కలపాలు,అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి సమాచారముంటే వెంటనే స్థానిక పోలీసు లకు లేదా 112/100కు నంబర్లుకు, >>2

## స్కూళ్లు తెరిచే నాటికి పుస్తకాలు రెడీ

### విద్యాశాఖ అధికారులకు సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశం

### జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం

**విజయవాడ, మే 22, ప్రభాతవార్త :** విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, బ్యాగులు అందుబాటులో ఉంచాలని ఈమేరకు ఇప్పటి నుండి ఏర్పాట్లు చేయాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 2024–25 విద్యాసంవత్సరం సన్నాహక ఏర్పాట్లపై బుధవారం ఉదయం వెలగపూడి రాష్ట్రసచివాలయంలో అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. విద్యార్థులు ఉచితంగా ఇస్తున్న పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు ఏమేరకు సేకరించారో అడిగి తెలుసుకు న్నారు. జూన్12వతేదీ పాఠశాల ప్రారంభించేనాటికి వాటిని పాఠశాలల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నాడునేడు పనుల పురోగతిని, మధ్యాహ్న భోజన పథకం అమలుపై తీసుకుం టున్న చర్యలను తెలుసుకుని పలు సూచన లిచ్చారు. ఈసందర్భంగా విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ విద్యాసంవత్సరం సన్నా



హక ఏర్పాట్లును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జూన్ 10వతేదీలోగా విద్యార్థు లకు ఏకరూపదుస్తులు, పుస్తకాలు పంపిణీ చేసేం దుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఇప్పటికే 82శాతం పుస్తకాల ముద్రణ పూర్తయ్యి మండల స్టాకుపాయింట్లకు చేరాయని తెలిపారు. రానున్న విద్యాసంవత్సరంలో 1నుండి 10వతరగతి వరకు బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. రానున్న విద్యా సంవ త్సరం 1 నుండి 10 వరకు మొత్తం 70.42లక్షల మంది విద్యార్థులు నమోదు >>2



బుధవారం జెఎన్‌టియుధలో స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

## స్ట్రాంగ్ రూములవద్ద గట్టి నిఘా

### వర్షానికి తడవకుండా టార్పాలిన్ ఏర్పాట్లు

### జెఎన్‌టియులోని స్ట్రాంగ్‌రూములను తనిఖీ చేసిన కలెక్టర్

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో:** వర్షం వచ్చినా స్ట్రాంగ్‌రూమ్‌ల్లోకి ఒక్క చుక్క నీరు వెళ్లకుండా, స్ట్రాంగ్ రూమ్‌లు తడవకుండా టార్పాలిన్ ఏర్పాటు చేయాలని, వచ్చే 24 గంటల్లోపు టార్పాలిన్ ఏర్పాటు పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరంలోని జెఎన్ టియులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూములను, కౌంటింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్, సి అండ్ డి స్ట్రాంగ్ రూములను రోజు వారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. వచ్చే 4, 5 రోజుల్లో భారీగా వర్షం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో జెఎన్‌టియులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలోకి వర్షం నీరు లీకేజీ అయి వెళ్లకుండా అత్యంత పటిష్టమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

స్ట్రాంగ్ రూముల ముందు వెనుకభాగంలో టార్పాలిన్ ఏర్పాటు చేయాలని, పై అంతస్తు నుంచి నీరు లీకేజీ కాకుండా చూసుకోవాలని, ఒక్క చుక్క నీరు లోపలికి వెళ్లరాదన్నారు. స్ట్రాంగ్ రూములపైన ఎటువంటి మెటీరియల్ లేకుండా తొలగించాలన్నారు. ప్రతి స్ట్రాంగ్ రూముల ఎదుట లైటింగ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి వ్యూ బాగా కనిపించాలన్నారు. పై ఫ్లోర్‌లో ఉన్న మరుగు దొడ్లను మూసివేయాలని, ప్రతి చోటా లీకేజీలను తనిఖీ చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రతాచర్యలు అత్యంత పకడ్బందీగా ఉండా లన్నారు. కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమ త్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించా లన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాలను పోస్టల్ బ్యాలెట్ సి అండ్ డి స్ట్రాంగ్ రూములను, ఎలక్షన్ ఫేపర్ రూమ్, జనరల్ కౌంటింగ్ మెటీరియల్ రూముల వద్ద ఏర్పాటును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రాంభూపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, ఈఈ ప్రసాద్‌రెడ్డి, సిఐ రెడ్డప్ప, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు


## కంటైనర్ ట్రాలీని ఢీకొన్న ట్రావెల్ బస్సు

### ఒకరు మృతి, 12 మందికి తీవ్ర గాయాలు

**కావలి, మే 22 ప్రభాతవార్త:** దగదర్తి మండలం సున్నపుబట్టి జాతీయ రహదారిపై బుధవారం వేకువజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కంటైనర్ ట్రాలీని ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా 12 మందికి తీవ్ర గాయాలై నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలావు న్నాయి. విజయవాడ నుండి చెన్నై వైపు వెళ్తున్న శ్రీ వెంకట రమణ ట్రావెల్ బస్సు >>2

## మెప్మా ఎండిపై విచారణకు ఇసి ఆదేశం

**విజయవాడ,మే22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్ని కల్లో అధికార పార్టీకి అనుకూలరీతిలో వ్యవహరిం చారంటూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఎండీ విజయలక్ష్మిపై వచ్చిన ఫిర్యాదుపై రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి విచారణకు ఆదేశించారు. సిఎం జగన్‌కు సమీప బంధువైన ఆమె స్వయం సహాయక సంఘలతో పాటు తన పరిధిలోని సిబ్బందితో ఎన్నికల్లో అధికార పార్టీకి మద్దతుగా ప్రచారం చేయించారని గుంటూరుకు చెందిన కె.బాబూప్రకాశ్ గత నెల 24న ఇసికి ఫిర్యాదు చేశారు. ఇసి దానిని ఇటీవల సిఇఒ కార్యాలయానికి పంపించింది. దాంతో ఈ ఫిర్యాదుపై విచారించి 24 గంటల్లో నివేదిక పంపాలని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని సిఇఒ కార్యాలయం తాజాగా ఆదేశించింది. 'ఆడిట్ శాఖకు చెందిన విజయలక్ష్మి వైఎస్సార్సీ అధికారంలోని వచ్చాక డిప్యుటేషన్‌పై మెప్మా ఎండిగా చేరారు. డిప్యుటేషన్ ముగిసినా ఎండిగా కొనసాగడంతో పాటు ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించారు. స్వయం సహాయక సంఘాల మద్దతు ఆ పార్టీకి లభించేలా ఎన్నికల నోటిఫికేషన్‌కి రెండు రోజుల ముందు 'స్లమ్ లెవెల్ ఫెడరేషన్ల'కు రూ.42.50 కోట్ల రుణాలు మంజూరుచేశారు. వైఎస్సార్సీకి ఓట్లేయక పోతే తదుపరి రుణాలు నిలిపేస్తామని స్వయం సహాయక సంఘాల సభ్యులను బెదిరించారు. మెప్మాలో అనేక కుంభకోణాలు జరిగినా ఎండిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని బాబూప్రకాశ్ ఫిర్యాదులో ఆరోపించారు.



బుధవారం తిరుమలలో మనుమని తలనీలాలు ఇచ్చిన అనంతరం తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

# సత్సంబంధాలు సాగిస్తాం

>> లంలో వర్షాలు కురవడంతో నీటిసమస్య తీరిందన్నారు. ఏపిలో కొత్తప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రముఖ్యమంత్రిని కలుస్తానన్నారు. రెండు తెలుగురాష్ట్రాల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి కరువు పరిస్థితులు తొలగిపోవాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకున్నానన్నారు. ముఖ్య మంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా తిరుమలకు చేరుకుని బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ మహద్వారం వద్ద టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, రిసెప్షన్ ఓఎస్‌డి సత్రేనాయక్ స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ముఖ్యమంత్రి కుటుంబం అనంతరం ఆనంద నిలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నుదుటిన తిలకం ధరించి ఆలయంలోపల రేవంత్‌రెడ్డి ఆద్యంతం భక్తితో కనిపించారు. చిరునవ్వుతో అందరినీ పలకరించారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆయనను, కుటుంబసభ్యులను భక్తులు పలకరించారు. మనవడి పుట్టువెంట్రుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు.

## ట్రావెల్ బస్సు

>> దగదర్తి–కొడవలూరు మండలాల సరిహద్దు వద్ద సున్నపుబట్టి వెళ్లే సరికి డివైడర్‌ని ఢీకొని అనంతరం నెల్లూరు నుంచి విజయవాడ వెళ్తున్న కంటైనర్ ట్రాలీని ఢీకొని అదే మార్గంలో బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రావెల్ బస్సు డ్రైవర్ మేక శ్రీను(40) అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనలో తుళ్ళూరుకు చెందిన రమావత్ రాకేష్, ఆయన భార్య మాధవి, కుమార్తె, కుమారుడులు తీవ్ర గాయాలపాలయ్యారు. మాధవ పరిస్థితి విషమంగా వుందని పోలీసులు తెలిపారు.

# అదుపులో ఎమ్మెల్యే పిన్నెల్లి!

>> పంపారు. దీనిపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం పిన్నెల్లిని ఈ కేసులో నిందితునిగా చేర్చాలని ఆదేశించింది. వెంటనే అరెస్ట్ చేయాలని స్పష్టంగా తెలిపింది. దాంతో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా పల్నాడు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఆయన సోదరున్ని అరెస్ట్ చేసేందుకు పోలీసులు హైదారాబాద్‌తో సహా పలు అనుమానిత ప్రాంతాల్లో పిన్నెల్లి కోసం గాలిస్తున్నారు. హైదరబాద్ పరిసర ప్రాంతాల్లో ఏపీ పోలీసులు తెలంగాణా స్పెషల్ టాస్క్‌ఫోర్సు సహకారంతో గాలింపు చర్యలు నిర్వహిస్తున్నారు. పిన్నెల్లి సంగారెడ్డిలో వున్నారనే సమాచారంతో అక్కడి పోలీసులు అప్రమత్తమయ్యారు. సంగారెడ్డి జిల్లా కంది వద్ద పిన్నెల్లి కారును స్వాధీనం చేసుకున్నారు. కారు డ్రైవరను అదుపులోకి తీసుకున్నారు. పిన్నెల్లి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో అన్ని ఎయిర్‌పోర్టులను ఎపి పోలీసులు అప్రమత్తం చేసారు. లుకౌట్ నోటీసులు జారీ చేసారు. ఈ క్రమంలో సంగారెడ్డి ఎంఎల్ఎ పిన్నెల్లి కారుతో పాటు పట్టుబడ్డ ఆయన డ్రైవరును పోలీసులు విచారించారు.

ఈ క్రమంలో నిందితుని ఆచూకిని పోలీసులు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలోని ఒక కంపెనీ గెస్ట్ హౌస్‌లో పిన్నెల్లిని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను మాచర్ల తీసుకుని వస్తున్నారు. తన అరెస్ట్‌కు ఇసి ఆదేశాలు జారీ చేసిన క్రమంలో హైదారాబాద్‌లో పిన్నెల్లి పోలీసులకు స్వచ్ఛంధంగా లొంగిపోయి నట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఆయను పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో తన వ్యక్తిగత న్యాయవాదులతో పిన్నెల్లి ఉన్నట్లు చెబుతున్నారు. పిన్నెల్లిపై 10 సెక్షన్లుతో కేసులు నమోదు చేసినట్లు ఎపి సిఇఒ వెల్లడించారు.

# కరౌలిలో మూగ, చెవిటిబాలిక సజీవదహనం

**కరౌలి(రాజస్థాన్),మే 22:** రాష్ట్రంలోని కరౌలి జిల్లాలో 11 ఏళ్ల చెవిటి, మూగ బాలికపై పెట్రోలు పోసి సజీవదహనంచేసిన కేసు రాజస్థాన్‌లో నెలకొన్న శాంతిభద్రతలను ప్రశ్నిస్తోంది. బాలిక మృతితో ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. భరత్‌పూర్‌రేంజి ఐజి రాహుల్ ప్రకాష్ ఘటనా స్థలాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను కలిసి చర్చలుజరిపారు. అయితే ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా అత్యాచారంజరిగినట్లు లేదని, ఈకేసులో ఇంకా ఎవ్వరినీ అరెస్టు చేయలేదని ఐజి తెలిపారు. విచారణ వేగంగా జరుగుతోందని, ఈకేసులో నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను గుర్తించకపోయినా 10–12 మంది ఫోటోలను చూపించగా ఒకరిని గుర్తించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఆతనిపేరు లలిత అని కుటుంబ సభ్యులు చెపుతున్నారు. తనపై పెట్రోలుపోసి తగులబెట్టినట్లు బాలిక సైగలద్వారా చెప్పింది. ప్రస్తుతం నిందితుడికోసం పోలీసులు గాలిస్తున్నారు. ఐజి స్టేట్‌మెంట్‌ప్రకారం దర్యాప్తు చేసేందుకు సిట్‌ను ఏర్పాటుచేసామన్నారు. ఈనెల 11వ తేదీ జరిగిన ఈ సంఘటనపై హిండౌన్ నగరంలోని న్యూమండిపోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసానని, గుర్తుతెలియని దుండగులు తన కుమార్తెను సజీవదహనం చేసారని ఆమెను కొంత భాగం కాల్చివేసారని పోలీసులకు చెప్పానన్నారు. కుమార్తెను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చామని అక్కడ చికిత్స పొందుతూ ఆమె మరణించిందని, బాధితురాలి ప్రైవేటు భాగాలనుకూడా దుండగులు దగ్ధం చేసారన్నారు. తండ్రిఇచ్చిన వివరాలప్రకారం ఈనెల 9న ఇంటిబయట ఆడుకుంటున్న పదేళ్ల మూగ చెవిటి బాలికపై ఇంటికి 100 మీటర్ల దూరంలోని పొలంలో పెట్రోలు పోసి తగుల బెట్టారు. తర్వాత నగ్నంగా ఉన్న బాలిక తన ఇంటికి పరుగెత్తి తనపై నీళ్లపోసుకుంది. ఇద్దరు వ్యక్తులు రైలు పట్టాలవైపు పరుగులుతీసారని బాలిక సైగలతో తల్లికి చెప్పింది. గంగాపూర్ సిటీ తోటభీంకు చెందిన కుటుంబం కరౌలిజిల్లాలో అద్దెకుంటున్నారు. పరిస్థితి విషమించడంతో బాలికను జైపూర్ ఎస్ఎంఎస్‌కు తరలించారు. 14వ తేదీ సాయంత్రం ఆరున్నరగంటలకు చెవిటి మూగ నిపుణుడిచే బాలిక వాంగ్మూలాన్ని నమోదుచేసారు. ఈనెల 20న చికిత్స పొందుతూ మరణించిన తర్వాత 21న స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.



బుధవారం జార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ

## పుస్తకాలు రెడీ

>> కాగా, వారిలో ప్రభుత్వ పాఠశాలల్లో 36.54లక్షలమంది విద్యార్థులు నమోదు చేసినట్లు వివరించారు. పాఠశాల విద్యామౌలిక సదుపాయాల గురించి కమీషనర్ కె.భాస్కర్ వివరిస్తూ నాడునేడు ఫేజ్–2కింద 7వేల 29కోట్ల ఖర్చుతో పాఠశాల్లో రన్నింగ్ వాటర్‌తోకూడిన మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు, విద్యుత్‌సౌకర్యం, ఫర్నిచర్, పెయింటింగ్, పాఠశాల భవనాలకు మరమత్తులు చేపట్టినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లపై అపథకం డైరెక్టర్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వివరించారు. ఈకార్యక్రమంలో ఏపిఎస్డీ శ్రీనివాసరావు, విద్యాశాఖ డైరెక్టర్‌లు, అదనపు డైరెక్టర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎవరినీ వదలం

>> సమాచారం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం శాంతి భద్రతల పరిస్థితులు అదుపులో ఉన్నాయన్నారు. ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అల్లర్లు చోటు చేసుకున్న తిరుపతి, అనంతపురం, పల్నాడుజిల్లాలో పరిస్థితులు అదుపులోకి వచ్చాయన్నారు. అయితే కొందరు పనిగట్టుకుని సామాజిక మాధ్యమాల్లో జరిగి పోయిన ఘటనలను పదేపదే ప్రచారం.ప్రసారం చేస్తున్నారన్నారు. వారి వెంటనే ఈ చర్యలను మానుకోక పోతే, చాలా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిఘా వర్గాల హెచ్చరికలను అనుసరించి అల్లర్లు జరగడానికి అవకాశమున్న ప్రాంతాల్లో ముందస్తు ప్రాంతాల్లో బలగాలను భారీగా మోహరింప చేస్తున్నామన్నారు.

అనుమానితులను గమనించి అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన సిట్ దర్యాప్తు నివేదికను కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించామన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చే ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## అల్పపీడన ప్రభావం

>> ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణం కేంద్రం తెలిపింది. అల్పపీడనం ఏర్పడిన తర్వాత పొడి వాతావరణం కారణంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే కర్నూలు, చిత్తూరు, అల్లూరి సీతారామ రాజు, శ్రీ సత్యసాయి, కృష్ణా, ఎన్టీఆర్, ఉభయ గోదావరి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి. పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వాతావరణం ఆకాశంలో కన్పిస్తోంది. సన్నటి జల్లుగా వానలు కురుస్తున్నాయి. ఈ సందర్భంలో పిడుగులు పడే అవకాశం ఉందని విపత్తుల నియంత్రణ శాఖ హెచ్చరిస్తోంది.

# పంజాబ్ మహిళకు దుబాయ్ లాటరీలో రూ.8.3కోట్లు

**దుబాయి, మే 22:** దుబాయ్‌డ్యూటీఫ్రీ మలీనియం మలియనీర్ లాటరీలో భారతీయ మహిళకు జాక్‌పాట్‌తగిలింది. దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తాజాగా దుబాయ్ ఫ్రీ మిలీనియం మిలియనీర్‌ప్రమోషన్‌కోసం డ్రా నిర్వహించారు. ఈ డ్రాలో భారతీయురాలు ఒక మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 8.3 కోట్లరూపాయలు గెలుచుకుంది. పంజాబ్‌కు చెందిన పాయల్ ఈజాక్‌పాట్‌కొట్టారు. దీనితో ఆమె రాత్రికి రాత్రే కోటీశ్వరురాలయ్యారు. ఏప్రిల్‌లో పెళ్లిరోజు కానుకగా భర్త ఇచ్చిన నగదు బహుమతితో ఆమె ఆన్‌లైన్‌ద్వారా లాటరీ టికెట్‌కొనుగోలుచేసారు. అలాకొన్న లాటరీ టికెట్ పాయల్‌కు ఇపుడు అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఈనెల 16న తీసిన డ్రాలో ఆమె కొనుగోలుచేసిన లాటరీ టికెట్ నంబరు 3337కు జాక్‌పాట్ తగిలింది. దీనితో 8.3 కోట్ల భారీ ప్రైజ్‌మనీ ఆమె సొంతం అయింది. గడచిన 12 ఏళ్లుగా ఆమె దుబాయిలాటరీలో తన అదృష్టంప రీక్షించుకుంటున్నది. ఏడాదికి ఒకటి లేదా రెండుసార్లు భర్త, పిల్లలపేర్లమీద క్రమం తప్పకుండా లాటరీ టికెట్లు కొనుగోలుచేస్తున్నట్లు పాయిల్ తెలిపారు. చివరికి భర్త ఇచ్చిన క్యాష్ గిఫ్ట్‌తో కొన్న లాటరీ టికెట్ తనకు అదృష్టం తెచ్చిపెట్టిందన్నారు.

# తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక హీట్

### 25న ప్రచారం ముగింపు, ఓట్ల వేటలో అభ్యర్థులు బిజీ

### ఉమ్మడి జిల్లాల్లో ప్రధాన పార్టీల నేతల సుడిగాలి పర్యటనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే22:** తెలంగాణ రాష్ట్రంలో వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ మేరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మూడు ఉమ్మడి (వరంగల్, ఖమ్మం, నల్లగొండ) జిల్లాల్లో ఆయా పార్టీల నాయకులు తమదైన రీతిలో ఓట్లవేట కొనసాగిస్తున్నారు. సన్నాహక సమావేశాలతో అభ్యర్థులు పట్టభద్రులను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ప్రచార గడువు దగ్గరపడటంతో ఆయా పార్టీల అగ్రనేతలు ఉమ్మడి జిల్లాల్లో పతాక స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. తమ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రధాన పార్టీలన్నీ అన్ని రకాలుగా దృష్టి సారించాయి. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో విజయంపై ప్రధాన పార్టీల నేతలు ఎవరికీ వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈనెల 27న పోలింగ్ జరుగున్న నేపథ్యంలో 25న సాయంత్రం 4 గంటల వరకే ప్రచారానికి గడువు మిగిలి ఉంది. అసెంబ్లీలో విజయం సాధించిన కాంగ్రెస్ పట్టభద్రుల ఉప ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అధిక మెజారిటీ సంపాదించుకునేలా పావులు కదుపుతోంది. అందుకోసం క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తోంది. నిరుద్యోగుల కోసమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న(అలియాస్ చింతపండు నవీన్) పునరుద్ఘాటించారు. ఖమ్మంలో ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి పట్టభద్రులంతా మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న చింతపండు నవీన్‌కు సిపిఎం, సిపిఐ, ప్రొఫెసర్ కోదండరామ్ పార్టీ టిజెఎస్ మద్దతు ప్రకటించాయి. ఒకవైపు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ చెప్పారని, మరోవైపు జీవో 46 తీసుకువచ్చి పేదవర్గాలను అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ నుంచి ఓ అభ్యర్థి వస్తున్నారని, యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని వస్తున్న కాంగ్రెస్ పార్టీ తరఫున నేను బరిలో నిల్చున్నానని, పట్టబద్రులంతా ఆలోచించి ఓటు వేయాలని, నాకు మద్దతు ఇస్తున్న సిపిఎం, సిపిఐ, ఇతర పార్టీలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అని ప్రకటించారు.

భారీ మెజారిటీ సాధించేందుకు బిఆర్ఎస్ పావులు కదుపుతోంది. వడ్లకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు మాట మార్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు పట్టభద్రులే తగిన బుద్ది చెప్పాలని ఖమ్మంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విజ్ఞప్తి చేశారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రతిపక్షం బలంగా ఉండాలనే, అందుకే పట్టభద్రులంతా ప్రశ్నించే గొంతుకగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ సహా హాలియాలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన, అమలుకు సాధ్యంకానీ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మాయ మాటలు చెప్పే వారిని పెద్దల సభకు పంపవద్దని, విద్యావంతులనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి, అరచేతిలో వైకుంఠం చూపించి, మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టారన్నారు. కెసిఆర్ ఆల్‌రెడీ రైతుబంధు ఇస్తున్నారు కదా, కాంగ్రెస్ రూ.15వేలు ఇస్తుందని, కెసిఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే, కాంగ్రెస్ 2లక్షల రుణమాఫీ చేస్తుందం అంటూ మాయలో పడ్డారని వ్యాఖ్యానించారు. ఆరు గ్యారంటీల పేరుతో రకరకాల మాయమాటలు చెప్పి, అవి వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు. గతంలో ప్రజలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి పట్టభద్రులను అవమాన పరిచిన నాయకుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే స్థానం కోసం పట్టభద్రులను అవమానపరిచారని బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఆరోపించారు. అందుకు బిఆర్ఎస్‌కు గుణపాఠంచెప్పాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టు కోకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకే ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 23-05-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి రా.7.23
విశాఖ ఉ.9.14
వర్జ్యం మ.1.23-3.03
దు.ఉ.10.02-10.54, 2) మ.3.15-4.07
శుభసమయం ఉ.7.40-8.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త వ్యక్తులు పరిచయమై మీరు చేపట్టిన కార్యక్రమాలకు గాను ప్రోత్సాహాన్ని ఇస్తారు.

**వృషభం :** అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**కర్కాటకం :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**సింహం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం:** తొందపాటు నిర్ణయాలు తగదు. ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం తీసుకుంటారు.

**ధనుస్సు:** సన్మానాలు, వస్తులాభాలు పొందుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం :**మిత్రులతో ఏర్పడిన విభేదాలు తీరతాయి. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**కుంభం :** మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు

**మీనం :** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. దూరప్రయాణాలు లాభ సాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 353807
2nd Prize Rs.7000/- 29671
3rd Prize Rs.3500/-
03498 15887 31367 34589 50588
60332 62434 74254 76683 96921
4th Prize Rs.200/-
0219 3276 4192 4559 5017 5206 5381
7785 7930 9770
5th Prize Rs.100/-
1612 2424 2671 2952 5717 6653 7314
9326 9593 9959
6th Prize Rs.50/-
0276 2644 3917 4657 6196 7763 9169
0816 2834 4018 4766 6255 7793 9179
0868 2837 4024 4993 6476 7914 9301
1097 2851 4062 5020 6657 8046 9524
1288 2889 4093 5157 6710 8048 9529
1292 2896 4219 5168 6942 8087 9667
1624 2906 4242 5252 7067 8090 9774
1915 2931 4243 5393 7099 8142 9782
2164 3201 4365 5514 7261 8187 9785
2228 3232 4379 5544 7316 8251 9957
2291 3250 4450 5562 7336 8406
2526 3258 4483 5720 7347 8508
2549 3418 4506 5727 7420 8702
2578 3825 4555 5780 7507 8768
2607 3915 4597 6148 7701 8975

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 692503
2nd Prize Rs.7000/- 56529
3rd Prize Rs.3500/-
03461 07410 23441 30731 42889
45632 56337 75059 84909 86011
4th Prize Rs.200/-
0962 1212 1332 3327 4507 4989 5047
5631 6202 6293
5th Prize Rs.100/-
0123 1476 2682 3458 3958 5740 8502
8934 9479 9506
6th Prize Rs.50/-
0051 1683 3601 4917 7122 7740 8877
0187 1787 3646 4930 7181 7831 9198
0472 1958 3675 5057 7276 7848 9267
0479 2032 3830 5063 7291 7914 9299
0496 2169 3904 5651 7356 8128 9330
0544 2384 4044 5730 7373 8149 9382
0730 2462 4146 5978 7458 8164 9508
0751 2500 4170 5992 7576 8174 9542
0797 2630 4337 6040 7589 8263 9786
0834 2653 4425 6083 7591 8412 9815
0990 2809 4455 6340 7623 8497
1010 2822 4643 6616 7627 8755
1107 3409 4751 6818 7632 8785
1181 3483 4898 7013 7668 8827
1559 3571 4913 7114 7680 8838

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 522916
2nd Prize Rs.7000/- 68988
3rd Prize Rs.3500/-
07051 12255 18085 28048 45279
52931 59692 60833 87988 94223
4th Prize Rs.200/-
2228 2267 2716 2768 3287 4732 5374
6405 9118 9891
5th Prize Rs.100/-
0447 0664 1553 1857 2215 2312 2599
6262 9373 9492
6th Prize Rs.50/-
0080 1990 3238 5595 6978 8582 9219
0141 2027 3460 5786 7101 8618 9272
0745 2106 3694 5889 7167 8641 9280
0863 2122 3845 5900 7268 8661 9498
0877 2334 3899 5969 7285 8693 9525
0891 2345 3927 6046 7556 8706 9582
1103 2585 3960 6141 7601 8732 9825
1189 2620 4417 6147 7650 8790 9954
1221 2624 4577 6324 7692 8795 9971
1279 2823 4603 6328 7782 8819 9991
1281 2905 4906 6681 7918 8826
1379 3005 5257 6761 7987 8880
1482 3013 5346 6779 8067 8898
1726 3052 5526 6815 8292 8994
1966 3211 5544 6961 8300 9016

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 985715
2nd Prize Rs.7000/- 31728
3rd Prize Rs.3500/-
33940 35438 36196 43180 48594
74746 77912 81055 94535 95730
4th Prize Rs.200/-
0804 2805 5440 5452 6764 6816 6951
7373 9093 9350
5th Prize Rs.100/-
0288 0940 4342 5026 5078 5086 7555
7756 8859 8939
6th Prize Rs.50/-
0030 1994 3785 5478 6541 8219 9036
0069 2471 3891 5494 6655 8232 9049
0281 2563 4083 5694 6860 8319 9363
0379 2602 4113 5754 6874 8433 9416
0393 2684 4131 5781 6927 8495 9472
0401 2698 4217 5811 7183 8514 9616
0645 2745 4264 5867 7352 8564 9687
0690 2840 4293 6057 7464 8567 9696
0696 2898 4503 6158 7524 8643 9708
1118 2966 4669 6267 7530 8793 9835
1257 3193 4672 6303 8014 8834
1308 3223 4718 6307 8053 8845
1371 3345 4724 6375 8160 8906
1594 3464 5017 6401 8181 8918
1722 3624 5075 6525 8217 8955

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 856437
2nd Prize Rs.7000/- 87902
3rd Prize Rs.3500/-
07019 35886 45580 53200 58071
63426 82713 87956 90800 95872
4th Prize Rs.200/-
0183 1114 1409 3004 4877 5309 5881
9526 9539 9681
5th Prize Rs.100/-
1953 2393 3257 3574 6390 6490 6505
6952 8379 8997
6th Prize Rs.50/-
0024 1265 2645 4298 6062 7202 8699
0174 1357 2876 4334 6112 7313 8830
0327 1502 2953 4455 6114 7366 9093
0354 1663 2991 4560 6149 7582 9096
0393 1738 3129 4776 6159 7598 9210
0446 1765 3318 4908 6183 7725 9269
0688 1941 3364 5028 6232 7812 9326
0692 2146 3369 5123 6256 8150 9481
0694 2150 3374 5352 6464 8199 9752
0942 2155 3516 5445 6583 8225 9895
0968 2243 3557 5638 6684 8356
1173 2345 3916 5656 6742 8569
1190 2478 4035 5691 6789 8572
1200 2496 4094 5801 6944 8591
1234 2644 4222 5802 7050 8676

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 725470
2nd Prize Rs.7000/- 25863
3rd Prize Rs.3500/-
22548 32320 41182 49889 64692
70337 76277 96696 97788 99228
4th Prize Rs.200/-
1764 3036 3586 4569 5339 5722 5883
6921 9195 9714
5th Prize Rs.100/-
2668 4574 4990 5001 5649 7380 7422
8869 9121 9580
6th Prize Rs.50/-
0086 1589 3290 5508 6592 8126 8865
0167 1649 3388 5533 6620 8160 8946
0512 1695 3448 5549 6823 8187 8958
0518 1895 3800 5608 6838 8197 8995
0545 2054 3845 5751 7074 8238 9063
0562 2064 4007 5818 7123 8302 9089
0575 2079 4014 5946 7270 8346 9493
0826 2195 4031 6149 7291 8360 9612
0856 2239 4322 6175 7388 8418 9690
0932 2394 4545 6235 7733 8522 9825
1241 2557 4617 6271 7825 8588
1310 2625 4647 6296 7871 8678
1370 3052 5115 6363 7904 8734
1523 3073 5116 6437 7965 8767
1545 3131 5274 6525 7969 8786

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 449343
2nd Prize Rs.7000/- 82185
3rd Prize Rs.3500/-
26904 28925 32617 36428 43624
49268 61218 70007 81756 86526
4th Prize Rs.200/-
1415 1518 4185 4297 5932 6022 6452
7187 7988 9976
5th Prize Rs.100/-
0392 1427 1799 2769 3316 4092 7240
7882 9210 9589
6th Prize Rs.50/-
0066 1850 3013 4674 5923 7552 8578
0086 1906 3145 4873 6032 7673 8623
0110 1931 3253 4925 6174 7767 8792
0171 1936 3388 5025 6290 8023 8844
0524 1980 3480 5053 6443 8133 9053
0635 2088 3583 5075 6457 8147 9092
0706 2187 3623 5084 6563 8180 9114
0829 2218 3838 5095 6640 8183 9259
1051 2242 3959 5138 6664 8191 9332
1265 2316 4013 5399 6699 8257 9505
1550 2361 4067 5413 6725 8287
1583 2561 4327 5435 6739 8301
1692 2602 4443 5472 7044 8329
1758 2651 4465 5705 7093 8343
1818 2893 4520 5763 7137 8506

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 258767
2nd Prize Rs.7000/- 12703
3rd Prize Rs.3500/-
34843 39387 46058 49907 59645
80433 88941 93718 95977 96196
4th Prize Rs.200/-
1205 5239 5457 5514 6179 6548 7526
8827 9347 9547
5th Prize Rs.100/-
0468 2684 3730 3919 6315 7321 7717
7832 8288 8829
6th Prize Rs.50/-
0026 0922 2641 4117 5165 7397 8800
0040 0937 2725 4138 5337 7497 9136
0050 1069 2766 4151 5576 7661 9183
0099 1108 2769 4218 6318 7760 9204
0177 1162 3063 4296 6354 7877 9206
0196 1345 3084 4428 6487 7902 9324
0369 1408 3106 4447 6720 8024 9340
0403 1427 3349 4527 6893 8239 9710
0412 1715 3382 4541 7081 8405 9898
0722 1787 3534 4549 7099 8410 9996
0775 2178 3584 4556 7114 8478
0796 2355 3785 4632 7133 8603
0867 2377 3843 4732 7169 8727
0891 2557 4034 4735 7174 8729
0906 2604 4073 4904 7283 8777

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:22/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 947388
2nd Prize Rs.7000/- 44815
3rd Prize Rs.3500/-
05529 10233 20300 33486 67907
74156 77487 77779 85260 98895
4th Prize Rs.200/-
0605 0623 1452 2053 4056 5181 5243
8163 9002 9480
5th Prize Rs.100/-
0492 2173 3606 3711 4121 5019 6769
6784 7955 9045
6th Prize Rs.50/-
0088 1387 2742 4188 6258 7534 8839
0137 1495 2845 4197 6284 7550 8931
0199 1551 3046 4250 6388 7553 9098
0228 1700 3170 4258 6482 7598 9198
0364 1834 3239 4696 6620 7670 9230
0622 2108 3370 4697 6761 7687 9347
0838 2131 3471 4860 6802 7768 9675
0863 2210 3475 4945 6836 7923 9770
1108 2280 3523 5045 6865 8144 9773
1159 2321 3738 5160 6870 8451 9783
1173 2518 3866 5211 6883 8464
1223 2562 3901 5309 6996 8505
1330 2576 4064 5472 7063 8567
1348 2578 4092 5909 7162 8715
1349 2621 4152 6033 7363 8751

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 652141
2nd Prize Rs.7000/- 37431
3rd Prize Rs.3500/-
07917 11504 24517 26154 38708
45642 45826 66345 84125 88135
4th Prize Rs.200/-
0153 1681 2057 2071 2109 2137 2319
4879 7338 9195
5th Prize Rs.100/-
1210 1566 3035 3327 5235 6244 7052
7774 7926 9794
6th Prize Rs.50/-
0043 1677 3007 4585 5452 6973 8868
0163 1706 3237 4591 5508 7066 8875
0400 1714 3255 4675 5578 7078 8932
0555 1842 3257 4739 5613 7297 9145
0705 1852 3378 4783 5665 7349 9327
0721 1964 3420 4792 5730 7361 9342
0728 2000 3499 4804 5849 7617 9469
0859 2163 3518 4807 5990 7720 9682
1077 2245 3578 4900 6267 8007 9709
1142 2291 3581 5030 6304 8115 9921
1152 2304 3651 5035 6379 8219
1285 2348 3825 5223 6410 8497
1325 2358 4201 5338 6545 8500
1483 2641 4265 5409 6647 8747
1506 2685 4349 5435 6953 8786

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:22/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 237817
2nd Prize Rs.7000/- 72833
3rd Prize Rs.3500/-
15717 26434 37170 48436 59186
59844 61879 72501 83693 94855
4th Prize Rs.200/-
0602 2302 3896 4613 5345 6334 6386
6819 8873 9197
5th Prize Rs.100/-
0082 0916 1259 2103 2467 6234 6692
7179 8094 9033
6th Prize Rs.50/-
0020 1312 2494 3789 5367 6666 8517
0199 1406 2580 3853 5392 6813 8682
0471 1453 2662 4211 5424 6820 8691
0505 1483 2672 4301 5506 7062 9087
0507 1738 2699 4418 5530 7127 9304
0519 1804 2842 4524 5601 7220 9663
0545 1970 2967 4548 6176 7389 9711
0584 2000 3224 4559 6223 7392 9815
0621 2020 3303 4801 6305 7453 9896
0632 2106 3333 4813 6393 7664 9918
0711 2109 3437 5064 6541 7950
1023 2129 3621 5087 6561 8231
1100 2159 3692 5160 6568 8264
1127 2344 3750 5274 6570 8302
1144 2465 3781 5294 6665 8319

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 371534
2nd Prize Rs.7000/- 82315
3rd Prize Rs.3500/-
14148 14657 14866 25396 25641
36315 47569 58131 69392 71858
4th Prize Rs.200/-
2061 2211 2534 2896 3447 4060 5103
6012 7242 8416
5th Prize Rs.100/-
1449 1572 2392 2574 3786 4887 5300
6373 8727 9677
6th Prize Rs.50/-
0066 2183 3445 4596 6485 7858 9395
0298 2221 3467 4734 6517 7921 9401
0315 2240 3568 5352 6542 8101 9478
0537 2255 3603 5410 6595 8122 9547
0570 2280 3761 5560 6896 8325 9670
0665 2548 3766 5736 7010 8379 9689
0876 2770 3976 5895 7099 8509 9706
0972 2788 4009 5944 7236 8548 9917
1045 2883 4064 5957 7316 8634 9942
1518 2940 4089 5986 7332 9038 9974
1692 2999 4100 6271 7465 9064
1741 3098 4137 6302 7566 9118
1971 3108 4407 6316 7614 9186
2063 3212 4526 6361 7692 9317
2124 3265 4529 6431 7782 9348

# రైలు ప్రమాదంపై ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్‌డ్రిల్


రైలు ప్రమాదంపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యం

**గుంతకల్లు రైల్వే, మే 22 ప్రభాతవార్త :** రైలు ప్రమాదం దుర్ఘటన ప్రాథమిక వైద్య సేవల అనంతరం క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు తరలింపు, చికిత్సలు వంటి సహాయక చర్యలు తీసుకోవడంతో అనేక మంది ప్రయాణికుల ప్రాణాలను రక్షించుకోవచ్చు అని నిరూపించారు. రైల్వే ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని గూళ్లపాళెం రైల్వే స్టేషన్ డౌన్ లైన్ రోడ్ నెంబర్ 02లో బుధవారం ఉదయం 7:45 గంటలకు ఘోర రైలు ప్రమాదం జరిగిందని డివిజన్ కేంద్రానికి సమాచారం రావడంతో అప్రమత్తమైన రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఎఆర్‌టి, ఎమ్మార్వి, 140 టన్నుల సామర్థ్యంగల భారీ క్రేన్, ప్రత్యేక రైళ్లలో హుటాహుటిన ప్రమాద సంఘటన స్థలానికి చేరుకుని వెనువెంటనే ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టారు. రైలుకు సంబంధించిన రెండు బోగీలు పట్టాలు తప్పి ఒకదానిపై మరొకటి ఎక్కడంతో క్షతగాత్రుల సంఖ్య అధికంగా ఉంటుందని రైల్వే ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు పేర్కొన్నాయి. రంగంలో దిగిన బృందాలు స్థానికుల సహాయంతో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టి బోగీలలో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను అతికష్టంపై అత్యాధునిక యాంత్రిక పరికరాలతో ప్రయాణికులను బయటకు తీసి ప్రాథమిక చికిత్స అనంతరం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఇదంతా నిజంగా జరిగిన రైలు ప్రమాదం అనుకుంటే మాత్రం పప్పులో కాలేసినట్టే! రైలు ప్రమాదం సంభవించినప్పుడు రైల్వే, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంయుక్తంగా సమన్వయంతో రంగంలోకి దిగి తీసుకోవాల్సిన సహాయక చర్యలపై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించి రైల్వే, స్థానికులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. డిఆర్‌ఎం వినీత్‌సింగ్ ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు చంద్రశేఖర్, ముఖేష్‌కుమార్ నగార్, వైపి.సింగ్ సుదర్శన్‌రెడ్డి, అక్కిరెడ్డి మురళీకృష్ణ, మనోజ్, సోమశేఖర్‌నాయుడు, ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండర్ హరి చంద్ పాండే, బెంగుళూరు విజయవాడలకు చెందిన అధికారులు, సిబ్బంది, సంఘటనా స్థలానికి చేరుకుని రైలు మార్గ పునరుద్దరణ చర్యలను పర్యవేక్షించగా, అదనపు డిఆర్‌ఎం.సుధాకర్ విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రం నుంచి పర్యవేక్షించారు.



# చల్లపల్లి పోలీస్ స్టేషన్ ఎదుట నగ్నంగా బైఠాయించిన ఉన్మాది

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీసు స్టేషన్ ఎదుట శివ అనే మానసిక ఉన్మాది నగ్నంగా కత్తితో హల్‌చల్ చేసాడు. అక్కడ నెత్తురోడ్డుతున్న గాయాలతో స్టేషన్ ఎదుటనే బైఠాయించి బిగ్గరగా కేకలు వేస్తూ హంగామా చేసారు. మాములు సమయంలోను మానసిక ఉన్మాది వ్యవహరించే శివపై పోలీసులు అనుమానితునిగా రికార్డుల్లో నమోదు చేసారు. ఈ నేపథ్యంలో శివ పట్టణంలోని కోమల నగర్ గుడారాల వద్ద మద్యం మత్తులో మిత్రులతో ఘర్షణ పడ్డాడు. వారిపైకి కత్తి తీసుకుని వెళ్ళాడు. వారంతా అతన్ని చితక బాదారు. కొందరు అతనిపై ఇనుపరాడ్లతో దాడి చేసినట్లు సమాచారం. ఘర్షణలో దెబ్బలు తిని గాయపడ్డ శివ, బట్టలనేవి లేకుండా దిశమొలతో బజారులో కత్తి తిప్పుతూ బికరంగా కేకలు వేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు చేసాడు. దాంతో ప్రజలు పరుగులు తీసారు. శివ చేష్టలు గమనించిన స్థానికులు కొందరు ఫోన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, వీడియో క్లిప్పింగ్‌లుపెట్టారు. శివను పట్టణంలో ప్రజలు సైకో శివగా పిలుస్తుంటారు. ఈ నేపథ్యంలో శివ చల్లపల్లి పోలీసు స్టేషన్‌కు చేరుకుని, కొద్ది సేపు బిగ్గరగా కేకలు వేసాడు. తరువాత అక్కడ బైఠాయిం చారు. అప్పటికే శివ గురించి సమాచారం ఉన్న పోలీసులు అతన్ని అక్కడ నుంచి లేపి, అంబులెన్స్‌లో ప్రభుత్వాస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈలోపు పోలీసుల ద్వారా సమాచారం అందుకుని శివ తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. వారికి అతన్ని అప్పగించి పోలీసులు వెళ్ళి పోయారు. శివ దీర్ఘకాలం నుంచి ఇదే రీతిలో వ్యవహరిస్తున్నా పోలీసులు స్పందించడంలేదని చల్లపల్లివాసులు అంటున్నారు. ఇటువంటి వారిని అదుపులోకి తీసుకుని మానసిక చికిత్సాలయాలకు తరలించాల్సిన పోలీసులు, చల్లపల్లి స్థానిక పాలనా సంస్థ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.

# నేటి నుండి పాలిసెట్ అడ్మిషన్ల ప్రక్రియ

## సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి

## జూన్ 7న సీట్ల కేటాయింపు, 10న తరగతుల ప్రారంభం

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** పాలిసెట్ 2024 అడ్మిషన్ల ప్రక్రియ మే 23న తేదీ గురువారం నుండి ప్రారంభం అవుతుందని సాంకేతిక విద్యా, శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ను విడుదల చేయటం జరిగిందన్నారు. విజయవాడ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం పాలిసెట్ ప్రవేశాలకు సంబంధించి విద్యా విషయక సమావేశం నిర్వహించారు. ప్రవేశాలకు సంబంధిత విభిన్న అంశాలను చర్చించిన సమావేశం సంబంధిత ప్రక్రియకు అవసరమైన ప్రణాళికను ఖరారు చేసింది. ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ ప్రవేశాలకు సంబంధించిన ఫీజు చెల్లింపు తదితర ఆన్‌లైన్ ప్రక్రియకు మే 24వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు పది రోజుల పాటు అవకాశం ఉంటుందన్నారు. ధృవపత్రాల వెరిఫికేషన్ కు మే 27 నుండి జూన్ 3వ తేదీ వరకు ఎనిమిది రోజుల లోపు పూర్తి చేయవలసి ఉందన్నారు. ఐచ్ఛికాల నమోదుకు మే 31వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు అవకాశం కల్పించామన్నారు. జూన్ 5వ తేదీ ఐచ్ఛికాల మార్పుకు అవకాశం ఉంటుందని, జూన్ 7వ తేదీన సీట్ల కేటాయింపును పూర్తి చేస్తామని కమీషనర్ వివరించారు. జూన్ పదవతేదీ నుండి 14వ తేదీ వరకు 5 రోజుల లోపు ప్రవేశాలకు ఖరారు అయిన విద్యార్థులు ఆయా పాలిటెక్నిక్‌లలో వ్యక్తిగతంగా, ఆన్‌లైన్ విధానంలోనూ రిపోర్టు చేయవలసి ఉంటుందన్నారు. జూన్ 10వతేదీ నుండే రాష్ట్ర వ్యాప్తంగా తరగతులు ప్రారంభం అవుతాయని నాగరాణి పేర్కొన్నారు.

ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ప్రవేశాల కౌన్సిలింగ్ కు సిద్దంగా ఉండాలన్నారు. పాలిసెట్ పరీక్షకు మొత్తం 1,42,035 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరుకాగా 87.61 శాతం మేర 1,24,430 మంది అర్హత పొందారు.

బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. సమావేశంలో సాంకేతిక విద్య శాఖ సంయుక్త సంచాలకులు వెల్లగా పద్మారావు, అదనపు కార్యదర్శి ఎస్‌వి.ఆర్ కె.ప్రసాద్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, చీఫ్ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉపసంచాలకులు విజయ క్యాంప్ ఆఫీసర్ విజయకుమార్, ఉప సంచాలకులు విజయ బాస్కర్, నేషనల్ ఇన్ ఫర్ మేటిక్ సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం పవన్ పోరాటం

## - ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్ధ సేవలు

## - అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామినాయుడు



**విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త** జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేస్తారని, రాష్ట్ర ప్రజల శేయస్సు కోసం నిర్వార్ధంగా సేవలు చేస్తున్న పవన్‌కళ్యాణ్ అని అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామినాయుడు వెల్లడించారు. చిరంజీవి అభిమానులుగా అఖిల భారత చిరంజీవి యువతగా జనసేన పార్టీ ఉన్నత స్థితినే ఎన్నడూ కోరుకుంటాం ప్రజల కోసం మీరు పడే కష్టంలో మేము సైతం సైనికులం అంటారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు మీ బాటలోనే పయనిస్తాం ఏపీ లో ఎన్నికల సందర్భంగా పిఠాపురంలో మావంతుగా మేము చేసిన కృషి ని గుర్తించి అభినందించిన మీ మంచితనానికి నిదర స్నం అని అన్నారు. ఈప్రయత్నంలో మాకు సహకరించిన నాగబాబు కి జనసేన పార్టీ నాయకులకు రాష్ట్ర చిరంజీవి యువత నాయకులకు మోగా అభిమానులు జనసైనికులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ అభివృద్ధికి పవన్‌కళ్యాణ్ లక్ష్యసాధనకు నిరంతర సైనికులుగా ఉంటామని మాట ఇచ్చారు.

# రాష్ట్రంలో ఇంకా కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్నికల తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే ప్రాథమిక రిపోర్టు ఇచ్చిన సిట్ ప్రత్యేక దర్యాప్తు బృందం మరింత లోతుగా సత్యాన్వేషణ చేస్తుంది. అల్లరు చెలరేగిన ప్రాంతాల్లోనే దృష్టిపెట్టి. అక్కడే ఉంటూ దర్యాప్తు సాగిస్తోంది. మూడు బృందాలుగా విడిపోయిన సిట్ అధికారులు తిరుపతి, అనంతపురం, పల్నాడు జిల్లాల్లో ఇప్పటికి ఉన్నారు. చాలా వరకు క్షేత్రస్థాయి పర్యటనలు పూర్తి చేశారు. అవసరమైతే మళ్ళీ దాడులు జరిగిన ప్రాంతాలకు వెళ్లే ఆలోచనలో ఉన్నారు. మొత్తం 33 కేసులు నమోదయ్యాయి. మొత్తం 124 మందిని అరెస్ట్ చేశారు. నరసరావు పేట, మాచర్ల పరిధిలో స్థానిక పోలీసు ఒక్కరినీ అరెస్ట్ చేయలేదు. అల్లర్లలో మొత్తం 1370 మందిని నిందితులుగా గుర్తించారు. వీరిలో 1152 మంది పరారీలో ఉన్నట్టు సిట్ గుర్తించింది. తాడిపత్రిలో 636 మంది, పల్నాడు జిల్లాలో 471 మంది, తిరుపతిలో 41 మంది పరారీలో ఉన్నట్లు సిట్ గుర్తించింది. ఆయా జిల్లాల్లో పోలీసులు విచారిస్తున్న తీరుపై సిట్ మరో నివేదిక ఇవ్వనుంది. ఇవాళ మరోసారి తాడిపత్రికి సిట్ బృందం వెళ్లనుంది. పోలింగ్ తర్వాత జరిగిన కేసుల్లో జిల్లాల పోలీసులు విచారిస్తున్న తీరుపై ఆరా తీయనుంది. తాడిపత్రిలో 728 మంది అల్లర్లలో పాల్గొన్నట్లు సిట్ గుర్తించింది. తాడిపత్రిలో 634 మంది పరారీలో ఉండగా.. అందులో 332 మంది నిందితులను గుర్తించాల్సి ఉన్నట్లు నిర్ధారించింది. ఆయా జిల్లాల పోలీసులు కేసులు విచారిస్తున్న తీరుపై సిట్ మరో నివేదిక ఇవ్వనుంది. సిట్ ప్రాథమిక నివేదికను ఏపీ ప్రభుత్వ కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించారు.

# 24 నుంచి టెన్త్ క్లాస్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**విజయవాడ,మే22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్న పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నారు. మొత్తం 1,61,877 మంది హాజరుకానున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానందరెడ్డి తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు ఉంటాయన్నారు. హాల్ టిక్కెట్లును విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకొనేందుకు వీలుగా వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. ఈ నెల 24,25,27 తేదీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ భాషా సబ్జెక్టులు, 28,29,30,31 తేదీల్లో గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రం పరీక్షలు ఉంటాయని జూన్ 1,3 తేదీల్లో ఓఎస్‌ఎస్ పేపర్-1,2 నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ పరీక్షలు సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు నిర్దేశిత సమయానికల్లా ముందే ఎగ్జామ్స్ సెంటర్‌కు చేరుకోవాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోను చూచిరాతకు అవకాశం ఇవ్వకుండా సాంకేతిక నిఘా ఉంటుందన్నారు. పరీక్షా పేపరుకు సంబంధించి కుడా లీక్ కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు ప్రారంభానికి ముందు నుంచి అయిపోయే అంత వరకు ఎగ్జామ్స్ సెంటర్లు దగ్గరలోగాని ఇతర ప్రాంతాల్లోగాని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు అందుబాటులో ఉంటుందన్నారు. ఆరోగ్యకార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా వసంతమండపంలో నృసింహపూజ



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** వైశాఖ మాసంలో నృసింహస్వామి జయంతి సందర్భంగా బుధవారం తిరుమలలోని వసంత మండపంలో నృసింహపూజ వేడుకలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మలయప్ప స్వామిని నృసింహస్వామి అలం కారంలో కొలువుదీర్చి సింహవాహనంపై వేం చేపుచేశారు. సుదర్శన చక్రం, నరసింహుని ప్రతిమను ఏర్పాటు చేశారు. అభిముఖంగా నరసింహస్వామి ప్రతిమలను ఆశీనులను చేశారు. పూజలో భాగంగా ఆలయ అర్చకులు, వేదపండితులు 108సార్లు నృసింహ మంత్రా న్ని, నృసింహ అష్టోత్తర శతనామావళి, సుద ర్శన మంత్రాన్ని 24సార్లు పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద విజ్ఞాన పీఠం పండితులు, అధికారులు పాల్గొన్నారు.

# వెంగమాంబ జీవితం ఆధ్యాత్మికం

## - జయంతి వేడుకల్లో పుష్పాంజలి



**తిరుమల,మే 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి, తరిగొండ వెంగమాంబపై గొప్ప రచనలు చేసిన తరిగొండ వెంగమాంబ జీవితం ఆధ్యాత్మికమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం వెంగమాంబ జయంతి పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందావనంలో ఆమె విగ్రహానికి అభిషేకాలు, పూజలు చేశారు. అనంతరం పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిటిడి వెంగమాంబ ప్రాజెక్టు సంచాలకుడు భూమన సుబ్రమణ్యంరెడ్డి, టిటిడి ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ బాలకృష్ణప్రసాద్, అన్నమాచార్య ప్రాజెక్టు గాయని బుల్లెమ్మ, అన్నప్రసాదం కేటరింగ్ అదికారి జిఎల్‌ఎన్ శాస్త్రి, వెంగమాంబ వంశీకులు పాల్గొన్నారు.

# చిన్న కేసుకే అరెస్టు చేస్తారా?

## - కోర్టు హాలులోనే గొంతు కోసుకున్న ల్యాప్‌ట్యాప్ దొంగ

## - నేరం చేసి, తిరిగి బెదిరింపులు - విశాఖ కేజీహెచ్‌లో చికిత్స



**విశాఖపట్నం,(క్రైమ్), మే 22, ప్రభాతవార్త** దొంగలు తెలివి మీరుతున్నారు. పోలిసుల్ని బెదిరించడం ఆత మ్రహత్యలకు ప్రయతి న్చడం వంటి చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ల్యాప్‌టాప్ చోరీ చేసిన ఓ దొ ంగను గాజువాక నేర విభాగం పోలీసులు అరెస్టు చేయగా మంగళవారం కోర్టు హాల్‌లోనే స్టేషనరీ బ్లేడ్‌తో గొంతుకోసుకునే ప్రయత్నం చేశాడు. వివరాలిలా ఉన్నాయి. కొత్తవలస దరి మంగళపాలేనికి చెందిన దేశభక్తుల సాయి (20)పై గతంలో దువ్వాడ గాజువాక పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడెనిమిది కేసులు పెండింగ్ లో ఉన్నాయి హత్యాయత్నానికి పాల్పడిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు. ఓ ల్యాప్‌ట్యాప్ చోరీ చేసిన కేసులో గాజువాక నేర విభాగ పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి మంగళవారం గాజువాక కోర్టుకు తరలించారు. అయితే తనను ఈ చిన్న కేసులోనే అరెస్టు చేశారని ఎక్కడ కోసుకుంటే ఏమవుతుందో తనకు తెలుసునంటూ కోర్టు హాల్‌లోనే హల్‌చల్ చేశారు. తన వెంట తెచ్చుకున్న తప్పుపట్టిన ఓ స్టేషనరీ బ్లేడ్‌తో గొంతు కోసుకున్నాడు తీవ్ర రక్తస్రావం కావడంతో న్యాయమూర్తిఈ ఆదేశాలతో సదురు సాయిని హుటాహుటిన పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయన పరిస్థితి ప్రస్తుతం బానే ఉందని వైద్యు లు తెలిపారు. సాయి వ్యక్తిత్వం తెలిసిన ఆయన కుటుంబీకులు మంగళవారం నాటి సంఘటన తెలిసినా విశాఖ రాలేదు ఇటీవల కూడా విశాఖలో ఇలాంటి సంఘటనలు తెలిసిన విశాఖ రాలే దు ఇటీవల కూడా విశాఖలో ఇలాంటి సం ఘటనలు జరిగాయి. పోలీసులపైనే దాడులకు తెగ బడుతున్న ఉదంతాలెన్నో ఉన్నాయి నిందితుడే అయినప్పటికీ సాయి పోలీసుల్ని ఇలా బెదిరిచాడని తెలిసింది పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మైనింగ్ అధికారుల పేరుతో ట్రాక్టర్ యజమానులకు బెదిరింపులు!

## - పోలీసులకు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** రైతుల పంట పోలాల్లో మెరక పల్లాలు చేసుకుంటున్న మట్టి తరలింపుపై మైనింగ్ అధికారులమంటూ ఒక ప్రైవేట్ సంస్థకు చెందిన నలుగురు వ్యక్తులు అడ్డుకోవడంతో బుధవారం వివాదం చోటుచేసుకుంది. మైనింగ్ అధికారులమని వచ్చిన సుధాకర ఇన్ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది ఒక్కో ట్రాక్టరుకు రూ.316 సీనరేజ్ చెల్లించాలని లేకపోతే ట్రాక్టర్లను సీజ్ చేస్తామంటూ బెదిరించడంతో ట్రాక్టర్ యజమానులు ఆ నలుగురిని తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చారు. తహసీల్దార్ సుందరరాజు ఇరువర్గాలతో చర్చించారు. ఇరువురిపై కేసు నమోదుకు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది మైనింగ్ అధికారులమంటూ బెదిరింపులకు దిగిన పి.రాజు, జె.రాఘవేంద్ర, జి.అప్పారావు, ఎంవివి రావు పైనా, ఎటువంటి అనుమతులు లేకుండా పోలాల్లో మట్టిని తరలిస్తున్న 11 మంది ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# వైభవంగా అనంతలక్ష్మి, సత్యదేవుని వన విహార మహోత్సవం

## - ఆకట్టుకున్న రథోత్సవం - భారీగా తరలివచ్చిన భక్తులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా 5వ రోజు బుధవారం సాయంత్రం స్వామి అమ్మవార్ల వన విహార మహోత్సవం వైదిక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రధాన ఆలయం నుండి వేద పండితులు మంత్రోచ్చారణలు, మేళ తాళాల మధ్య పల్లకిలో కొండ దిగువున గల ఉద్యానవనం వద్దకు తీసుకువచ్చారు. వీరి వెంటే పెళ్లి పెద్దలైన సీతారాములు కూడా వచ్చారు. ఉద్యాన వనంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన వెండి సింహాసనంపై నూతన వధూ వరులైన స్వామి, అమ్మవార్లను ఆశీనులు గావించారు. తొలుత వేద పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, శ్రీ సూక్తం, పురుష సూక్తం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు వన విహార మహోత్సవం గావించారు. దేవస్థానం సిబ్బంది వేద పండితులు పాల్గొన్నారు.



**ఆకట్టుకున్న సత్యదేవుని రథోత్సవం..** కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మ వార్లను బుధవారం ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. సుందరంగా సుమారు 1.08 కోట్లు తయారు చేయించి రథంపై స్వామి అమ్మవార్లను ఆసీనులను గావించి తొలిపావంచాల వద్ద నుండి స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. రథోత్సవాన్ని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే.రామచంద్ర మోహన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.



# బైండోవర్ పేరుతో వైఎస్సార్సీ వారిని వేధిస్తున్నారు

## - వైఎస్సార్సీ జిల్లా నేతల ధ్వజం - జిల్లా ఎస్పీని కలిసిన నేతలు

**అనంతపురం, మే 22 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి ఘటన ఆధారంగా చేసుకుని జిల్లా అంతట వైసీపీ సానుభూతిపరులను పోలీసులు వేధిస్తున్నారని, తక్షణమే వేధింపులను ఆపాలని వైసీపీ జిల్లా నేతలు డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం జిల్లా ఎస్పీని వైఎస్ఆర్‌సిపి ఎంపి అభ్యర్థి శంకర్ నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థులు వై.విశ్వేశ్వరరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వీరంజినేయులు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు వై.విశ్వేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణ, ఉమాపతి విలేకరులతో మాట్లాడుతూ.. బైండోవర్ కేసుల పేరుతో వైఎస్ఆర్‌సిపి సా న ం బ. ా తి ప ం ల న ం పోలీసులువేస్తున్నారని ధ్వజమెత్తారు. తాడిపర్త్రఇ సంఘటనను ఆధారంగా చేసుకుని జిల్లా అంతటా కేసులు సరికాదు. ఈ చర్యల వల్ల కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది అన్నారు. ఎలాంటి నేర చరిత్ర లేని వారిని కూడా పోలీసులు వేదిస్తున్నారు. వెంటనే బైండోవర్లు ఆపివేయాలి, క్షేత్రస్థాయిలో పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలి, కౌంటింగ్ నిష్పక్షపాతంగా జరిగేందుకు కషి చేయాలి, గ్రామాల్లో కూడా సంప్రదాయబద్దంగా జరిగే ఉత్సవాలపై కూడా ఆంక్షలు పెడుతున్నారు. ఈ చర్యల వల్ల ప్రజల్లో పలు అనుమానాలు తలెత్తే అవకాశం ఉంది. వెంటనే ఈ చర్యలు ఆపాలి, అని జిల్లా ఎస్పీ గౌతమిశాలిని అనంతపురం ఎంపి అభ్యర్థి శంకర్‌నారా యణ, ఉరవకొండ, రాప్తాడు, శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వై.విశ్వేశ్వర్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వీరాంజినేయులు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు ఉమాపతి తదితరులు విజ్ఞప్తి చేశారు.


భారత్ డైనమిక్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

Ref: BDI/CC/OT/GT/01/2024-25 తేది: 23.05.2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
దేశీయ పోటా పోటీ బిడ్డింగ్‌కు ఆహ్వానం

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో |
|---|---|---|---|
| 1 | 65780 | విశాఖపట్నం-BDL కాకాని నగర్ వద్ద ప్రస్తుతం ఉన్న సరిహద్దు గోడకు డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుతో కలిపి మరియు సెక్యూరిటీ పోస్ట్ చేర్పులు/మార్పులు | 164.085 లక్షలు |

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ https://bdltenders.abcprocure.com దయచేసి దర్శించండి. డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్‌లైన్ టెండర్స్ ఎంపిక చేసుకోండి. బిడ్స్ ఆఫ్‌లైన్ మాత్రమే దాఖలు చేయవలెను. "ఏదైనా సవరణ మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడతాయి మరియు వార్తాపత్రికలలో కాదు"
*బిడ్డర్‌లు వ్యాపారాభివృద్ధికి http://172.25.1.64/bdldesign/login.php BDL వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేయవలసినదిగా కోరతున్నాము.

అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)



ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి-ఘట్‌కోపర్ లింక్ రోడ్, ఛాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

స్వాధీనతా ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3) తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
ఋణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీన స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి ఋణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా ఋణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| ఋణ ఖాతా నం. | ఋణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNELRLAP-07220025934 | 1. పైడితల్లి కామర్సు 2. సురేంద్ర కామర్సు | రూ.6,78,754/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఏడువందల యాభై నాలుగు మాత్రమే) తేదీ: 21-జూన్-2023 | 20-05-2024 | భౌతికంగా స్వాధీనం |

ఆస్తి కలిగివున్న వివరాలు : ఆంధ్రప్రదేశ్ 534001, ఏలూరు జిల్లా, ఏలూరు సబ్- రిజిస్ట్రీ ఏలూరు మండలం, మునిసిపల్ E.P. వార్డ్, నవాబ్‌పేట వద్ద వున్న, T.S.నం. 123,124,125,127,128, ASST నం:- 1075032189, 100 చ.గజాల విస్తీర్ణంలో ఇం.నం 11-8-5 కలిగి వున్న ఆస్తి యొక్క మొత్తం అదంతా
ప్రదేశం : ఏలూరు, ఆంధ్రప్రదేశ్.
తేదీ : 23.05.2024
సం/- అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

విజయం సాధించగలమనే విశ్వాసం ఉన్నవాళ్లు విజయం సాధించి తీరుతారు.

-డబ్ల్యు. ఎమర్సన్

# ‘మత్తు’ను ఉపేక్షిస్తే ఉపద్రవమే


చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం.మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలనేది పాలకులతోసహా అందరి ధ్యేయమే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తుందని, దానిని సమిష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదే పదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియంది ఏమీకాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈ మత్తు రక్కసి పోరులో చతికిలపడిపోతున్నారు. ఒక్కతెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ మత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. గత ఐదేళ్లుగా పరిశీలిస్తే వేలాదికోట్ల రూపాయల విలువైన మత్తుమందు పట్టుబడుతూనే ఉన్నది.ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైందికాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా హెరాయిన్ వాడకం దాదాపు రెండువేల టన్నులకు మించింది అంటే పరిస్థితి ఏస్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. భారత్ మత్తుపదార్థాలకు అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటి ఎనభై లక్షల మంది మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు కేంద్ర అధ్యయనంలోనే బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకుదేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పదహారుకోట్ల మంది మద్యానికి అలవాటుపడితే మూడు కోట్ల పదిలక్షల మందికిపైగా గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షలమంది డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ఆ నివేదిక బట్టబయలు చేసింది.హుక్కా కేంద్రాలు, రెస్టారెంట్లలో కూడా ప్రయాణ ప్రాంగణాలు, నగర శివార్లలోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా సఫలీకృతంకావడం లేదు. మొన్న ఆదివారం ఉదయం తెల్లవారుజామున బెంగళూరులో ఒక ఫామ్‌హౌస్‌పై పోలీసులు జరిపినదాడుల్లో పెద్దఎత్తున మత్తుమందులతో పాటు వందమందికిపైగా యువతీయువకులు పట్టుబడ్డారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు బెంగళూరులో నిర్వహించుకున్న రేవ్ పార్టీ అర్ధరాత్రి పన్నెండు గంటలకు మించిజరుగుతుండడం, విపరీతమైన శబ్దాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లడంతో సమీపంలో ఉన్న కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించడంతోఆకస్మిక దాడులు చేసిపట్టుకున్నారు.దాంట్లో కొందరు ప్రముఖులు కూడా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ రేవ్‌పార్టీలో ప్రవేశానికి యాభై లక్షల రూపాయలుగా నిర్ణయించారంటే పరిస్థితి ఏస్థాయిలో ఉందో అర్థంచేసుకోవచ్చు. హైదరాబాద్ నగర శివారులలో కూడా ఇలాంటిపార్టీలు అప్పుడప్పుడు జరుగుతున్నాయి. కొన్ని పోలీసుల దృష్టికి కూడా రావడంతో దాడులుచేస్తున్నారు. ఈ రేవ్‌పార్టీలు కానీ, డ్రగ్స్ సరఫరా, వినియోగం సంబంధించి అనేక కేసులు నమోదవుతున్నా న్యాయస్థానాల్లో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇందుకుకారణం విచారణలో జరుగుతున్నజాప్యం, దర్యాప్తు అధికారులు సమర్థవంతంగా వ్యవహరించకపోవడం, తిరుగులేని సాక్ష్యాలను సేకరించి న్యాయస్థానం ముందు రుజువు చేయలేకపోవడంతో అనేక కేసులు వీగిపోతున్నాయి. ఇక్కడేకాదు దేశవ్యాప్తంగా డ్రగ్స్‌కు సంబంధించిన చాలా కేసుల్లో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో విఫలమవుతున్నారు.గత ఐదేళ్లలో డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను పరిశీలిస్తే ఐదారు శాతంకూడా శిక్షలు పడలేదని స్పష్టమవుతుంది. కేసులు నమోదు చేసేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ, సాక్ష్యాల సేకరణలోనూ న్యాయస్థానాల ముందు రుజువుచేయడంలోనూ అధికారులలో ఉండడంలేదనే వాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసిజాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తు మందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో ముందుకువెళ్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీఅరేబియా, కాంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్షలు వేయడానికి వెనుకాడడంలేదు. ఫిలిప్పీన్స్‌లో ఆ పాలకులు మరో అడుగు ముందుకు వేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందులకు నియంత్రణ, నిరోధం అమలు చేసేందుకు యేటా వేలాది కోట్లు ఖర్చుపెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో మత్తుపైయుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదోనామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఫలితంగా మత్తు వ్యాపారం ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది.ఇక తెలుగు రాష్ట్రాల్లో గంజాయి సాగు, వినియోగం విస్తరిస్తున్నట్లు సమాచారం. క్వింటాల కొద్దీ గంజాయి పట్టుబడుతూనే ఉంది. మొత్తంమీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఇటీవలకాలంలో మత్తు మందులతో తయారుచేసిన చాక్లెట్లనుపసిపిల్లలకు అమ్ముతూ పట్టుబడ్డారు.ఆ చాక్లెట్లు తిన్న పిల్లలు వెకిలి వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఉపాధ్యాయులుపోలీసుల దృష్టికి తీసుకువెళ్లడంతో ఇది బయటపడింది. ఉగ్రవాదులకు కూడా ఈవ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది.

సంతృప్తే మనిషికి సహజమైన సంపద. భోగాలు, విలాసాలు కృత్రిమమైన దారిద్ర్యం వంటివి.



సోక్రటీస్

ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## కౌలు రైతులను ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో వ్యవసాయం చేసేవారిలో 70 శాతంపైగా కౌలు రైతులేఉన్నారు. వీరురుణాలు పొందడానికి సాగు హక్కు పత్రం అర్హత కల్పిస్తుంది. అయితే ఇది పేరుకు మాత్రమే పరిమితమైంది. వాస్తవ భూ హక్కు ఉన్న రైతులు ఎవరూ దీనిని ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ చట్టం వచ్చి మూడేళ్లు అవుతున్నా ఫలితం లేకుండాపోయింది. నోటిమాటతో పొలం తీసుకుని పంట సాగుచేయడం, అనుకున్న విధంగా ముందుగానే యజమానులకు కొంతఏకమొత్తంగా మరికొందరు రెండు దఫాలుగా సొమ్ము చెల్లించడం రివాజుగా వస్తోంది. దీంతో క్షేత్రస్థాయిలో ఈ పథకం కౌలురైతులను ఆదుకోలేకపోయింది.పాలకులు సైతం దీనిపై దృష్టి సారించకపోవడంతో ప్రకటనలకే పరిమితమైంది. వేరే దారిలేక కౌలు రైతులు ప్రైవేట్ వ్యాపారులవద్ద అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు. పంట రుణాల జారీకీ ఈ క్రాప్ నమోదు సైతం అడ్డంకిగా మారింది.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## మార్పు వచ్చేదెన్నడు

**అవినీతి** నిరోధక శాఖకు చిక్కుతున్న అవినీతి అధికారులు ఎందరో. చేపనీళ్లు తాగడం, ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోవడం చూడలేము అన్నారు పూర్వకాలంలో చాణుక్యుడు. అవినీతిని ప్రసవించుతుంది. శిక్షమినహాయింపు సంస్కృతిని పెంచుతుంది.తెలంగాణ రాష్ట్రంలో కొత్తప్రభుత్వం ఏర్పాటు అయినాక కూడా చేతులుతడపందే ప్రభుత్వ కార్యాలయాల్లో పని అయ్యే పరిస్థితులు లేవు. అణువు, అణువునా అవినీతి విశ్వవ్యాప్తమైంది. మనదేశంలో,రాష్ట్రంలో ఎయిడ్స్ మహమ్మారి కన్నా అవినీతి మహమ్మారి వేగంగా విస్తరించింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రోత్సాహం కల్పించాలి

**అంతరిక్షంలోకి** వెళ్లి తొలి భారతీయ పర్యాటకుడిగా మన తెలుగు వాడు గోపీచంద్ తోటకూర రోదసీ ప్రయాణం విజయవంతం కావడంయావత్ మనదేశ యువతకు గర్వకారణం.మనదేశపు భవిష్యత్ అభివృద్ధి మనం చేసే స్పేస్ ప్రయోగాలపై ఆధారపడి ఉందన్నది నిజం.ఇస్రో, డిఆర్‌డిఒ, బార్క్ వంటి మన దేశ సంస్థలు, మన ఇంజినీర్లు, శాస్త్రజ్ఞులు ఆ దిశగా చాలా శ్రమిస్తున్నారు.

-పి.అరుణ్ కుమార్, నాగర్ కర్నూల్

## వైద్యమూ, వాణిజ్యమూ

**వైద్యసేవల్ని** వినియోగదారుల రక్షణ చట్టం పరిధిలోకి తీసుకువచ్చిన 1995సంవత్సరపుతీర్పుపై పునరాలోచించాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడడం ఒక మంచి పరిణామం. ఇప్పటికే న్యాయసేవల్ని ఈచట్టంపరిధి నుండిమినహాయిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పింది.వైద్యం,వ్యాపార గుణాన్ని సంతరించుకోవడం నేటి నిజం. అలాఅని ఆ పవిత్ర వృత్తిని పూర్తిగా వ్యాపారంగా లెక్కకట్టడంతప్పు. అలాచేయడం వల్ల అంతిమంగా ప్రజలకు జరిగే నష్టమే ఎక్కువ. వైద్యుడికి, రోగికి ఉన్న సంబంధం ఉండాల్సిన సంబంధం అమ్మకందారుకీ, కొనుగోలుదారుకీ ఉన్న సంబంధం కాదు. దాన్ని కేవలం లాభనష్టాల కోణంలో నిర్వచించలేం. అదినమ్మకంతో, గౌరవంతో ముడిపడి ఉంటుంది.వినియోగదారుల రక్షణచట్టంపరిధిలోకి వైద్యసేవల్ని తీసుకురావడంవల్ల ఆ సేవలు ఖరీదుగా మారాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## భద్రతలో కంపెనీలు విఫలం

**నిజమే** దేశంలో అసంఘటిత రంగంలో ఉన్న వారి వాటా 90 శాతం అయితే వారికి కనీసం సామాజిక భద్రత కూడా లేదు. మరి దేశంలో గిగ్ ఎకానమీలో పనిచేసేవారి శాతం విపరీతంగా పెరుగుతున్నవారికి కనీసఅవసర భద్రత కల్పించడంలో ఆయా కంపెనీలువిఫలం అవుతున్నాయి.ఇప్పటికీ దేశంలో పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న వారి వాటా 14 శాతం మాత్రమే. ఏ దేశమైన అభివృద్ధి చెందడానికి మూలం వ్యవసాయంతో మిళితమైన పారిశ్రామిక రంగం కీలకం కానీ భారత్‌సేవల రంగం నుండిఎదుగుతోంది. కాబట్టే పౌరుల నిజఆదాయాలు పెరగడం లేదు. చాలా మంది ఆర్థికవేత్తలు వ్యవసాయ రంగం నుండి మళ్లీనప్పుడే అసలైన వృద్ధి అనిరాస్తున్నారూ కానీ ప్రాథమికమైన ఇన్పుట్ లేకుండా రంగాల మనుగడ ఎలా సాధ్యం.

-భారత అవినాష్, జనగామ

## తగ్గుతున్న హిందువుల సంఖ్య

**హిందువుల** సంఖ్య ప్రతి యేడాది గణనీయంగా తగ్గుతోంది. దీనికి కారణం మత మార్పిడిలే. పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత,ఇలా చాలా కారణాలవల్ల హిందువులు మతం మార్చుకుంటున్నారు. మిషనరీలు కాలేజీలు లాంటివి స్థాపించి ‘సేవ’ ముసుగులో మతం మార్పిడులు చేస్తున్నారు. అలాగే హిందూ మతంగురించి ప్రచారం జోరుగాసాగుతున్నా, ప్రభావం లేదు.

-శశిధర్, విశాఖజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయం కొత్త పుంతలు

**డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు. దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంటచల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదాచేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోవడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు.**

డి.జె.మోహన్‌రావు

భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. మెజారిటీ గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ప్రధాన ఆదాయ వనరు. సుమారు 77 శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. దేశ ఆర్థికవ్యవస్థ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5శాతం వ్యవసాయ రంగం ద్వారా సమకూరుతుంది. ప్రస్తుతం ఈ రంగం ఉత్పాదకతలో క్షీణత, వాతావరణ అనుకూలత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం, అధిక రసాయన మందుల వాడకం, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు లేమి లాంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ సవాళ్లను అధునాతన సాంకేతికతల సహాయంతో పరిష్కరించవచ్చు.ఫిక్స్‌డ్ వింగ్‌డ్రోన్‌లు పెద్దఎత్తున వ్యవసాయ కార్యకలాపాలకు బాగా సరిపోతాయి. అవి ఒకే పరికరంలో విస్తృతమైన ప్రాంతాలను సమర్థవంతంగా కవర్ చేస్తాయి. విస్తారమైన వ్యవసాయ భూములను సర్వే చేయడానికి వాటిని అనువైనవిగా చేస్తాయి. వ్యవసాయంలో డ్రోన్ల ఉపయోగించడం వలన సామాజికంగా, ఆర్థికపరంగా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. డ్రోన్ల టెక్నాలజీతో నేల విశ్లేషణ చేసి ఎటువంటి వ్యవసాయ రసాయనాలు వాడాలో తెలుసుకోవచ్చు. డ్రోన్ల నష్టం లేదా మునిగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి అవసరాలను పర్యవేక్షించడానికి దోహదం చేస్తాయి. నీటిపారుదల పద్ధతులను ఆప్టిమైజ్ చేయడానికి, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని నిర్ధారించడానికి ఈ సమాచారం కీలకం. సరైన నీటిపారుదల నిర్వహణ పద్ధతులు అవలంబించి పంట పర్యవేక్షణచేసి పంట ఆరోగ్యాన్ని అంచనావేయవచ్చు. పశువుల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, జియో, ఫెన్సింగ్, పంట బయోమాస్, నష్టం అంచనా, మిడతల నియంత్రణ మొదలగు పనులను చేయొచ్చు. రైతుల సమయం, శ్రమ, నీరు ఖర్చులను తగ్గిస్తుంది. వివిధ రసాయన ప్రభావాల నుండి రైతులను రక్షిస్తుంది. మెరుగైన సామర్థ్యం కలిగిన డ్రోన్‌లు భూమిలోని పెద్ద పంట పొలాలను త్వరగా, సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతుంది. ఏదైనా వృక్ష సంపద లేదా, పంట, కలుపు మొక్కలు, అంటువ్యాధులు, తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలలో వాస్తవ పరిస్థితిని అంచనా వేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఈ అంచనా ఆధారంగా ఈ ముట్టడిని ఎదుర్కోవడానికి అవసరమైన రసాయనాలను ఎంత పరిణామంలో ఉపయోగించాలో తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. దీనికి అయ్యేఖర్చును తగ్గించుకోవచ్చు. డ్రోన్‌లు నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందించగలవు. క్రాప్ సర్వేయింగ్, మ్యాపింగ్, స్ప్రేయింగ్ వంటి ప్రస్తుతం చేతితో చేసే అనేక పనులను డ్రోన్‌లు ఆటోమేట్ చేయగలవు.

దీనివల్ల రైతులకు కూలీల ఖర్చు ఆదా అవుతుంది. మరింత సమర్థవంతమైన పంటచల్లడం సాంప్రదాయ పద్ధతుల కంటే డ్రోన్‌లను ఉపయోగించి పురుగుమందులు ఎరువులను మరింత సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చు. ఇది రైతుల సమయాన్ని డబ్బును ఆదాచేస్తుంది. ఇది పంట ఉత్పత్తి పర్యావరణ ప్రభావాన్ని కూడా తగ్గిస్తుంది. ఏటవాలులులేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకోవడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది ప్రమాదాలు, గాయాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నానోయూరియా, నానో డిఎన్‌పిలను పిచికారీ చేయడానికి కూడా డ్రోన్‌లను



ఉపయోగించవచ్చు. ఇవి కొత్త రకాలైన ఎరువులు, సాంప్రదాయక వాటికంటే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైనవి. ఈ ఎరువులు పంట ఉత్పాదకతను ఎనిమిది శాతం నుండి 25 శాతం పెంచుతాయి. పర్యావరణ ప్రభావాన్ని 50-70 శాతం తగ్గిస్తాయి. మాన్యువల్ కార్మికుల అవసరాన్ని తగ్గించడం, పురుగుమందులు ఇతర రసాయనాల వినియోగాన్ని తగ్గిస్తాయి. పురుగుమందులు, ఎరువులు ఇతర రసాయనాలను పంటలపై కచ్చితమైన సమర్థవంతమైన పద్ధతిలో పిచికారీ చేయడానికి డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. ఇది వనరుల వృధాను తగ్గించడానికి, రైతులను పర్యావరణాన్ని హానికరమైన రసాయనాల నుండి కాపాడడానికి సహాయపడుతుంది. డ్రోన్‌లు వృక్షసంపద సూచికల గణనను ఎనేబుల్ చేస్తాయి. ఆకు విస్తీర్ణం, క్రమరాహిత్యాలను గుర్తించడం, చికిత్స సమర్థత, ముట్టడి, ఫినాలజీపై సమాచారాన్ని అందిస్తాయి. ఈ డేటా రైతులకు ప్రత్యేక శ్రద్ధ లేదా చికిత్స అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడుతుంది. పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా అనుకూలమైన రీతిలోరవాణా చేయడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. దీనివల్ల పంట కోత అనంతర నష్టాలను తగ్గించి రైతుల లాభాలను పెంచవచ్చు. విత్తనాలు, మొక్కలు, ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేయగలవు. రైతులకు వారి పంటల వివరణాత్మక వీక్షణను అందిస్తాయి. డ్రోన్‌లను వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది భూవివాదాలను పరిష్కరించడానికి, భూమి హక్కుల భద్రతను నిర్ధారించడానికి సహాయపడుతుంది.డ్రోన్‌లు పంటల నాణ్యత, పరిమాణాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించగలవు.కూలీలు లభ్యత లేక అధిక వ్యయం, పొలంలో రసాయనాలు వేసేటప్పుడు వాటితో తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు,పురుగులు లేదా జంతువులు కాటువంటి అనేక సమస్యలను రైతులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంలో డ్రోన్ల హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో కలిపి ఈ ఇబ్బందులను నివారించడంలో రైతులకు సహాయపడతాయి. పంట ఆరోగ్యం, పెరుగుదల,దిగుబడిపై సమాచారాన్ని అందించగలవు. ఇది రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి, తదనుగుణంగా దిద్దుబాటు చర్యలు చేపట్టేందుకు సహాయపడుతుంది. ఫిక్కీ నివేదిక ప్రకారం డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి భారతదేశ ఉత్పాదక సామర్థ్యాన్ని సుమారు 50 బిలియన్ల డాలర్లకు మెరుగుపరుస్తుంది. ఐదులక్షల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను సృష్టించగలదు.డ్రోన్‌లు పంటలను పొలాల నుండి మార్కెట్‌లకు వేగంగా సౌకర్యవంతంగా రవాణా చేయడానికి ఉపయోగించవచ్చు. ఇది పంట తర్వాత నష్టాలను తగ్గించడానికి, రైతుల లాభాలను పెంచడానికి సహాయ పడుతుంది. విత్తనాలు, మొక్కలు,ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి కూడా డ్రోన్‌లను ఉపయోగించవచ్చు. డ్రోన్లు రైతులకు అనేక ప్రయోజనాలను అందచేస్తుండగా, ఈ సాంకేతికతను అవలంభించకుండా నిరోధించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్‌ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరాన్ని తగ్గిస్తుందని, తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని చాలామంది రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది డ్రోన్‌లను స్వీకరించడానికి రైతులలో ప్రతిఘటనను, విముఖతను సృష్టించవచ్చు.డ్రోన్ సాంకేతికత, సామర్థ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటే భారతదేశంలోని లక్షలాదిమంది రైతులు వ్యవసాయరంగాన్ని,జీవితాన్ని ఇవి మారుస్తాయి. కేంద్రప్రభుత్వం కిసాన్‌డ్రోన్ పథకాన్ని అమలు చేస్తుంది.కృషి విజ్ఞాన కేంద్రాలు, ఫార్మ్ మెషినరీ ట్రైనింగ్ అండ్ టెస్టింగ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల కోసం డ్రోన్లు సబ్సిడీపై అందించనున్నారు. వ్యక్తిగత ఉపయోగం కోసం కొనుగోలు చేసినప్పుడు డ్రోన్‌ధరలో 40 శాతం నుండి 50శాతం వరకు సబ్సిడీ పొందవచ్చు. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పొగాకు

బుగ్గన మధుసూదన రెడ్డి

ప్రపంచ మానవాళికి పెనశాపంగా పరిణమించిన ఈ పొగాకు వాడకం మూలాన ప్రపంచవ్యాప్తంగా యేటా 80 లక్షల మంది మరణించడమేకాదు, వీరిలో 12 లక్షల మంది పరోక్ష ధూమపానం వల్ల కూడా మృత్యువాత పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు తెలియచేయడంతో వీటి వాడకం ఎంతటి ప్రమాద ఘంటికాలు మ్రోగిస్తున్నాయో మనం ఇట్టే ఊహించవచ్చు. మానవాళికి ఇంతటి తీవ్ర నష్టాన్ని భరించలేని నొప్పిని కలుగచేస్తున్న ఈ పొగాకు వాడకానికి కళ్లెం వేయడానికి 1968లో జరిగిన సమావేశంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి సంవత్సరం మే 31 తేదీని పొగాకు వ్యతిరేక దినంగా జరుపుకోవాలని నిర్ణయించడం, తద్వారా పొగాకు వాడకం మానవాళికి ఎంతటి నాశనాన్ని కలుగచేస్తుందో తెలియచేసే ఒక హెచ్చరికను తెలియచేయడం ఎంతైనా హర్షణీయం. ముఖ్యంగా ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తున్న ఈ పొగాకు విష వాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడీ, సిగరెట్, ఖైనీ వాడకం మూలాన అవి మన ఆరోగ్యంపై పలు విధాలా దుష్పరిణామాలు చూపుతుండడం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ పొగాకు వల్ల పొగాకు తాగేవారితో పాటు వారి పక్కన ఉండే వారు పీల్చే గాలి కూడా విష వాయువుగా మారిపోతుంది. దీంతో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. మొదట్లో ఈ పొగ తాగడం సరదాగా ఆరంభమై చివరకు అలవాటుగా మారిపోతుంది. యువత ఇలాంటి వాటికి ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. అంతేగాకుండా పొగాకు వాడకంలో భారతదేశం రెండవ స్థానంలో ఉండటం ఆందోళన కలిగించే అంశం. పొగాకు నుంచి వెలువడే పొగలో నలభై వేలకుపైగా హానికరమైన రసాయ



నాలు ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం మనల్నీ ఎంతో గగుర్పాటుకు, ఒకింత భయాందోళనలకు గురిచేస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పు కుంటూపోతే ధూమపానం వల్ల వచ్చే కేన్సర్‌లలో ఊపిరి తిత్తుల కేన్సర్లు, నోటి క్యాన్సర్లు, అన్నవాహిక, కడుపు, మూత్రాశయం, మూత్రపిండాల కేన్సర్లు ముఖ్యమైనవిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు నిర్ణయిం చిన నేపథ్యంలో యావత్ ప్రపంచ మానవాళి ఈ పొగాకు వాడకం విషయం లో ఎంతటి అప్రమత్తాన్ని పాటించాలో, వాటిని ఎంత దూరం పెట్టి మన విలువైన ఆరోగ్యాలను కాపాడుకోవాలో అంత మన వివేకంపై ఆధార పడి ఉంటుంది. ఏదిఏమైనా పొగాకులో ఉండే కేన్సర్ కారక రసాయనాల వల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36 రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలు పొంచి ఉండడంతో ఈ పొగాకు విషవాయువు ఏస్థాయిలో మానవాళి ప్రాణాలతో చెలగాట మాడుతుందో మనం ఇట్టే ఊహించవచ్చు. ఏమైన మనం పొరపాటున ఈ పొగాకు వాడకానికి అలవాటుపడ్డా మంటే మన రోగ నిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్ర పిండాలు చెడిపోవడం, టీబీ వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకా శాలు మెండుగా ఉండటంతో, మనకు ఒకవేళ ఈ పొగాకు వాడకం అలవాటు ఉంటే ఎలాగైనా మనం ఈ పొగాకు వాడకానికి గుడ్‌బై చెప్పాల్సిందే. లేదంటే మన అమూల్యమైన ఆరోగ్యాన్ని కోరి కోరి మనమే పాడుచేసుకున్న వారమవు తాము. తద్వారా మనకు మరణం సంభవించడానికి మనంతకు మనమే రాచ బాట ఏర్పరచుకొన్న వారమవుతాం. పొగాకు వాడకానికి చరమగీతం పాడదాం, మన ఆరోగ్యాన్ని, ప్రాణాలను పది కాలాలపాటు కాపాడుకుందాం. మన విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపి వేస్తున్న పొగాకు విషవాయువు పట్ల బహుపరాక్! ●

# ఎన్నికల సంఘం నూతన ఆలోచన చేయాలి



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసకర ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలో ఉన్నదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. చీఫ్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్లు, పోలీసులు, మండల అధికారులు మొదలుకొని కింది స్థాయి గ్రామాధికారి వరకు కార్యనిర్వాహక వ్యవస్థ పరిధిలోకే వస్తారు. వీరందరూ కూడా రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారమే విధులు నిర్వహించాలి. కాని కొంతమంది అధికారులు ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత కూడా ఏకపక్షంగా, కొంత మంది వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ స్థితిలో పోలింగ్ సమయంలో, పోలింగ్ తర్వాత ప్రశాంతంగా ఉండే విధంగా భారత ఎన్నికల సంఘం నూతన ఆలోచనలు చేయాలి. ప్రజాస్వామ్యం శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థలతో కూడి ఉంటుంది. ఈ మూడు వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడి స్వతంత్రంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ‘భార్య భర్తలు ఇరువురూ సమానం కానీ భర్త కొంచెం ఎక్కువ’ అన్నట్టుగా రాజ్యాంగం ప్రకారం ఈ మూడు వ్యవస్థలు సమానమైనవే అయినప్పటికీ ఆచరణకు వచ్చేసరికి శాసన సభ మిగిలిన రెండు వ్యవస్థల కంటే ఎక్కువ అనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే శాసన వ్యవస్థలో అధికారం చెలాయించే కొంతమంది వ్యక్తులకు అధికారులు కొందరు ఊడిగం చేస్తున్నట్టుగా ఉంది. ఇందుకు ప్రధానంగా రెండు అంశాలు కారణంగా చెప్పవచ్చు. మొదటి అంశం ప్రజలచేత ఎంపికైన అభ్యర్థులతో కూడిన శాసనసభ నిర్ణయాలకు లోబడి పనిచేయాల్సి రావడం మొదటి అంశం. కాగా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం రెండో అంశంగా చెప్పవచ్చు. ముందుగా మొదటి అంశానికి వస్తే ‘మేమూ కార్యనిర్వాహకులం మాత్రమే. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలు పనిచేస్తారు, కలెక్టర్లు,ఎస్‌పిలు చెప్పినట్టుగా మండల స్థాయి అధికారులు, సిబ్బంది పనిచేస్తారు.అంటూ ఒక జిల్లా స్థాయి అధికారి ఒక సందర్భంలో అన్నారు. కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సర్వీసు రికార్డులలో రిమార్కులను సంబంధిత జిల్లా అధికారులు నమోదు చేస్తారు. ఉన్నతస్థాయి అధికారుల ంటే ప్రధానంగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు, ఆపై అధికారుల సర్వీసు రికార్డులలో రిమార్కులను ముఖ్యమంత్రి రాస్తారు. సర్వీస్ రికార్డులను బట్టే ప్రమోషన్



లభిస్తుంది. రికార్డుల పరంగా ప్రమోషన్లు, బదలీలు చీఫ్ సెక్రటరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఆయాపనులకు కేబినెట్ లేదా ముఖ్యమంత్రి ఆమోదం పొందాల్సి ఉన్నందున చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రికి అనుకూలంగా వ్యవహరించాల్సి వస్తోంది. అంతేకాకుండా అసలు చీఫ్ సెక్రటరీ నియామకమే ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు జరుగుతుంది. అందువల్ల చీఫ్ సెక్రటరీ స్వతంత్రంగా వ్యవహరిస్తారనుకోవడం అత్యాశ అవుతుంది. ఈ పరిస్థితులకు తోడు ఇటీవల కాలంలో జిల్లా స్థాయి అధికారులను ఆయా జిల్లాల శాసన సభ్యుల కోరిక మేరకు నియమించడం ఆనవాయితీగా మారింది. తమ మాట వినని జిల్లా అధికారులను ఆయా జిల్లాలకు చెందిన శాసన సభ్యులు ముఖ్యమంత్రి ద్వారా బదలీ చేయిస్తున్నారు. ఇక మండల స్థాయిలో అయితే స్థానిక శాసనసభ్యుని అనుమతి పత్రం మేరకే బదలీలు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రజాప్రతినిధుల సహాయంతో పోస్టులు పొందిన అధికారులు, భవిష్యత్తులో మంచి పోస్టులు లభిస్తాయని ఆశపడే అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక రెండో అంశానికి వస్తే ప్రజాస్వామ్యంలో ముందుగా చెప్పుకొన్నట్టుగా మూడు వ్యవస్థలు సమానమే అయినా కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు అవసరమైన నిధులను శాసన వ్యవస్థ కేటాయిస్తుంది. అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన జీతభత్యాలు, ఇతర సదుపాయాలకు సంబంధించిన ఖర్చులను శాసనవ్యవస్థకు చెందిన ఆర్థికవిభాగం ఆమోదం పొందాల్సి ఉంటుంది.ఒక్కమాటతో చెప్పాలంటే వేతన సంఘం సిఫార్సులు ప్రభుత్వ దయతోనే ఆధారపడి ఉంటుంది. ఈ స్థితిలో నిష్పాక్షిత ఎలాసాధ్యం అవుతుందోమరి.ఇక న్యాయ వ్యవస్థలో జిల్లాస్థాయి న్యాయమూర్తుల ప్రమోషన్లు, ఇతర సదుపాయాలు హైకోర్టు న్యాయమూర్తులు చూసినా వారికి అవసరమైన నిధులను ఆర్థికశాఖ మంజూరు చేయాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో కొద్దిగానైనా మార్పు ఉండాలంటే ప్రభుత్వ పాలనవ్యవస్థ పూర్తిస్థాయిలో ఎన్నికల సంఘం స్వాధీనంచేసుకోవాలి. ప్రస్తుతం ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత అప్పటివరకు ఉన్న కార్యనిర్వాహక వ్యవస్థ మొత్తం యధాతథంగా ఎన్నికల సంఘంపరిధిలోకి వస్తోంది. అప్పటి వరకు ప్రభుత్వపరంగా ప్రయోజనాలు పొందిన అధికారులే ఎన్నికల సంఘం పరిధిలో ఉండడం వల్ల నిష్పాక్షికంగా వ్యవహరించడంపై అనుమానాలు వస్తాయి. ఈస్థితిలో ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే అప్పటి వరకు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు వహించే వారిని బదలీ చేసి ఆయా స్థానాల్లో చీఫ్ సెక్రటరీ, డిజిపి స్థాయి అధికారులతోపాటు జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలను కొత్తగా నియమించుకోవాలి. ఈ విధంగా చేయడం వల్లపోలింగ్ నిష్పాక్షికంగా జరుగుతుంది. పోలింగ్ సమయంలో, పోలింగ్ అనంతరం హింసకు తావు ఉండదు. ●

# ట్రంప్ మొదటి భార్యపై అత్యాచారం!

## బయోపిక్‌లో వివాదాస్పద సన్నివేశాలు!



**వాషింగ్టన్, మే 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బయోపిక్ ప్రీమియర్ షో ఇటీవల కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. 'ది అప్రెంటిస్' పేరిట వచ్చిన ఈ చిత్రంపై ఆయన బృందం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీన్ని కోర్టులో సవాల్ చేస్తామని వెల్లడించాయి. 1970,1980లలో ట్రంప్ అమెరికా స్థిరాస్తి వ్యాపారంలో ఎలా ఎదిగారో ఈ సినిమాలో చూపించారు. ఇందులో కొన్ని సన్నివేశాలు కల్పితమని, మాజీ అధ్యక్షుడి ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయని ఆయన ప్రచార బృందం ఆరోపించింది. దీన్ని ఒకచెత్త చిత్రంగా కొట్టిపారేసింది. హాలీవుడ్ ప్రముఖుల కుట్రగా అభివర్ణించింది. చాలా సన్నివేశాలు కల్పితాలు అనే డిస్‌క్లెయిమర్‌తోనే ఈ చిత్రం ప్రారంభమవుతుందని సమీక్షకులు వెల్లడించారు. శృంగార తారకు అక్రమ నిధుల బదిలీ కేసులో ట్రంప్‌ప్రస్తుతం కోర్టు విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. మరోవైపు నవంబర్‌లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలో ఉన్నారు. అలాంటి సమయంలో ఈ చిత్రం తెరపైకి రావడం గమనార్హం. అప్రెంటిస్ అనే పేరును ట్రంప్ దాదాపు దశాబ్దం పాటు నడిపిన టివి సిరీస్ టైటిల్‌ను తలపించేలా ఎంచుకున్నారు. సినిమాలో మాత్రం ఈ షో ప్రసారం కావడానికి చాలా దశాబ్దాల క్రితం చోటుచేసుకున్న సంఘటనలను చూపించినట్లు సమీక్షకులు తెలిపారు. స్థిరాస్తి వ్యాపారిగా నిలదొక్కుకుంటున్న ఆయన తొలినాళ్ల జీవితాన్ని ఇందులో చూపినట్లు వెల్లడించారు. ప్యామ్ అండ్‌టామీ, డంబ్ మనీ సహా పలు ఎంసియూ చిత్రాల్లో వింటర్‌సోల్జర్‌గా నటించిన సెబాస్టియన్ స్టాన్ దీంట్లో ట్రంప్ పాత్ర పోషించారు. అలాగే ఆయన మెంటార్, ప్రముఖ న్యాయవాది రాయ్ కోన్ పాత్రలో సక్సెషన్ సినిమా స్టార్ జెరెమీ స్ట్రాంగ్ కనిపించారు. అత్యాచారం, లైంగిక సమస్యలు, బట్టతల, ద్రోహం వంటి సన్నివేశాలతో ప్రథమార్ధాన్ని ట్రంప్‌పై సానుభూతి కలిగేలా చిత్రీకరించారని చూసిన వాళ్లు వెల్లడించారు.

క్రమంగా లాయర్‌రాయ్‌కోన్ పరిచయం తర్వాత ఆయన వ్యక్తిత్వం ఎలా రూపాంతరం చెందిందో చూపించినట్లు తెలిపారు. అధికారం, డీల్ మేకింగ్‌లో మెలకువలు తెలుసుకున్న తర్వాత క్రమంగా కఠినంగా మారారని వివరించారు. ఆయనపై వచ్చిన కొన్ని ఆరోపణలకు దర్శకుడు అలీ అబ్బాసీ కల్పితాలను జతచేసి సినిమాను ఆసక్తికరంగా మార్చినట్లు తెలిపారు. తన మొదటి భార్య ఇవానాను ట్రంప్ అత్యాచారం చేసినట్లుగా చూపడం ఇప్పుడు వివాదానికి తెర తీసింది. నిజజీవితంలో విడాకుల ప్రక్రియ కోర్టులో ఉన్న సమయంలో తనపై ఆయన అత్యాచారానికి పాల్పడ్డట్లు ఇవానా ఆరోపించింది. తర్వాత వాటిని వెనక్కి తీసుకున్నారు. 2022లో ఆమెమరణించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆమె పాత్రను మరియా బకలోవా పోషించారు. ట్రంప్ ప్రచార బృందం డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ ఈ సినిమాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసత్యాలను సంచలనం చేసేందుకు తీసిన ఒక చెత్త సినిమా అని కొట్టిపారేశారు. ఇందులోచూపించినవన్నీ కల్పితాలని పేర్కొన్నారు. దీన్ని రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో హాలీవుడ్ ప్రముఖుల జోక్యంగా అభివర్ణించారు. ట్రంప్‌ఖచ్చితంగా తిరిగి అధికారంలోకి వస్తారనే అక్కసుతోనే ఇలాంటి కుట్రలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై డైరెక్టర్ అబ్బాసీ స్పందించారు. సినిమా చూడకుండా కోర్టులో సవాల్ చేయడం సరికాదని హితవు పలికారు. ఈ చిత్రాన్ని చూసి ట్రంప్ ఖచ్చితంగా ఆశ్చర్యపోతారని, ఎట్టిపరిస్థితుల్లోనూ ఆయన ఆగ్రహించరని చెప్పుకొచ్చారు.

## 'పోల్' పదనిసలు



బుధవారం ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ ముజఫర్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న దృశ్యం

## బిజెపికి 305కిపైగానే లోక్‌సభ సీట్లు

### యుఎస్ రాజకీయ విశ్లేషకుడు లాన్‌బ్రెమ్మర్



**ముంబయి, మే 22:** సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ 305 అంతకు పదిస్థానాలు ఎక్కువే గెలుచుకుంటుందని అమెరికా రాజకీయ శాస్త్రవేత్త, అంతర్జాతీయ రాజకీయ నిపుణుడు లాన్ బ్రెమ్మర్ వ్యాఖ్యానించారు. యూరేసియా గ్రూప్ వ్యవస్థాపకుడు అయిన బ్రెమ్మర్ మాట్లాడుతూ భారత సార్వత్రిక ఎన్నికల్లో స్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వంఏర్పాటవుతుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పార్టీ మూడోసారి ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువ అని 2014 ఎన్నికల్లో 282 స్థానాలు ఎన్డీయే కూటమి పరంగా 336 స్థానాలు గెలిచిందని, అదే 2019లో 303స్థానాలు గెలిచి 353 స్థానాలు ఎన్డీయే పరంగా గెలుచుకుందని అన్నారు. బిజెపి ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సృష్టిస్తుందన్నారు. భారత ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగాను, నిష్పాక్షికంగాను పారదర్శకంగా జరుగుతున్నదని ప్రశంసించారు. ఆర్థికవృద్ధి పరంగా బ్రెమ్మర్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలపాటు భారత్‌లో అభివృద్ధి జరగలేదన్నది అందరికీ తెలిసిందేనని, భారత్‌లో అపారమైన భౌగోళిక వనరులున్నాయని, అంతేకాకుండా పటిష్టమైన, శక్తివంతమైన మేధావులకు రాజధాని భారత్ అన్నారు. ఎందరో అమెరికన్ సిఇఒలు భారత్‌నుంచే వచ్చారని, అయినా కూడా భారత్ ఆర్థికవ్యవస్థపరంగా అభివృద్ధిచెందుతున్న వ్యవస్థ గానే ఉన్నదని అన్నారు. ఇపుడు అభివృద్ధి క్రమేపీ కనిపిస్తోందని వచ్చే ఏడాదినాటికి బహుశా భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందన్నారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారగలదని అంచనావేసారు. ఇక ప్రపంచంలోని మిగిలిన దేశాలతో మైత్రీ సంబందాలపరంగా కూడా భారత్ శక్తివంతమైన దేశంగా నిలుస్తుందని బ్రెమ్మర్ పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్ ఎంపి కోల్‌కతాలో హత్య

### ముగ్గురు అరెస్టు!

**ఢాకా, మే 22:** బంగ్లాదేశ్ చెందిన ఎంపి అన్వరుల్ అజీమ్ అనార్ హత్యకు గురయ్యారు. ఈ ఘటన కోల్‌కత్తాలోని ఫ్లాట్‌లో అతన్ని మర్డర్ చేసినట్లు అసదుజ్జమాన్ ఖాన్ తెలిపారు. ఈ హత్యకేసుతో లింకున్న ముగ్గురు వ్యక్తులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అవామీలీగ్‌ఎ ఎంపి అన్వరుల్ అజీమ్ అనార్ హత్యకు గురయ్యాడు. కోల్‌కత్తాలోని ఫ్లాట్‌లో అతన్ని మర్డర్ చేసినట్లు అసదుజ్జమాన్ ఖాన్ తెలిపారు. ఈ హత్య కేసుతో లింకున్న ముగ్గురు వ్యక్తులను బంగ్లాదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎంపీ అన్వరుల్‌ను హత్య చేసిన ముగ్గురూ బంగ్లాదేశీలు అని, చాలా ప్లాన్ ప్రకారం మర్డర్ జరిగిందని మంత్రి వెల్లడించారు.

అయితే ఎంపీ అన్వరుల్ మృతదేహాన్ని ఇంకా గుర్తించాల్సి ఉందన్నారు. ఏ కారణం చేత అతన్ని హత్య చేశారో తెలియదని, ఆ విషయాన్ని త్వరలోనే వెల్లడించనున్నట్లు మంత్రి తెలిపారు. జెనాయిడా -4 నియోజక వర్గం నుంచి అజీమ్ ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. జెనాయిదా బోర్డర్ ప్రాంతమని, అక్కడ క్రైం రేట్ ఎక్కువగా ఉంటుంది. చికిత్సకోసం ఇండియా వెళ్లిన సమయంలో అక్కడ అతన్ని హత్యచేశారని బంగ్లా హోం మంత్రి తెలిపారు. అన్వరుల్ మృతిపట్ల షేక్ హసీనా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## స్టార్‌క్యాంపెయినర్లు వీటికి దూరంగా ఉండాలి

### కులం, మతం, భాష, విద్వేషాగ్నులు రగిలించొద్దు
### కాంగ్రెస్, బిజెపిలకు ఎన్నికల సంఘం హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే 22:** ప్రధానరాజకీయ పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లు కులం, మతం, భాష, మతపరమైన విద్వేషాలనురగిలించే విధంగాప్రచారాలు మానుకోవాలని భారత భాషాసంస్కృతి ఎన్నికలకు విఘాతం కలిగించే విధంగా ఈ ప్రచారం ఉండకూడదని ఎన్నికల సంఘం హెచ్చరికలు జారీచేసింది. సమాజాన్ని చీల్చేవిధంగాచేసే ప్రసంగాలనుమానుకోవాలని భారతీయ జనతాపార్టీకి కూడా హెచ్చరికలు జారీచేసింది.

అలాగే రక్షణరంగ విభాగాలను రాజకీయం చేయవద్దని సాయుధ బలగాల్లోని సామాజిక ఆర్థికాంశాలను మాత్రమే స్పృశించ వచ్చని సూచించింది. ఇకపై రక్షణరంగ వ్యవ స్థలపై విమర్శలుచేయడం నిలిపివేయాలని కోరింది. అలాగే స్టార్‌క్యాంపెయినర్లు, ప్రధాన వక్తలు కూడా రాజ్యాంగాన్ని రద్దుచేస్తారని, లేదా అమ్మేస్తారన్న అవాస్తవ ప్రకటనలు చేయడాన్ని నిలిపివేయాలని, దీనివల్లప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళతాయని ఎన్నికల సంఘం సూచించింది.

ఇదిలా ఉంటే ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం తన ఎన్నికల ప్రసంగాల్లో కాంగ్రెస్, సమాజ్‌వాదిపార్టీలు పాకిస్థాన్ సానుభూతి పరులని ఆరోపించారు. ఈ పార్టీలు రెండూకూడా దేశంలో భయాందోళనలు సృష్టి స్తున్నాయన్నారు. పాక్‌వద్ద ఉన్న అణు సంపత్తిని బూచిగా చూపించి భయాలు రెచ్చగొడుతు న్నారని అన్నారు. మరోపక్క రాహుల్ గాంధీ కూడా ప్రధానిమోడీపై ధ్వజమెత్తారు. అగ్నివీర్ స్కీంను ప్రవేశపెట్టి హిందూస్తాన్‌కీ జవాన్‌ను కాంట్రాక్టు కూలీలుగా మార్చేసారని విమర్శిం చారు. ఉత్తరప్రదేశ్ ర్యాలీల తర్వాత ప్రధాని మోడీ పశ్చిమ ఢిల్లీలోని ద్వారకలో ప్రసంగిం చాల్సి ఉంది. అలాగే రాహుల్‌గాంధీ కూడా హర్యానాలోని సోనిపట్, పంచ్‌కులలో జరిగే ర్యాలీల్లో పాల్గొన్నారు.

## పెద్దపులిని ఢీకొట్టిన కారు..

### తీవ్ర గాయాలతో పెద్దపులి మృతి



**గోండియా,(మహారాష్ట్ర)మే 22:** మహారాష్ట్రలోని భండారా గోండియా హైవేపై విషాదం చోటుచేసుకుంది. నావెగావ్ నగ్జీరా శాంక్చురీ సమీపంలో అర్ధరాత్రివేళ రోడ్డు దాటుతున్న ఓ పులిని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పులి తీవ్రంగా గాయపడింది. దానిముందు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. దీనితో ఆది బాధతో విలవిల్లాడుతూ గాండ్రించింది. వెనక కాళ్లతోనే దేకుతూ రోడ్డుపక్కనున్న పొదల్లోకి వెళ్లిపడిపోయింది. చివరకు మృతిచెందింది. ఈ సంఘటన విడియో నెట్టింట వైరల్‌అయింది. వీడియోచూసిన నెటిజన్లు జంతుప్రేమికులు తీవ్ర విచారం వ్యక్తంచేసారు. విడియోలో ఒక పెద్ద మగపులి రోడ్డుపై పడిపోగా దానిముందు ఓ హుండై క్రెటా కారు ఆగిఉంది. పూర్తిగా నలిగిపోయిన ముందటి కాళ్లతో పులి ఎలాగోలా రోడ్డు దాటి పొదల్లోకి వెళ్లిపోయింది. మరోకారులో వస్తున్న ఓ వ్యక్తి ఈ ప్రమాదాన్ని విడియోతీసి తన ఎక్స్ ఖాతాలో షేర్‌చేసాడు. గాయపడ్డ పులిని కాపాడేందుకు నాగ్‌పూర్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగా దారిలోనే చనిపోయిందని అన్నాడు. అభయారణ్యం మీదుగాప్రయాణించేటపుడు వాహనాలు నెమ్మదిగా నడపాలని హెచ్చరిక బోర్డులు ఉన్నాక్రెటా కారు డ్రైవర్ పట్టించుకోలేదని విమర్శించాడు. ఎన్‌హెచ్ 753లోభాగంగా అటడవీప్రాంతంలోని ఈమార్గం సింగిల్‌రోడ్డు అని ఇక్కడ గంటకు సగటున 40 కిలోమీటర్ల వేగంతోనే వెళ్లాలని ఆతడు చెప్పాడు.

## 'ప్రత్యేక పాలస్తీనా'ను గుర్తించిన ఐర్లాండ్,స్పెయిన్, నార్వే!

**జెరూసలమ్,మే 22:** మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనాలంటే ద్విదేశ పరిష్కారం అవసరమని బలంగా వాదిస్తున్న ఐరోపా దేశాలోలన కొన్ని ముందడుగు వేశాయి. ప్రత్యేక పాలస్తీనాను గుర్తించాయి. మధ్యదీర్ఘకాలంగా కొనాసాగుతున్న యుద్ధ నేపథ్యంలో తాజాగా పరిణామం చోటు చేసుకుంటున్నాయి. ఆ ప్రాంతంలో శాంతి నెలకొనాలంటే ద్విదేశ పరిష్కారం అవసరమని బలంగా వాదిస్తున్న ఐరోపా దేశాలు.. పాలస్తీనాను ప్రత్యేక రాజ్యంగా గుర్తించాయి. ఇటీవల నార్వే ఈ విషయాన్ని వెల్లడించగా.. తాజాగా ఐర్లాండ్,స్పెయిన్ కూడా ప్రత్యేక పాలస్తీనాను గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయాలపై ఇజ్రాయెల్ మండిపడింది. ఆయా దేశాల నుంచి తమ రాయబారులను ఉపసంహరించుకోనేందుకు చర్యలు చేపట్టింది.పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్లు నార్వే ప్రధానమంత్రి జోనాస్ గర్ స్టోర్ ప్రకటించారు. ఇలా గుర్తించకుంటే మధ్యప్రాచ్యంలో శాంతి ఉండదన్న ఆయన.. మే 28 నుంచి దీన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు స్పెయిన్ ప్రధాని షెడ్రో శాంషెజ్ అక్కడి పార్లమెంట్ ప్రసంగిస్తూ.. ఈ నెల 28 నుంచి పాలస్తీనాను ప్రత్యేక రాజ్యంగా పరిగణిస్తామన్నారు. ఐర్లాండ్ ప్రధాని సైమన్ హ్యారిస్ మాట్లాడుతూ..స్పెయిన్, నార్వేలతో సమన్వయం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇది ఐర్లాండ్‌తోపాటు పాలస్తీనాకు చారిత్రక దినమని పేర్కొన్నారు. అక్కడ శాంతికి అదే పరిష్కారమార్గమన్నారు. తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ స్పందించింది. ఐరోపా దేశాల నిర్ణయాలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తమ రాయబారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ క్రమంలో ఆయా దేశాల్లో ఉన్న తమ రాయబారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. పాలస్తీనాతోపాటు యావత్ ప్రపంచానికి ఐర్లాండ్,నార్వేలు ఉగ్రవాదం విజయంసాధిస్తుందనే సందేశాన్ని పంపాలనిభావిస్తున్నాయా?అని ప్రశ్నించారు. హమాస్ చెరలోని బందీలను విడిపించడం, కాల్పుల విరమణ ఒప్పందాల ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## కరాకత్ స్వతంత్ర అభ్యర్థిపై బిజెపి వేటు

### పార్టీలో ఉంటూ ఎన్డీయే అభ్యర్థిపై పోటీపట్ల బిజెపి గుస్సా

**పాట్నా,మే 22:** భోజ్‌పురి సూపర్‌స్టార్ పవన్‌సింగ్‌పై బిజెపి బహిష్కరణ వేటువేసింది. పార్టీ ప్రతిష్టను దిగజారుస్తూ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయడంపై పార్టీని ధిక్కరించడమేనని బిజెపి హైకమాండ్ భావించింది. ఎన్డీయే తరపున పోటీచేసిన అభ్యర్థిపైనే స్వతంత్రునిగా పోటీచేయడాన్ని బిజెపి తీవ్రంగాపరిగణించింది. లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని కరాకత్ స్థానం నుంచి పవన్‌సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుష్వాహ్ ఎన్డీయే అభ్యర్థిగా ఆయన పార్టీ రాష్ట్రీయ లోక్‌మోర్చా గుర్తుపై పోటీలో ఉన్నారు. బిజెపి బీహార్ ప్రతినిధి అరవింద్‌శర్మ మాట్లాడుతూ బీహార్‌జిల్లా కార్యవర్గ సభ్యునిగా పవన్‌సింగ్ కొనసాగుతున్నారని, రాష్ట్ర అధ్యక్షుడు సామ్రాట్‌చౌదరి ఆదేశాలమేరకు ఆయన్ను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని క్రమశిక్షణారాహిత్యంతో మెలుగుతూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని బిజెపి ప్రకటించింది. అనేకసార్లు సింగ్‌కు నచ్చచెప్పాలని చూసినా సింగ్‌లో మార్పురాలేదని బిజెపి వెల్లడించింది. కరాకత్‌లో జూన్ ఒకటవ తేదీ ఎన్నికలు జరుగుతున్నాయి. వారంరోజులు పోలింగ్ ఉండగా చివరినిమిషంలో బహిష్కరణ వేటు వేస్తే ఎన్డీయే అభ్యర్థికి మాత్రం ప్రయోజనం ఏముంటుందని పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఈనెల 25వ తేదీ బీహార్‌లో ప్రధానిమోడీ మూడు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనాల్సి ఉంది. తుదివిడతజరిగే ఎన్నికల కోసం ఆయన కరాకత్ నియోజకవర్గంలోకూడా ర్యాలీలో పాల్గొంటారు. అనేక సంవత్సరాలనుంచి సింగ్ బిజెపి సభ్యునిగా కొనసాగుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని అసంసోల్‌లో బిజెపి టికెట్ ఇచ్చినా తిరస్కరించారు. తన సహచర నటుడు శతృఘ్నసిన్హా అక్కడ పోటీచేస్తుండటంతో తాను పోటీచేయలేనని ప్రకటించారు. అయితే బెంగాలీల హుందాతనాన్ని కించపరిచారంటూ సింగ్ నటించిన పాటలపైనాఈ పెదనద దుమారమే లేచింది. ఆరా నియోజకవర్గం టికెట్ కోసం పవన్‌సింగ్ లాబీయింగ్‌చేసారు. అయితే అక్కడ కేంద్రమంత్రి ఆర్కేసింగ్ పోటీలో ఉన్నారని వీలుకాదని హైకమాండ్ స్పష్టంచేసింది. దీనితో చివరిగా స్వతంత్ర అభ్యర్థిగా పవన్‌సింగ్ కరాకత్ నియోజకవర్గంనుంచి బరిలోకి దిగడంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిజెపి ఆయనపై వేటువేసింది. గాయకుడు, నటుడు అయిన పవన్‌సింగ్‌ను తనపైకి ఆర్జేడి ఉసిగొలిపి ఉంటుందని కుష్వాహ్ అన్నారు. అయితే ఆర్జేడీ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది. సిపిఐఎంఎల్ లిబరేషన్ అభ్యర్థి రాజారామ్‌కు తాము మద్దతిస్తున్నట్లు ప్రకటించింది. అయితే సింగ్ పోటీలోకి వస్తే రాజ్‌పుత్ ఓటుబ్యాంకు చీలుతుందని, వీరంతా బిజెపికే మద్దతిస్తూ వస్తున్నారని ఆర్జేడి వెల్లడించింది. అయితే ఇపుడు ఇండియా కూటమికి ఈ పోటీవల్లమేలు కలుగుతుందని అన్నారు. బోజ్‌పురి నటుడు నామినేషన్ సందర్భంగా భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆయన పాల్గొన్న బహిరంగసభలకు సైతం ప్రజలు తరలివచ్చారు.

## హేమంత్ సోరెన్‌కు సుప్రీం కోర్టు మందలింపు

### మధ్యంతర బెయిల్ నిరాకరణ



**న్యూఢిల్లీ, మే 22:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టును సవాలు చేస్తూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనితోపాటు ట్రయల్ కోర్ట్‌లో బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన వాస్తవాన్ని దాచినందుకు హేమంత్ సోరెన్‌ను జస్టిస్ దీపంకర్ దత్తా, సతీష్‌చంద్రశర్మతో కూడిన వెకేషన్ బెంచ్ మందలించింది. అతని ప్రవర్తన మచ్చలేనిదేమీ కాదని పేర్కొంది.

మీ ప్రవర్తన చాలా చెబుతోంది. మీ క్లయింట్ నిజాయతీతో వస్తారని మేము ఆశించాం. కానీ మీరు వాస్తవాలను దాచిపెట్టారు అంటూ హేమంత్ సోరెన్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్‌కు కోర్టు తెలిపింది. కోర్టు హెచ్చరికతో ఆ పిటిషన్‌ను కపిల్ సిబల్ ఉపసంహరించుకున్నారు. జనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టుచేయగా, ఆయన అరెస్టును జార్ఖండ్ హైకోర్టు సమర్థించింది. రెగ్యులర్ బెయిల్ దంఖాస్తును మే 13న ట్రయల్ కోర్టు కొట్టివేసింది.

## మిలిటెన్సీకి నిధులు ఇచ్చినవారికి బిజెపి మద్దతు?

### కాశ్మీర్‌లో మాజీ సిఎం మెహబూబా ముఫ్తీ



**శ్రీనగర్, మే 22:** పాకిస్థాన్‌నుంచి హవాలా రూటులో అక్రమ నిధులను తెచ్చి జమ్ము కాశ్మీర్‌లో మిలిటెన్సీ విస్తరణకు కుట్రలుచేసిన వ్యక్తికి బిజెపి మద్దతిస్తోందని పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. కాశ్మీర్‌లోని మిలిటెన్సీకి నిధులు అందించేందుకు పాక్‌నుంచి హవాలారూటులో సొమ్ములు రప్పించిన వ్యక్తిని నేడు బిజెపి మద్దతిచ్చి ఎన్నికల్లో పోటీకి నిలబెట్టిందని అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ప్రస్తుత బిజెపి మద్దతున్న అభ్యర్థిని తాము బహిష్కరణ వేటువేస్తే అప్నీపార్టీని స్థాపించి నేడు తనపై పోటీకి నిలిచాడని ఆమె ఆరోపించారు.


అల్తాఫ్ బుఖారీ పిడిపినుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆయన ప్రస్తుతం కొనసాగుతున్న అప్నీపార్టీ జాఫర్ ఇక్బాల్ ఖాన్ మన్హాస్‌ను అనంత్‌నాగ్ రాజౌరి పార్లమెంటరీ నియోజకవర్గంలో మెహబూబా ముఫ్తీపై పోటీకి దించారు. నేషనల్ కాన్ఫరెన్స్‌నుంచి ఇక్కడ మియాన్ అల్తాఫ్ పోటీచేస్తున్నారు. ఈనెల 25వ తేదీ ఆరోవిడత జరిగే ఎన్నికల్లో ఇక్కడ పోలింగ్ జరుగుతుంది. జమ్ముకాశ్మీర్‌లో మిలిటెన్సీకి నిధుల సాయంకోసం పాకిస్థాన్‌నుంచి హవాలా రూటులో భారీ మొత్తం సొమ్ములు తీసుకువచ్చిన వ్యక్తులు వ్యవస్థలపై ముందు దర్యాప్తు జరిపించాలని ఆమె డిమాండ్‌చేసారు. అలాంటి వ్యక్తులు నేడు ఎన్నికల్లో పోటీచేస్తున్నారని ఆమె విమర్శించారు.

పూంచ్‌జిల్లాలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అప్నీపార్టీ అభ్యర్థిపై విమర్శలతో ధ్వజమెత్తారు. కాశ్మీర్‌లోని మిలిటెంట్లు, వేర్పాటువాదులకు ఈ హవాలాసొమ్మును ఎవరు అందచేసారో అందరికీ తెలుసునని ఇప్పటికీ ఆసంబంధాలు కొనసాగుతున్నాయని, వాటితో భవిష్యత్తులో ఏదైనా చేయవచ్చని, పోలింగ్ శాతాన్ని కూడా తగ్గించే కుట్రలుచేయవచ్చని మెహ బూబా ఆరోపించారు.

మెహబూబా బుఖారిపై ఆరోపణలుచేస్తూ 2015-18లో పిడిపి బిజెపి కూటమి ప్రభుత్వంలో బుఖారి మంత్రిగా కొనసాగిన అంశాన్ని గుర్తుచేసారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో పిడిపి టికెట్‌పై గెలిచారని,తర్వాత అప్నీపార్టీని స్థాపించి 31 మంది మాజీ ఎమ్మెల్యేలతో అదికూడా పిడిపి నుంచే వెళ్లిన మాజీలతో 2020 మార్చిలో పార్టీని స్థాపించారన్నారు. జాతీయవాదపార్టీగా చెప్పుకుంటున్న బిజెపి ఇలాంటి వారికి మద్దతి వ్వడం కాశ్మీర్‌లో రక్తపుటేరులు సృష్టించిన మిలిటెన్సీకి నిధులందించిన వ్యవస్థలను ప్రోత్స హించడం సిగ్గుచేటని అన్నారు. పాకిస్థాన్‌నుంచి వచ్చిన సొమ్ముతోనే కాశ్మీర్‌లో వ్యాపారాలు నడిపించారన్నారు.

మతపరమైన నాయకులు, ఉద్యోగులు కూడా వేధింపులకు గురయ్యారని, రాళ్లు, తుపాకులు పట్టినయువత ఇపుడు ఓటు వేసేందుకు అత్యుత్సాహంతో ఉన్నారని, వారిని నిరుత్సాహపరచవద్దని ముఫ్తీ కేంద్రాన్ని కోరారు.

## ఇండియా కూటమిలో ప్రధాని అయ్యే నాయకుడే లేరు!: అమిత్‌షా



**ఘూతల్(బెంగాల్),మే 22:** ఇండియా కూటమిలో ప్రధాని అయ్యే అర్హతలున్న నాయకుడే కరువయ్యారని కేంద్ర హోంమంత్రి బిజెపి స్టార్ క్యాంపెయినర్ అమిత్‌షా ఎద్దేవాచేసారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు వంశపారంపర్య రాజకీయాలు కొనసాగించే నాయకులకు, నిజాయితీ నేత నరేంద్రమోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని పేర్కొన్నారు. మోడీజీ దేశం మొత్తం తన కుటుంబంగా భావిస్తున్నారన్నారు. ఇండీ కూటమి అవినీతి కూటమి అని ఈ కూటమిలోప్రధాని అయ్యే అర్హతలున్న నాయకుడే లేడని ధ్వజమెత్తారు. భాతల్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలోమాట్లాడుతూ ఇండీకూటమి నాయకులు తమ వారసత్వాలను పెంపొందించుకోవాలని తహతహలాడుతున్నారేకానీ దేశం అభివృద్ధికోసం కాదని అన్నారు. ఎన్నికలు జరిగిన ఆరునెలల్లోపే పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో విలీనం అవుతుందని అన్నారు. దేశంలో శరద్ పవార్ తన కుమార్తెను ముఖ్యమంత్రిచేయాలనుకుంటున్నారని, మమతా బెనర్జీ ఆమె మేనల్లుడిని సిఎం చేయాలనిచూస్తుంటే తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని సిఎం చేయాలని తహతహలాడుతున్నారన్నారు. ఇక కాంగ్రెస్‌పరంగా సోనియా గాంధీ రాహుల్‌బాబాను దేశప్రధానిని చేయాలని శతవిధాలా కృషిచేస్తున్నారని, అదే బిజెపి పరంగా నరేంద్రమోడీజీ దేశం మొత్తం తన కుటుంబంగా భావించి దేశ అభివృద్ధికి సేవలందిస్తున్నారన్నారు.

## విపక్ష కూటమి అధికారంలోకి వస్తే అగ్నివీర్ రద్దు : రాహుల్

**చండీగఢ్, మే 22:** అగ్నివీర్ స్కీమ్‌పై ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యంగా కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం తాము అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని రద్దు చేస్తామని పునరుద్ఘాటించారు. హర్యానాలోని మహేంద్రఘఢ్‌లో జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి రాహుల్ మాట్లాడారు. ప్రధాని మోడీ భారత సైనికులను కూలీలుగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నివీర్ స్కీమ్‌ను సైన్యం కోరుకోవడం లేదని, ఈ పథకాన్ని ప్రధాని కార్యాలయం రూపొందించిందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని చెత్తబుట్టలో వేస్తామని చెప్పారు. ప్రధాని మోడీ 22 మంది సంపన్నుల రుణాలు మాఫీ చేశారని ఇది రైతులను అవమానించడమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇక హర్యానాలోని మొత్తం పది పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఆరో దశలో భాగంగా మే 25న పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో హర్యానాలోని మొత్తం పది నియోజకవర్గాల్లో బిజెపి విజయం సాధించింది.

23-5p6exHMNWJQE.qxd:23-5p6exHMNWJQE.qxd 1/1/02 6:23 AM Page 1





# చైర్‌పర్సన్ ఛాంబర్‌కు తాళం!

## - ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై కమిషనర్ చర్యలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** ఎన్నికల నియమావళికి విరుద్ధంగా గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్‌పర్సన్ భర్త వ్యవహరించారన్న ఫిర్యాదు మేరకు కమీషనర్ చర్యలు చేపట్టారు. ఎని న్నికల నిబంధనలను బేఖాతర్ చేస్తూ చైర్ పర్సన్ ఛాంబర్లో ఆమె భర్త శ్రీరామచంద్రమూర్తి (రాము) ఆధ్వర్యంలో పలువురు నాయకులు వైసిపి కార్యకర్తకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారని జనసేన నాయకులు రిటర్నింగ్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు రెండు రోజులు క్రితం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సదరు ఫిర్యాదుపై తీవ్రంగా స్పందించిన అధికారులు ఎన్నికల కోడ్ అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో కమీషనర్ రవికుమార్ చైర్‌పర్సన్ ఛాంబర్‌కు తాళం వేశారు. అలాగే పుట్టినరోజు వేడుకల్లో పాలొ న్న వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కమీషనర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

**చైర్మన్ ఛాంబర్ అడ్డాగా రాజకీయం..**
గొల్లప్రోలు నగర పంచాయతీలో గల చైర్మన్ ఛాంబర్‌ను ఆమె భర్త రాము ఇష్టానుసారంగా వాడుకున్నారని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. కోడ్‌ను సైతం లెక్కచేయకుండా రాజకీయాలకు నిలయంగా ఛాంబర్‌ను ఉపయోగించుకోవడంపై విమర్శలు వినిపిస్తు_న్నాయి.

# ద్వారకా తిరుమలేశునికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, మే 22, ప్రభాత'వార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ద్వారకా తిరుమలేశునికి పట్టువస్త్ర సమర్పణ కార్యక్రమం బుధవారం జరిగింది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు బుధవారం నాడు ఈ పట్టువస్త్ర సమర్పణను ద్వారకా తిరుమలలో చేశారు. ద్వారకా తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి తిరు కళ్యాణోత్సవాల సందర్భంగా ఈ పట్టువస్త్ర సమర్పణ చేస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు,. ఈ సందర్భంగా పట్టువస్త్రాలను మంగళవాయిద్యాల నడుమ ద్వారకా తిరుమలవాసుని ఆలయానికి చేరుకున్న ఇఓకు అక్కడ ద్వారకా తిరుమల ఆలయ ఇఓ వేదమంత్రాల నడుమ స్వాగతం పలికి శ్రీ స్వామివారి సన్నిధికి తోడ్కొని వెళ్ళి పట్టువస్త్ర సమర్పణ చేశారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇఓ కెఎస్ రామారావు కు మెమొంటో, ప్రసాదాలు, శేషవస్త్రాలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**- నేడు పౌర్ణమి గిరి ప్రదక్షణ:**
ఈనెల 23వ తేదీన వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు ఉదయం 5.55 గంటలకు శ్రీ కామధేను మాత అమ్మవారి వద్ద నుండి ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై కుమ్మరి పాలెం, నాలుగు స్థంబాల సెంటర్, కబేళా, సితార, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేత, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండ పంకు చేరుకుంటుం దన్నారు. సుమారు 7 కిమి సాగే ఈ యాత్ర అనంతరం భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటారన్నారు.



పట్టువస్త్ర సమర్పణ అనంతరం ఇఒ కెఎస్‌రామారావుకు ద్వారకా తిరుమల వాసుని మెమొంటో అందజేస్తున్న దృశ్యం

**- అలరించిన దక్షయజ్ఞం హారికథాగానం:**
దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా బుధవారం జరిగిన దక్షయజ్ఞం హారికథాగానం భక్తులకు విశేషంగా అలరించింది. బెజ్జంకి నాగమణి భాగవతారిణి చేసిన ఈ హరికథా గానానికి వయోలిన్‌తో చావలి శ్రీనివాసరావు, మృదంగా లక్ష్మీనారాయణలు సహకరించారు.

**- బంగారు తాపడం పనులకు విరాళం:**
దుర్గమ్మ ఆలయంలో జరిగే బంగారు తాపడం పనులకు బుధవారం విజయవాడకు చెందిన రెండుచింతల సత్యనారాయణ రు.1,40,000 లను ఇఒకు విరాళంగా అందించారు.

వారికి దుర్గమ్మ దర్శనం కల్పించిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# మేడిగడ్డను పరిశీలించిన సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ బృందం

## త్వరలో కేంద్ర సాయిల్, మెటీరియల్ రిసెర్చ్ నిపుణులు సందర్శించే అవకాశం

**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** కాళేశ్వరం పునరుద్దరణకు తెలంగాణ ప్రభుత్వం మరమ్మ తులు చేపడుతున్న నేపథ్యంలో బుధవారం మేడిగడ్డను సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ నిపుణులు బ్యారేజిని సందర్శించారు. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో వేయగా అది ఇప్పటికే మధ్యంతర నివేదిక రాష్ట్రప్రభుత్వంకు ఇచ్చింది. వర్షాకాలం లోగా మరమ్మతులు చేపట్టాలని అదే విధంగా గేట్లు ఎత్తి ఉంచాలని చంద్రశేఖర్ అయ్యర్ కమిటి ఇప్పటికే తన నివేదికలో స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గతంలో ముఖ్యమంత్రి కేసిఆర్‌లా మూర్ఖంగా నిర్ణయాలుతీసుకోకుండా ఎన్‌డిఎస్‌ఏ నిపుణులతో చర్చించి సమగ్ర పరీక్షల అనంతరం మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిల మరమ్మతును చేపట్టాలని నిర్ణయానికి వచ్చింది. ఇటీవల జరిగిన కేబినెట్‌లో కూడా గత ప్రభుత్వపాలకుల రీతిలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని నాసిరక కట్టడాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి మనం అబాసుపాలు కావొద్దని ఖచ్చితమైన నిర్ణయం తీసుకొని దానికి అనుగుణంగానే చర్యలుచేపడుతోన్నది. బ్యారేజిల వద్ద పరీక్షలు కూడా స్థానికంగా ఉండే సంస్థలు కాకుండా ఎన్‌డిఎస్‌ఏ కమిటి సూచించిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలచేత చేయిస్తున్నది. ఆనకట్టవద్ద భూమిభౌతిక స్థితిని కూడా అంచనావేయడానికి ఢిల్లీలోని సెంట్రల్ సాయిల్ అండ్ మెటిరియల్ రిసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ఎన్‌జిఐఆర్‌ఐ నిపుణులను కూడా పరిశీలించాలని తెలంగాణ ప్రభుత్వంకు ఎన్‌డిఎస్‌ఏ సంస్థ సూచించింది. తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థన మేరకు పూణెకు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్‌స్టేషన్ నిపుణులు మేడిగడ్డకు చేరుకొని బ్యారేజిలో దెబ్బతిన్న కుంగిన ఏడో బ్లాక్ ప్రాంతాన్ని పరిశీలించింది.

ఎన్‌జిఆర్‌ఐ ప్రతినిధులు కూడా వచ్చే రెండు మూడు రోజుల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడానికి సమాయత్తం అవుతున్నట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేశాక అక్కడ బొగ్గు నిల్వలు ఉన్నాయా లేక భూమిలోపల పొరల్లో బలం ఎంతగా ఉందనే అంశంపై ఏఏ పరీక్షలు చేపట్టాలో నిర్ణయించే అవకాశం ఉంది. వీలైనంత తర్వరగా పరీక్షలు ప్రారంభించాలని ప్రభుత్వం కేంద్ర రంగ సంస్థలపై ఒత్తిడి పెంచింది. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి సిఫార్సు చేసిన పరీక్షల్లో కొన్ని వర్షాకాలంలో కంటే ముందు పూర్తి చేయాలని భావిస్తోంది. వర్షాలు పడితే ఒకసారి బ్యారేజిల్లోకి నీటి ప్రవాహం ప్రారంభమైతే ఈ పరీక్షలు చేపట్టడానికి ఆటకం కలిగే అవకాశం ఉన్నందున త్వరితగతిన పరీక్షలు ప్రారంభించాలని సర్కార్ భావిస్తోంది. మేడిగడ్డ బ్యారేజి తాత్కాలిక మరమ్మతు పనులు ఇప్పటికే ప్రారంభమైనాయి. కుంగిన దెబ్బతిన్న ప్రాంతంలో 11గేట్లు ఉండగా అందులో ఎనిమిది గేట్లు మూసి ఉన్నాయి. ఆనకట్ట పునురుద్దరణలో భాగంగా తొలుత 15వగేటును గత శుక్రవారం ఎత్తినారు. వరదప్రవాహానికి గేట్ల మధ్య ఇరుక్కున్న చెత్తచెదారంను తీయిస్తున్నారు. వర్షాకాలంలో వరదను తట్టుకొనేలా ఏడో బ్లాక్‌లోని షీట్‌పైల్స్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఫరీద్‌కోట్ పార్లమెంట్ పరిశీలకుడిగా భట్టి

## పంజాబ్‌లో విక్రమార్క మూడు రోజుల ఎన్నికల ప్రచారం

## ఏడవ దశలో పంజాబ్‌లో ఒకే విడత పోలింగ్



**హైదరాబాద్, మే 22,ప్రభాతవార్త:** పంజాబ్ రాష్ట్రంలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం బయలుదేరి వెళ్ళరు. పంజాబ్‌లో 13 లోక్‌సభ నియోజకవర్గాలు ఉండగా ఫరీద్‌కోట్ పార్లమెంట్ స్థానానికి ఉపముఖ్యమంత్రి భట్టిని ప్రత్యేక పరిశీలకుడిగా కాంగ్రెస్ అదిష్టానం నియమించింది. పంజాబ్‌లో బహుముఖపోటీ ఉండటంతో భట్టి విక్రమార్కను అక్కడ నియమించడం జరిగింది. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు, భారతీయ జనతాపార్టీ, శిరోమణి అకాలీదళ్, బహుజన సమాజ్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అక్కడ ఎన్నికల బరిలో దిగాయి. ప్రచారం ఇప్పుడిప్పుడే ఊపందుకొంది. గురు,శుక్ర,శని వారాలు భట్టి అక్కడే క్యాడర్‌లో సమరత్సోహం నింపుతారు. అంతేకాదు పార్టీ శ్రేణుల్లో సమన్వయం టీమ్‌వర్క్ వంటి అంశాలను బోధించి దిశనిర్దేశనం చేయబోతున్నారు. పంజాబ్‌లో పోల్‌మేనేజ్‌మెం ట్‌కోసం ప్రత్యేక పరిశీలకుడిగా ఆయన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించడానికి తనకున్న అనుబవాన్ని ఉపయోగించనున్నారు. జూన్1న చివరి దశలో ఎన్నికలు ఇక్కడ జరుగబోతున్నాయి. పంజాబ్‌లో 2,14,61739మంది ఓటర్లు ఆరోజున తమ ఓటు హక్కును విని యోగించుకోబోతున్నారు. ఇందులో 18 –19 ఏళ్ళ మధ్యలో ఉండే వయోజనులు 5,38,715 మంది కొత్తగా ఓటు వేయబోతున్నారు. పంజాబ్‌లో మొత్తం 24,451 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో గ్రామాలలో 16,517పోలింగ్ కేంద్రాలు, పట్టణ నగరకేంద్రాలు 7934పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

# మహిళా క్రికెటర్లకోసం డొమెస్టిక్ లీగ్స్..ప్రత్యేక అకాడెమీ

## నిజామాబాద్‌లో 6ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం

## హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, కార్యదర్శి దేవరాజ్



**నిజామాబాద్, మే 22, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో డబ్ల్యూపిఎల్ వంటి లీగ్స్‌లో రాణించేలా రాష్ట్రంలోని మహిళా క్రికెటర్లకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు తెలిపారు. బుధవారం నిజామాబాద్ గిరిరాజ్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి జగన్మోహన్‌రావు, హెచ్‌సిఏ ప్రధాన కార్యదర్శి దేవరాజ్,కోశాధికారి సీజే శ్రీనివాస్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఈశిబిరంలో అబ్బాయిలకంటే అమ్మాయిలే ఎక్కువమంది కనిపిస్తుండటం శుభపరిణామం అన్నారు. క్రికెట్‌కు అమ్మా యిలు, వారి తల్లిదండ్రులు ఇస్తున్న ప్రాధాన్యతను దృష్టిలోపెట్టుకుని తాము కూడా వారిని అన్ని విధాలా ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళా క్రికెటర్ల కోసం డొమెస్టిక్ లీగ్స్‌ను ప్రవేశపెడు తున్నట్లు దేవరాజ్ వెల్లడించారు. అమ్మాయిలకు త్వరలో ఒక ప్రత్యేక క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేస్తామని దేవరాజ్ తెలిపారు.

**6ఎకరాల్లో కొత్తస్టేడియం:** నిజామాబాద్‌లో 6ఎకరాల్లో కొత్త స్టేడియం నిర్మిస్తాని, వచ్చేఏడాది అక్కడే సమ్మర్ క్యాంప్ నిర్వహించుకునేలా ఏర్పాటు చేస్తామని సీజే శ్రీనివాస్ అన్నారు. ఈజిల్లాకే చెందిన బాక్సర్ నిఖత్‌జరీన్‌ను ఆదర్శంగా తీసుకుని మహిళా క్రికెటర్లు మరింత మంది ముందుకు రావాలని ,ఆస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రసేన్‌రెడ్డి, సెక్రటరీ వెంకట్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు డాక్టరేట్ అందజేస్తున్న గవర్నర్

# విద్యార్థులు సమాజ హితం కోసం కృషి చేయాలి

## ప్రపంచ గతిని మార్చే శక్తి విద్యకే ఉంది

## విజ్ఞానం నైపుణ్యం దేశాభివృద్ధికి సోపానాలు

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

**వెంకటాచలం (నెల్లూరు) మే 22 ప్రభాతవార్త** విద్యార్థులందరూ జీవితంలో నైతిక విలువలు పాటిస్తూ సమాజ హితం కోసం కృషి చేయాలని ప్రపంచ గతిని మార్చే శక్తి విద్యకే ఉందిని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగే 8,9, స్నాతకోత్సవ వేడుకుల్లో బుధవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ మాట్లడుతూ విద్యార్థులు అందరు ఒక లక్ష్యం నిర్దేశించుకోని లక్ష్యం నేరవేరేందుకు సంకల్ప,పట్టుదల కలిగి ఉండాలన్నారు. పెద్ద కలలు కనడానికి సంకోచుకూడదని బయట ప్రపంచంలో మీకోసం ఎదురుచూసే ఆపరియితమైన అవకాశాలు ఆపరిమిత సామర్ద్యాలు సద్వినియోగం చేసుకునే దిశగా ప్రయాణం సాగించాలన్నారు. మీరు సాధించి డిగ్రీలు వ్యక్తిగత యోగ్యతకు నిదర్శనమని, సమాజనికి సేవా చేయడానికి ఒక సోపానమన్నారు. కరుణ,సమగ్రత,గౌరవాని,నొక్కి చేప్పే సాంప్రదాయ విలువలను విద్యార్దులందరు స్వీకరించాలన్నారు. డిజిటల్ విప్లవాణి విద్యార్దులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యావంతులు సమాజ సేవకు తమ వంతు సహకారం అందించాలని, ముఖ్యంగా పేదిరిక నిర్మాలకు విద్యార్దులు సహకారం చాల అవసరమన్నారు. లక్ష్య గోప్పగా ఉంటే ఫలితాలు కూడ గోప్పగా ఉంటాయన్నారు. డిజిటల్ విద్యాను నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాలకు సమానంగా అందించాలని గవర్నర్ సూచించారు. పపంచానికి ఉత్తమైదాని అందించితే ప్రపంచము మనకు ఉత్తమైన దానిని అందిస్తుందని అబ్దుల్ కలమ్ మాట్లలు మనకు స్పూర్తి కావలన్నారు. స్దాపించిన కోద్ది కాలనికి న్యాక్ ఎ గ్రేడ్ సాధించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ భవిష్యత్తులో మరిన్ని విజయ అవకాశాలు వరించాలని అశిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. యూనివర్శిటిలో మౌలిక వసతులు భవనాలు,మెయిన్‌గేట్ అర్చి,అంతర్గత రహదారులు ఉన్నత స్దాయి మౌలిక సదుపాయాలు చక్కగా ఉన్నాయన్నారు. 20 మందికి 29 బంగారు పతకాలు,21 మందికి పరిశోధన డాక్టరేట్లు ను గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదగా అందజేశారు. ఈకార్యక్రములో ఉపకులపతి ఆచార్య సుందరవల్లి జిల్లా కలెక్టర్ హరినారాయణన్,ఎస్పీ హరీఫ్ హాఫీజ్,జాయింట్ కలెక్టర్ సేదు మాదవ్ రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి విఎస్‌యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాల్లో సాదించిన విజయాలు శ్రేణి అంచనాలను మించడమే కాకుండా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ శక్తి వంతమైన విద్య,పరిశోధన ప్రకృతి ధృశ్యాన్ని ప్రతిబింబిస్తుందని గవర్నర్ అన్నారు.

విశ్వవిద్యాలయం విద్యార్దులకు అనుకూలమైన వాతావరణాని సృష్టించడం, విద్యా నైపుణ్యాని సులభతరం చేయడం కోసం అత్యాదునిక భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాల అభివృద్దికి గణనీయమైన చర్యలు తీసుకుందని గవర్నర్ పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ విద్యార్దుల అంకితబావం కృషి,జీవితంలో ఒక ముఖ్యమైన మైలు రాయిని చేరుకోవడానికి దోహదం చేశాయని,నైపుణ్యాలను విలువలతో ఖచ్చితంగా ప్రపంచముపై సానుకుల ప్రభావాని చూపగలన్నారు.

# రూ.2లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పరిశ్రమల శాఖ జిఎం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 22, ప్రభాతవార్త :** ఏపీ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కాకినాడ జిల్లా జనరల్ మేనేజర్ టీ.మురళీ బుధవారం రాత్రి ఏసీబీ వలలో చిక్కారు. కాకినాడ ప్రాంతానికి చెందిన శ్రీముఖ ఐస్ ఫ్యాక్టరీ యజమాని పెమ్మాడి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వల పన్ని పట్టుకున్నారు. పరిశ్రమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సీడీ కోసం బాధితుడు జీఎంను కలిశారు. ఇందుకు గానూ రూ.2లక్షలు మురళీ డిమాండ్ చేశారు.

బాధితుడు చేసేదిలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బుధవారం రాత్రి జిల్లా పరిశ్రమల కేంద్రంలో డబ్బులు తీసుకుంటుండగా జీఎంను రెడ్ హ్యాండెడ్‌గా అధికారులు పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

# ఎస్పీ, కాంగ్రెస్ రెండూ పాక్ సానుభూతిపరులే..

## లక్నో ప్రచారంలో ప్రధాని మోడీ



**లక్నో, మే 22:** పాకిస్థాన్ వద్ద అణుబాంబులున్నాయంటూ దేశప్రజలను భయపెట్టేందుకు కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఆ రెండు పార్టీలు పాకిస్థాన్‌కు సానుభూతిపరులుగా ఉన్నాయని తీవ్ర విమర్శలు చేసారు. లోక్‌సభ ఎన్నికల క్రమంలో చివరి విడత ఎన్నికలకోసం యుపిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న మోడీ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలుచేసారు. 2017లో యూపిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి ప్రచారంచేసిన ఈ రెండుపార్టీలు ఓటమి చవిచూసాయని, ప్రస్తుతం మళ్లీ అవి కలిసి ప్రచారంచేయడం తనకు ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదం పేరుతో మనల్ని బెదిరించినవారు ప్రస్తుతం ఆహార ధాన్యాలకోసం అల్లాడుతున్నారని, పాకిస్థాన్ పని అయిపోయిందన్నారు. కానీ ఆదేశ సానుభూతిపరులైన ఎస్పీ, కాంగ్రెస్‌లు మాత్రం దేశాన్ని భయపెట్టేపనిలో బిజీగా ఉన్నాయన్నారు. పాక్‌వద్ద అణుబాంబులున్నాయనిమనం భయపడాలని వారంటున్నారని, ఈ 56 అంగుళాల ఛాతీగురించి వారికి తెలియదా ఇది వారి బలహీన కాంగ్రెస్‌ప్రభుత్వం కాదు. బలమైన మోడీ సర్కార్. చమనల్ని బెదిరించాలని ప్రయత్నించేవారిని భారత్ వదిలిపెట్టదని, వారి దేశరుంలోకి వెళ్లి మరీ వాళ్ల అంతుచూసిందనిమోడీ అన్నారు. బిజెపి బస్తీ లోక్‌సభ అభ్యర్ధి హరిష్ ద్వివేదికి మద్దతుగా మోడీ ఎన్నికల ప్రచారంచేసారు. స్రవస్థిలో జరిగిన ర్యాలీలోమాట్లాడుతూ విపక్ష ఇండియ ఆకూటమికి మతతత్వం తీవ్రజాతి వివక్ష బంధుప్రీతం వంటి వ్యాధులున్నాయని ఇవికేన్సర్ కంటేప్రమాదకరమైనవ్యాధులని అన్నారు. మోడీ దేశవ్యాప్తంగా నాలుగు కోట్లమంది పేదలకు ఇళ్లు ఇచ్చారని, ఇపుడు సమాజ్‌వాది, కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అన్నింటినీ తారుమారు చేస్తారని హెచ్చరించారు. విపక్షాలు గెలిస్తే పేదలకు తాము నిర్మించినిళ్లను గుంజుకుని వాటిని తమ ఓటుబ్యాంకుకు పంచివేస్తాయని ఆరోపించారు. తాను ప్రారంభించిన 50 కోట్లకుపైగా జన్‌ధన్ ఖాతాలను మూసివేసి ఆ డబ్బును వారు లాగేసుకుంటారనివిమర్శించారు. మోడీప్రతిగ్రామానికివిద్యుత్ సౌకర్యం కల్పిస్తే విపక్షాలు విద్యుత్‌కనెక్షన్ కట్‌చేసి మళ్లీ చికట్లోకి తీసుకెళతాయని అన్నారు. బిజెపి ప్రతి ఇంటికీ మంచినీరు ఇస్తే విపక్షాలు మీ ఇంటిపంపులనుంచి నీటినితీసుకువెళ్లిపోతాయని విమర్శించారు. 60 ఏళ్లుగా ఏమిచేయనివారు మోడీని కట్టడిచేయాలని అందరూ ఏకమయ్యారనిమోడీ ఎద్దేవాచేసారు. యూపీలో అదే పాత ఫ్లాప్ సినామాతో అదే పాత క్యారెక్టర్లు, పాత డైలాగ్‌లతో ఇద్దరు వారసత్వనేతలు బయలుదేరారని ఎద్దేవా చేసారు. కానీ వారి ప్రయత్నాలు ఫలించబోవన్నారు.

# తల్లికి కుమార్తె నుంచి భరణం

## ఇండోర్ కోర్టు తీర్పు

**ఇండోర్,మే 22:** తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు కోరే కుమార్తెకు కన్నతల్లి ఆలనా పాలనా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంటుందని మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్ కోర్టు స్పష్టం చేసింది. వయోధికరాలైన మాతృమూర్తికి జీవన వ్యయం కింద భరణం చెల్లించాలని కుమార్తెను ఆదేశిస్తూ ఆదనపు ప్రిన్సిపల్ జగ్జిమాయ విశ్వలాల్ తీర్పు వెలువరించారు. 78 ఏళ్ల తల్లికి 55 ఏళ్ల కూతురు ఎకైకసంతానం. కొవిడ్ విజృంభణ సమయంలో ఇంటినుంచి కుమార్తె తరిమివేయడంతో ఆ వృద్ధురాలు కోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్‌గా పని చేసిన పిటిషన్ భర్త 2001లో మరణించారు. ఆ తర్వాత తల్లిని తన ఇంట్లో ఉండాల్సిందిగా కుమార్తె ఆహ్వానించింది. ఆమె వారసత్వ ఆస్తి అయిన ఇంటిని విక్రయించేలా చేసింది. తండ్రి భవిష్యనిధి ఖాతాలోని డబ్బునూ తీసుకుంది. 2020 మార్చిలో లాక్‌డౌన్ ప్రకటించినప్పుడు తల్లిని చిత్ర హింసలు పెట్టి ఇంట్లోంచి తరిమేసింది. కుమార్తె చీరల దుకాణం నడుపుతూ నెలకు రూ.22,000 వరకు ఆదాయం ఆర్జిస్తోందని పిటిషన్‌లో వృద్ధురాలు పేర్కొంది. దాంతో తల్లిని పోషించగల స్తోమత ఉందని కోర్టు తేల్చింది. వృద్ధరాలికి 3,000 చోప్పున భరణం చెల్లించాలిన కుమార్తెను ఆదేశించింది.

# మత్స్యకార వివాదాల పరిష్కారానికి కమిటీ

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మే 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకార వివాదాలకు సంబంధించి వాటి పరిష్కారానికి ఒక కమిటీని నియమించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వివిధ తెగలను మత్స్య శాఖలో చేరుస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే కొన్ని తెగలకు మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యత్వం ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో ఆ తెగలను పరిగణలోకి తీసుకోకపోవడంపై దాఖలైన సుమారు 28 పిటీషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేశ్ తీర్పు చెప్పారు. వివాదాల పరిష్కారం కోసం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేవించారు. ఈ నిపుణుల కమిటీని 3 నెలలో ఏర్పాటు చేసి, మరో మూడు నెలల్లో నివేదికివ్వాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నివేదిక అందాక ప్రభుత్వం దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కాగా బెస్త బోయి, గంగపుత్ర, గూండ్ల తెగలను చేపలు పట్టే వృత్తికి సంబంధించి పరిగణనలోకి తీసుకోకపోవడంపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం లేదా, ఈ వివాదాన్ని వెనకబడిన తరగతులక మిషన్‌కు నివేదించాలంటూ 2018 నుండి వేర్వేరుగా పిటీషన్లు దాఖలయ్యాయి. మత్స్యకారుల సహకార సంఘాల్లో ఈ తెగలకు సభ్యత్వం ఇవ్వకపోవడాన్ని పిటీషన్లు సవాల్ చేశారు.

# కేంద్ర హోంశాఖ కార్యాలయానికి బాంబు బెదిరింపు

**న్యూఢిల్లీ, మే 22:** కేంద్ర హోంమంత్రిత్వశాఖకు బాంబు బెదిరింపుకాల్‌రావడంతో అధికారులు వెంటనేఅప్రమత్తం అయ్యారు. నార్త్‌బ్లాక్‌లో ఉన్న హోంమంత్రి కార్యాలయానికి ఈకాల్ వచ్చిన వెంటనే ముందు ఆప్రాంతాన్ని పూర్తిగా ఖాళీచేయించారు. పోలీసులు సెక్యూరిటీ సిబ్బంది పూర్తిగా తమ అధీనంలోనికి తీసుకుని సమగ్ర తనిఖీలు చేసారు. ఈ కాల్ ఎక్కడినుంచి వచ్చింది? ఎవరు చేసారు. ఆవ్యక్తులు ఏ ప్రాంతానికి చెందినవారనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. బాంబ్ హెచ్చరిక కాల్‌చేయడంలో గత కారణాలను కూడా ఆరాతీస్తున్నారు. అయితే అధికారులు మాత్రం తక్షణ చరనయగా ముందు ఆ భవనాన్ని ఖాళీ చేయించి బాంబుడిస్పోజ బుల్




బృందాన్ని పంపించారు. భవనంలోని అణువణువూ సోధించి ఎలాంటి పేలుడు సామగ్రి లేదని నిర్ధా రించారు. అయితే దేశభద్రత ప్రజలకు సమగ్ర రక్షణ కల్పించడంలో హోంమంత్రిత్వశాఖ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని, మంత్రిత్వ శాఖ కార్యాలయాల వద్దకూడా అత్యాధునిక భద్రతా సామగ్రినిఏర్పాటు చేసినట్లు హోంశాఖ వెల్లడించింది.

# అమెరికాలో రోడ్డుప్రమాదం: ముగ్గురు భారతీయులు దుర్మరణం

**జార్జియా, మే 22:** అమెరికాలోప్రాణాలు కోల్పోతున్న భారతీయుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఉన్నత విద్యను అభ్యసించేందుకువెళ్లి రోడ్డుప్రమాదాలు, హత్యలకు గరై ప్రాణాలు విడుస్తున్నారు. తాజాగా జార్జియా రాష్ట్రంలోని అల్ఫారెట్టాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు భారతీయ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరందరూ 18ఏళ్లవయసు వారే కావడం విషాదం. మృతుల్లో ఇద్దరు యువతులు ఉన్నారు. ఈనెల 14న జరిగిన ఈఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారించారు. మృతులను అల్ఫారెట్టా హైస్కూల్, జార్జియా యూనివర్సిటీకి చెందిన ఆర్యన్‌జోషి, శ్రియ అవసరాల, అన్వి శర్మలుగా గుర్తించారు. వీరిలో శ్రీయ అవసరాల తెలుగమ్మాయి. రిత్విక్ సోమేపల్లి, మహ్మద్ లియాకత్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలోకారును డ్రైవ్‌చేసింది లియాకత్ అని పోలీసులు తెలిపారు.



అతివేగం కారణంగా కారుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం బోల్తాపడినట్లుచెప్పారు. ఆర్యన్‌జోషి, శ్రియ అవసరాల అక్కడికక్కడే మృతిచెందగా అన్విశర్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు.

# ఘనంగా స్వాతి హోమం



వేదమంత్రాలతో పులకించిన సింహగిరి -పరవశించిన భక్తజనం

8లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం



రానున్న రెండురోజుల్లో వర్షాలు పడే అవకాశం -ఉత్తర తమిళనాడు -దక్షిణకోస్తా తీరాలకు అల్పపీడనం ఐఎండి సూచనలు

8లో



### కౌంటింగ్ ఏర్పాట్లు

# పక్కాగా ఉండాలి..



ఎటువంటి పొరపాట్లు జరగకుండా రిటర్నింగ్ అధికారులు బాధ్యత వహించాలి : జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ

8లో

### వార్త ప్రభావం

### భూ మాయాజాలం కథనానికి స్పందన

# కదిలిన రెవెన్యూ యంత్రాంగం



- తిమ్మాపురం కొండ ఆక్రమణపై చర్యలు
- ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు
- సొసైటీ పేరిట జరిపిన అక్రమ నిర్మాణాలపై విచారణ

10లో

### జోన్-2 కార్యాలయ

# పునఃనిర్మాణ పనులు వేగవంతం చేయండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



8లో

# కూటమిదే విజయం : గంటా

గంటాను కలిసిన పొలిట్ బ్యూరో సభ్యుడు చంద్రమోహన్‌రెడ్డి, రఘురామకృష్ణరాజులు



8లో

# నెరెడ్కో రాష్ట్ర అధ్యక్షునిగా చక్రధర్





8లో

# విశాఖలో బయో డైవర్సిటీ ముందడుగు

వాతావరణ మార్పులు, కాలుష్యం వ్యాధులపై అవగాహన సదస్సు -హాజరైన ఏయూ వీసీ ప్రసాదరెడ్డి, బోర్డు సభ్యులు



8లో

# పవన్‌కళ్యాణ్ నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేస్తారు..





- రాష్ట్ర దేశ ప్రయోజనాల కోసం, ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థం సేవలు
- జనసేన పార్టీ ఉన్నత స్థితినే ఎన్నడూ కోరుకుంటారు
- అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామినాయుడు

8లో

# కలంపై దాడి

తలుపులు వేసి వార్త రిపోర్టర్‌పై దౌర్జన్యం -రెవెన్యూ కార్యాలయాలపై వార్త ఎఫెక్ట్ -బరి తెగించిన మునగపాక రెవెన్యూ అధికారులు

8లో

# సమిష్టి కృషి భాగస్వామ్యంతోనే జీవ వైవిధ్య పరిరక్షణ



- జీవ వైవిధ్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి
- విశాఖ వేదికగా అట్టహాసంగా జాతయస్థాయి జీవ వైవిధ్య దినోత్సవ వేడుకలు
- భాగస్వామ్యమైన జాతీయ రాష్ట్ర స్థాయి అధికార, ప్రముఖులు, అవార్డు గ్రహీతలు

8లో

### నూతన క్రిమినల్ చట్టాలపై

# అవగాహన పెంచుకోవాలి

రిటైర్డ్ ఐజీ దామోదర్





10లో

### స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు

# 23న మిగిలిన 50 శాతం జీతాలు

యాజమాన్యంతో ముగిసిన కార్మిక నేతల చర్చలు



10లో

# స్ట్రాంగ్ రూమ్‌ల నిరంతర పర్యవేక్షణ



10లో

### పర్యాటకులను ఆకట్టుకుంటున్న

# చాపరాయి అందాలు



10లో

**జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బోగి లింక్ కట్** పరిష్కరించిన రైల్వే అధికారులు 9లో

**కోర్టులో దొంగ హల్చల్** బ్లేడుతో గొంతు కోసుకునే యత్నం 10లో

# కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి..

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

జిల్లాలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో వచ్చేనెల 4వ తేదీన నిర్వహించేబోయే ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు విషయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం మందిరంలో రిటర్నింగ్ అధికారులుఅసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. కౌంటింగ్ ఏర్పాట్లుపై అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి కౌంటింగ్ ఏర్పాట్లకు చేపడుతున్న చర్యలు గురించి వివరంగా తెలియజేయడం ద్వారా వారిలో ఉండే ఆపోహలు తొలగించాలని అన్నారు. కౌంటింగ్ సెంటర్ల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు బరికేడ్ల ఏర్పాటు కౌంటింగ్ హాలులో టేబుళ్ల ఏర్పాటు రాజకీయ పార్టీల ఏజెంట్లకు ఐడంటిటీ కార్డుల మంజూరు గురించి రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 31వ తేదీ సాయంత్ర కల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ ఏర్పాటు సెల్ ఫోన్ బద్రపరచు సెంటర్ వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు కౌంటింగ్ విధుల కొరకు సిబ్బంది మొదటి విడత రాండమైజేషన్ ఈనెల 25న నిర్వహించడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా రెండవ విడత రాండమైజేషన్ జూన్ 2న నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఈనెల 27వ తేదీన ట్రైనింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సమయానికి ఒక నిమిషం ముందు వరకు వచ్చే పోస్టల్ బ్యాలెట్ సమాచారం పొందడం హోమ్ ఓటింగ్ తదితర వివరాలపై అదికారులకు సూచనలు జారీ చేశారు. ఈసమావేశంలో జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, బివిఎంసీ ఎడిసి కెఎస్ విశ్వనాధన్ జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ రెవిన్యూ డివిజినల్ అధికారులు హుస్సేన్ సాహెబ్ కె భాస్కరరెడ్డి రిటర్నింగ్ అధికారులు అసిసెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

ఐఎండి సూచనల ప్రకారం ఉత్తర తమిళనాడు దక్షిణ కోస్తా తీరాలకు ఆనుకుని నైరుతి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాధ్ వెల్లడించారు. ఇది ఈశాన్య దిశగా కదులుతూ ఎల్లుండి ఉదయానికి మధ్య బంగాళాఖాతంలో వాయిగుండంగా కేంద్రీకృతమయ్యే అవకాశం ఉందన్నారు. ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. రేపు పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు, ఏలూరు కృష్ణ, ఎన్టీఆర్, అన్న మయ్య చిత్తూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఎల్లుండి పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామరాజు, ఏలూరు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం విజయనగరం విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి గుంటూరు, బాపట్ల పల్నాడు, ప్రకాశం నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం శ్రీ సత్యసాయి వైయస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు తిరుపతి, జిల్లాలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుసై అవకాశం ఉందన్నారు. ఉరుములతోఒ కూడిన వర్షం పడేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొల్లాల్లో పనిచేసే రైతులు వ్యవసాయ కూలీలు పశు, గొర్రెల కాపురులు చెట్ల క్రింద బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. గురువారం శ్రీకాకుళం 9, విజయనగరం 5, పార్వతీపురం 11, అల్లూరి సీతరామరాజు కూనవరం మండలంలో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. అల్లూరిసీతారామరాజు జిల్లా చింతూరులో 40.6సి నంద్యాల జిల్లా కొత్తపల్లెలో 40.3సి ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు నెల్లూరు జిల్లా రాపూరులో 40.2సి విజయనగరం శృంగవరపుకోటలో 39.9సి శ్రీకాకుళం జిల్లా గంగువారిసగడాం, వైఎస్సాఆర్ జిల్లా ఎర్రగుంట్ల ఖాజీపేటలో 39.8సి అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు.

# ఘనంగా స్వాతి హోమం

సింహాచల, మే 21, ప్రభాతవార్త



సింహాద్రి శ్రీవరాహలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు సంప్రదాయరీతిలో కొన సాగాయి. ఒక వైపు సర్వాభరణాలతో గోవిందరాజుస్వామి, మరోవైపు శ్రీసుదర్శన్ చక్రపురుమాల్‌ను వేదమం త్రాలో మృదు మధుర మంగళ వాయి ద్యాలు నడుమ శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు అధిక సంఖ్యలో భక్తులు పూర్ణాముతిలో పాల్గొన్నారు. పంచసూక్త పఠనంతో హోమం నిర్వహించి ఉత్సవమూర్తులను, ప్రతిష్ట అలంకారమూర్తులను అభిషేకించారు. తులసీ దళాలతో సహస్ర నామార్చనలు జరిపారు. సీతారామచార్యులు అర్చకస్వామి అమ్మవార్లను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది నిత్యకల్యాణ మండపంలో విశేష హోమాలు, పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు స్వామివారి స్వర్ణపుష్పాఅర్చన చేయించుకుని, స్వర్ణకవచధారణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని తరించారు. అనంతరం నృసింహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు యఙ్ఞ ప్రసాదం అందజేశారు. భక్తులకు యఙ్ఞప్రసాదం అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదిం చారు. యఙ్ఞం మహాపూర్ణహుతి ఆలయ అనువంశిక దర్మకర్త చైర్మన్ శ్రీపూసపాటి అశోక్‌గజపతిరాజు దంపతలు పాల్గొని పూజలు జరిపారు. ఆలయ ఉద్యోగులు అర్చక పరివారం, వేదపండితులు అధ్యాపకులు ఆయా కార్యక్రమంలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

# కూటమిదే విజయం..

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్ధి గంటా శ్రీనివాసరావు ను మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎపీ, ఉండి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్ధి రఘురామకృష్ణరాజులు బుధవారం ఎంవిపి కాలనీలోని గంటా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జూన్ 4న ఫలితాలు చూసి అందరూ షాక్ అవుతారన్న జగన్మోహన్‌రెడ్డి మాటలు నిజమవుతాయి అయితే కూటమికి అనుకూలంగా రాబోతున్న ఈ ఫలితాలు జగన్‌ను ఖచ్చితంగా షాక్ కు గురి చేస్తాయి. పోలింగ్ సరళి పరిశీలిస్తే అంతా ఏకపక్షంగా జరిగినట్లు తెలిసిపోతోంది హైదరాబాద్ బెంగళూరు, నుంచి ఓటర్ల తాకిడి సంక్రాంతి రాకపోకలను తలపించింది. జాతీయ రాష్ట్ర స్థాయి సర్వే సంస్థల ఫలితాలన్నీ ఏకపక్షంగానే వస్తున్నాయి. మాచర్ల పోలింగ్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పిన్నెల్లి ఈవీఎంను పగలగొట్టడం పోలింగ్ అనంతరం తాడిపత్రి, పల్నాడు తదితర ప్రాంతాల్లో సాగిస్తున్న దాడులు వైసీపీ నేతల్లో నెలకొన్న తీవ్ర నిరాశ నిస్పృహాలకు నిదర్శనం అని అన్నారు. కూటమి అభ్యర్థులు ఓటు వేయడానికి వెళ్లినప్పుడు పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు వేయమని క్యూలైన్‌తో సంబందం లేకుండా వెళ్లడానికి అవకాశమిచ్చారు అదే వైసీపీ అభ్యర్ధులను క్యూలో రావాలని అడ్డుకున్నారు. తెనాలిలో సామాన్య ఓటరు ఎమ్మెల్యే చెంప చెళ్లుమనిపించారు. ఓటమి అంచుల్లో ఉన్నప్పటికీ జూన్ 9న విశాఖలో ప్రమాణ స్వీకారం స్టేడియం స్టార్ హోటల్‌రూమ్ లు బుక్ చేశామంటూ ఎంపీ వైవి సుబ్బారెడ్డి మంత్రి బొత్స సత్తిబాబు చేసిన స్టేట్మెంట్ చూసి జనం నవ్వుకుంటున్నారు. జూన్ 9న ఆంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యేలుగా ఇక్కడున్న నేను, సోమిరెడ్డి చంద్రమెహన్‌రెడ్డి, రఘురామకృష్ణరాజు విష్ణుకుమార్‌రాజు అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయం అని అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఎన్నికల్లో గెలుస్తున్నా మని ఐ ప్యాక్ వాళ్లు సీఎంకు చెప్పాలి. విచిత్రంగా ఆ విషయం ఆ విషయం సీఎంకు ఐ ప్యాక్ వాళ్లకు చెప్పడం వెటకారంగా అనిపిస్తోంది. సినిమాల్లో విలన్ అరాచకాలకు క్లైమాక్స్‌లో శుభం కార్డు పడుతుంది. జగన్మోహన్‌రెడ్డి రాజకీయ జీవితానికి కూడా ఈ ఎన్నికలతో శుభంకార్డు పడబోతోంద న్నారు. వ్యవసాయ నీటి పారుదల వంటి మంత్రిత్వ శాఖాలన్నీ కుప్పకూటిపోయాయి. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి లా కల్తీ మద్యం, నకిలీ పత్రాలు అక్రమ మైనింగ్ వనరుల దోపిడి వంటి అనైతిక పనులకు నేను దూరం అన్నారు. అనంతరం రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ ఈ ఎన్నికల తర్వాత రాజకీయ చిత్రపటంలో నుంచి జగన్మోహన్‌రెడ్డి కనుమరుగుకాబోతున్నారు. విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ రాష్ట్రంలో హింస చెలరేగేట్టు జగన్మోహన్‌రెడ్డి ప్లాన్ చేస్తారు అని ఎద్దేవా చేశారు. జూన్ 4తర్వాత లండన్‌లో జిమ్ చేస్తుంటే కాలు బెణుకుతుంది ఆంధ్రకు రాకుండా బెంగళూరు లేదా మళ్లీ విదేశాలకు వెళ్లిపోయే ఛాన్స్ ఉందన్నారు. ఎన్నికల్లో ఎత్తి పోయామని ఆర్రెడీ వైవి సుబ్బారెడ్డి తన చుట్టూ ఉన్న వళ్లకి చెప్పేశాడు. జగన్ బాధతట్టుకోలేక మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని చెబుతున్నారు. ఎలాగో స్టేడియం తన చుట్టూ ఉన్న వాళ్లకి చెప్పేశాడు. జగన్ బాధ తట్టుకోలేక మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని చెబుతున్నారు. నేను గెలిచాక చట్టబద్ధంగా జగన్మోహన్‌రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ గ్యారంటీగా ఉంటుంది. సీఎం జగన్ అధికారులను బ్రమల్లో ఉంచి బిల్లులు విడుదల చేయించు కోవడానికే 151కంటే ఎక్కువ సీట్లతో అధికారంలోకి వస్తున్నామని పదే పదే చెప్పు కుంటున్నారు. ఈ 15రోజుల్లో అందిన కాడికి దోచుకుంటున్నారు. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని పక్కన పెడితేనే కౌంటింగ్ సజావుగా జరుగుతుంది తక్షణమే చీఫ్ సెక్రటరీని మార్చాలన్నది మా డిమాండ్ అన్నారు. ఉద్యో గులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చరిత్ర లేదున్నారు. పారి శ్రామికవేత్తలుగా లబ్దిదా రులుగా వేషాలు వేసే ప్రతినిధులున్న ఐ ప్యాక్ టీమ్ ఒక డ్రామా కంపెనీ అని అన్నారు. ఈకార్యక్రమంలో నార్త్ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు భీమిలి టీడీపీ ఇంచార్జి కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

# కొణిదెల పవన్‌కళ్యాణ్ నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేస్తారు..

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేస్తారని, రాష్ట్ర ప్రజల శేయస్సు కోసం నిర్వార్ధంగా సేవలు చేస్తున్న పవన్‌కళ్యాణ్ అని అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామినాయుడు వెల్లడించారు. చిరంజీవి అభిమానులుగా అఖిల భారత చిరంజీవి యువతగా జనసేన పార్టీ ఉన్నత స్దితినే ఎన్నడూ కోరుకుంటాం ప్రజల కోసం మీరు పడే కష్టంలో మేము సైతం సైనికులం అంటారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కు మీ బాటలోనే పయనిస్తాం ఏపీలో ఎన్నికల సందర్భంగా పిఠాపురంలో మావంతుగా మేము చేసిన కృషిని గుర్తించి అభినందించిన మీ మంచితనానికి నిదర్శనం అని అన్నారు. ఈప్రయత్నంలో మాకు సహకరించిన నాగబాబుకి జనసేన పార్టీ నాయకులకు రాష్ట్ర చిరంజీవి యువత నాయకులకు మోగా అభిమానులు జనసైనికులు అందరికి ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు కూడా జనసేన పార్టీ అభివృద్ధికి పవన్‌కళ్యాణ్ లక్ష్యసాధనకు నిరంతర సైనికులుగా ఉంటామని మాట ఇచ్చారు.

# జోన్-2 కార్యాలయ..

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

జివిఎంసీ జోన్-2 కార్యాలయం పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జివిఎంసీ పరిధిలోని మధురవాడ జోన్ 2 కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యాలయం పున ర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ జోన్ 2 కార్యాలయంలోని అన్ని విభా గాలను పరిశీలించి కార్యాలయం అంతా ఆకర్షణీయమైన అకృతలతో నిర్మాణం చేపట్టి ఆధునీకరణ మైన ఫర్నిఛర్ విద్యుత్ కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు కార్యాలయం పక్కన ఉన్న సౌకర్య కేంద్రం ను పరిశీలించి నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఐటి సెజ్ వద్ద ఆదిత్య అపార్టుమెంట్ సీమపంలో నూతనంగా నిర్మిస్తున్న ఉన్న ఐటి సెజ్ పార్కును సందర్శించి పార్కులోని పనులను అలాగే సమీపంలో ఉన్న టెన్నిస్ కోర్టు పార్కు పనులను త్వరతగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజు కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజ్‌లను ఆదేశించారు ఐటి సెజ్ రోడ్లపై ఉన్న అనధికార బడ్డీలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడిహెచ్ సురేష్ ఏఎంహెచ్ఓ కిషోర్ ఉపకార్యనిర్వాహక ఇంజినీర్ వంశీ సహాయక ఇంజినీర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరెడ్కో రాష్ట్ర అధ్యక్షునిగా చక్రధర్

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ (నేరెడ్కో) రాష్ట్ర అధ్యక్షులుగా విశాఖకు చెందిన గద్దె చక్రధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడ క్లబ్‌లో నేరెడ్కో సభ్యుల సమక్షంలో 2024-26రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేరెడ్కో రాష్ట్ర అధ్యక్షునిగా గద్దె చక్రధర్ చైర్మన్‌గా జి.హరిబాబు జనరల్ సెక్రటరీగా ఎం.సీతారామయ్య కోశాధికారిగా చావా రమేష్ ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని నూతన అధ్యక్షులు చక్రధర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలోని నేరెడ్కో సభ్యులు వినియోగదారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమన్వయంతో పరిష్కరిస్తానని నేరెడ్కో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# విశాఖలో బయో డైవర్శిటీ ముందడుగు



విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

వాతావరణం మార్పులు కాలుష్యం వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ఏపీ బయో డైవరి స్టీ బోర్డు కీలక అడుగు వేసింది విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న ఏయూ కన్వెన్షన్ హాల్‌లో బయోడైవర్శిటీ చేపట్టనున్న పలు కార్యక్రమాల్ని వివరించే కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేసింది తినే ఆహారం కూడా కలుషితమైపోతున్న నేపథ్యంలో అందరిలోనూ అవాగాహన కల్పించేదుకు ప్రయత్నం చేస్తున్నామని ముఖ్య అతిధిగా విచ్చేసిన వీసీఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బయో డైవర్శిటి బోర్డు సభ్యులతో పాటు జైళ్ల శాఖ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సమిష్టికృషి భాగస్వామ్యంతోనే జీవవైవిద్య పరిరక్షణ


విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజల సమిష్టి కృషి, భాగస్వామ్యంతోనే జీవవైవిద్య పరిరక్షణ సాధ్యమవుతుందని, తద్వారా 2030 నాటికి అన్ని రంగాలకు సుస్థిరమైన పర్యావరణాభివృద్ధి ఫలాలు అందుతాయని ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ బయో డైవర్సిటీ బోర్డు తీవ్ర కృషి చేసు ందని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రిన్సిపల్ ఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చిరంజీవి చౌదరి (ఐఎఫ్ఎస్) పేర్కొన్నారు. సుస్థిర పద్దతిలో ప్రయోజనాలు అందించేందుకు జీవవైవిద్య పరిరక్షణ లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాయుత చర్యలతో ముందు కొళుతోందని ఉద్ఘాటించారు. జీవ వైవిద్య పరిరక్షణ, 2, జీవ వనరుల స్థిరమైన వినియోగం, 3.అన్ని వాటాదారుల మధ్య జీవ వనరుల న్యాయమైన, సమానమైన భాగస్వామ్యం అనే మూడు ప్రధాన లక్ష్యాల ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిద్య బోర్డు నిర్దేశించుకుందన్నారు. అంతర్జాతీయ జీవవైద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయు కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన జాతీయస్థాయి జీవ వైవిద్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిద్య బోర్డు అన్ని స్థానిక సంస్థల స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీల (బిఎంసి)లు ద్వారా వివిధ కార్యక్రమాలను అమలుచేస్తుందనితెలిపారు. జాతీయస్థాయిలో జాతీయ బయోడైవర్సిటీ అధారిటి (ఎన్‌బి ఎ), రాష్ట్రస్థాయిలో ఎపిరాష్ట్ర జీవవైవిద్యబోర్డు, స్థానిక స్థాయిలో బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీ లు (బిఎంసి)లు పనిచేస్తున్నాయని వివరించారు. జీవవైవిద్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తు న్నామన్నా రు. 'ప్రణాళికలో భాగస్వామ్యం అవ్వండి' అనే అంశం ఆధారంగా ఈ ఏడాది రెండురోజుల జాతీయస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుర్తుచేసారు. వేగవంతంగా చోటుచేసుకుంటున్న వాతా వరణ మార్పులు ఇతర పరిస్థితుల ప్రభావం జీవ వైవిద్యంపై ఉందని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రణాళి కాయుత చర్యలకు రంగం సిద్ధం చేసామని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు సుస్థిర ప్రయోజనాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి వెల్లడించారు. సంప్రదాయ జ్ఞానం..ఆధునికతకు అనుసంధానం కావాల్సిన ఆవశ్యకత ఉందని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అన్నారు. కేరళ రాష్ట్రంలో ఖానీ గిరిజన తెగ ప్రజలు అందించిన సంప్రదాయ జ్ఞానం ఆధునికతను సతరించుకుని క్రీడారంగంలో ఎంతో మందికి ఉపయోగపడుతోందని ఈ సందర్భంగా గుర్తుచేసారు. జీవ వైవిద్యం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ద్వారా ఆహారభద్రత కళ సాకారమ వుతుందని పేర్కొన్నారు.

## 50ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎయులో బయో డైవర్సిటీ పార్కు : ఎయు విసి

రాబోయే 50 ఏళ్ళలో సమాజంలోని అన్ని రంగాల వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎయు ప్రధానకేంద్రంగాబయో డైవర్సిటి పార్కును నెలకొల్పుతున్నామని ఆ దిశగా ఇప్పటికే పలు చర్యలు చేపట్టామని ఎయు విసి ఇవిజిడి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బోటనీ, జువాలజీ, మెరైన్ లివింగ్ డిపార్ట్మెంట్ల సహకారంతో ఎయు పరిసరాల్లో పచ్చదనానికి, పర్యావరణ పరిరక్షణకు అనేక చర్యలు చేపట్టామన్నారు. 15 నుంచి 80ఏళ్ళ వయసు కలిగిన 27,800 రకాల వృక్షజాతులు ఏయులో ఉన్నాయని వెల్లడించారు. జీవ వైవిధ్య పరరక్షణకు సంబందించిన అన్ని రకాల కార్యకలాపాలు చేపడుతున్నామని దాని ఫలితంగానే దేశంలో గుర్తింపు పొందిన రెండు గ్రీన్ యూనివర్శిటీల్లో ఎయు ఒకటిగా నిలిచిందన్నారు. ఎపి స్టేట్ బయోడైవర్శి బోర్డు మెంబర్ సెక్రటరీ బివిఎ కీష్ణమూర్తి విశాఖపట్నం జిల్లాఛీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు ఎస్.శ్రీకాంత్‌రెడ్డి, జాతీయ బయోడైవర్సిటీ అధారిటీ ప్రతినిధి ప్రొ.హంచినల్ రాయప్పరామప్ప, వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ విసి టి.జానకీరామ్ కార్యక్రమంలో భాగంగా ప్రసంగించారు. జీవ వైవిధ్య పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. మానవ ప్రేరేపిత నష్టాలను నివారించి సుస్థిర ప్రయోజ నాలను అందుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అక్కడ వివిధ భాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శించారు. వేడుకల్లో భాగంగా వివిధ రకాల పుస్తకాలను, బ్రోచర్లను అతిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వారికి అవా ర్డులు, ధృవీకరణ పత్రాలు అందచేసారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వివిధ పాఠశాల విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసారు. ఈకార్యక్రమంలో డీఎఫ్‌వో అనంత్ శంకర్ జవ్యూక్యురేటర్ నందినీ సలారియా రాజమండ్రి సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ రాహుల్ ఉత్తరాంధ్ర జిల్లాల ఫారెస్ట్ డిపార్ట్మెంటు అధికారులు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి




మునగపాక మే 22, ప్రభాతవార్త

వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మునగపాక శాఖా గ్రంథాలయాధికారి ఎల్వీ రమణ కోరారు. గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులకు నీతి కథలు చెప్పి పుస్తకాలు చదివిస్తున్నామన్నారు. జూన్ 7న సమ్మర్ క్యాంపు ముగింపు ఉత్సవంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి.గణేష్ ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు విద్యార్థులు గ్రంథాలయాలు ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు.

# గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

గొలుగొండ, మే 22, ప్రభాతవార్త



గొలుగొండ శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్‌పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు రెడ్డి మాట్లాడుతూ సైన్స్ విషయంలో అందరూ జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా చదువులో సూత్రాలు పాటించాలని కోరుతూ గ్రంథాలయానికి ప్రతిరోజు వచ్చే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# కలంపై దాడి

అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త

వాస్తవాలను రాస్తుంటే రెవెన్యూ అధికారులు తట్టుకోలేక పోతున్నారు. పత్రికలో వార్త ప్రచురితమైతే సదరు కథనంలో అవాస్తవాలు ఉంటే ఖండన ఇవ్వాలి. లేదా కోర్టు ను ఆశ్రయించడమో లేక ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు ఫిర్యాదు చేయడమో చేయాలి. కాని రెవెన్యూ అధికారులు మాత్రం పైవన్నీ పాటించకుండా దౌర్జన్యాన్ని ఎంచుకోవడం వారి బరి తెగింపు కు నిదర్శనం. పత్రికలో ప్రచురితమైన కథనానికి ఖండన ఇస్తామని కార్యాలయానికి పిలిపించుకుని ఏకంగా దాడి చేయడం విశేషం. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 22న వార్త దినపత్రికలో "రెవెన్యూ కార్యాలయాలు ఇలా తగలడ్డాయి" శీర్షికన కథనం ప్రచురితమైంది. ఎన్నికలు, కౌంటింగ్ సందర్భంగా సుమారు నెలరోజులు గా రెవెన్యూ కార్యాలయాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఎన్నికలు, కౌంటింగ్ జరిగినా ఎపుడూ ఈ విధంగా లేదని, రెవెన్యూ అధికారులకు ఫోన్‌లు చేసిన స్పందించడంలేదని ప్రచురించడం జరిగింది. ఈ వార్తకు వాస్తవానికి ఆర్డీవో కార్యాలయ అధికారులు స్పందించి ఖండన ఇవ్వాల్సి ఉండగా, మునగపాక రెవెన్యూ అధికారులు స్పందించడం విశేషం. మా సార్ మీరు రాసిన వార్తకు ఖండన ఇస్తారు రమ్మని మునగపాక వీఆర్వో హిమబిందు పలుమార్లు ఫోన్ చేయడంతో వార్త స్టాప్ రిపోర్టర్ వెంకటేష్ మునగపాక కార్యాలయంకు వెళ్లడం జరిగింది. ఎందుకు సార్ పిలిపించారని తహశీల్దార్‌ను ప్రశ్నించగా తలుపులు మూయండి అని డిప్యూటీ తహశీల్దార్ వినయ్ సిబ్బంది ని ఆదేశించారు. చేతిలో కలం ఉంది కదా ఇష్టం వచ్చినట్టు రాసేస్తారా.... నీమీద ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం... సమాధానం చెప్పే వరకూ కదలనివ్వం అంటూ దుర్భాషలు ఆడారు. వార్తా కథనంలో తప్పులు ఉంటే ఖండన ఇవ్వాలి కాని ఇలా దౌర్జన్యం చేయడం తగదని చెబుతున్నా వినకుండా వీడియో ఎందుకు తీస్తున్నావంటూ తహశీల్దార్ పాపారావు మీదపడి చొక్కా పట్టుకుని సెల్ ఫోన్ లాక్కుని దౌర్జన్యం చేశారు. వాస్తవానికి మునగపాక రెవెన్యూ కార్యాలయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ఇవి ఎక్కడ బయటకు వస్తాయోనని రిపోర్టర్ పై బెదిరింపులు, దాడులకు తెగపడుతున్నారన్నది వాస్తవం. ఇప్పటికే లోకాయుక్త కోర్టులో వీరిపై పలు కేసులు ఉన్నాయి. లోకాయుక్త ను తప్పుదోవ పట్టించేలా నివేదికలు కూడా సమర్పించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో పత్రికలలో కథనాలు రాకుండా చేయాలన్నది ఈ రెవెన్యూ అధికారుల అతి తెలివి. కాగా జర్నలిస్టు పై దాడి ఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## డీఆర్వోతో విచారణ జరిపిస్తా....

అనకాపల్లి జర్నలిస్టులు బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టిని కలిసి దాడి గురించి ఫిర్యాదు చేసారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన పరిశీలించారు. జరిగిన ఘటనపై డీఆర్వోతో విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు.

# 96 వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు

అనకాపల్లి, మే 22, ప్రభాతవార్త



ఎస్పీ కే.వీ.మురళీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు బుధవారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి 96 వాహనాలను సీజ్ చేశారు. పరవాడ సబ్ డివిజన్, రాంబిల్లి ఇన్స్ పెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎస్సై ముకుంద రావు, స్పెషల్ పార్టీ, స్టేషన్ సిబ్బందితో రాంబిల్లి మండలం, గోవిందపాలెం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోను మొత్తం 21 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే అనకాపల్లి సబ్ డివిజన్, కొత్తకోట సిఐ అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఎస్సై లక్ష్మణరావు సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో రావికమతం మండలం, కొత్త కోట గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 72 ద్విచక్ర వాహ నాలు, 2 ఆటోలను, 1 కారును మొత్తం 75 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అనుమానస్పద ప్రాంతాల్లో ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనరాదని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి, పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గీత దాటితే చర్యలు తప్పవు : నర్సీపట్నం డిఎస్పీ మోహన్

ఎస్.రాయవరం, మే 22, ప్రభాతవార్త



జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల అయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 6వరకు 144 సెక్షన్ అమలులో ఉన్నదని కాబట్టి గ్రామస్తులు అందరూ జాగ్రత్తగా వ్యవహరిం చాలని నర్సీపట్నం డిఎస్పీ మోహన్ అన్నారు. బుధవారం మండలం లోని రేవుపోలవరం, దార్లపూడి గ్రామాల్లో పర్యటిం చిన ఆయన మాట్లాడుతు ఫలితాలు విలువడ్డాక సమావేశాలు నిర్వహించకూడదని, సంబరాలు చేసుకునే నెపంతో గ్రామాల్లో గొడవలు సృష్టించాలని చూస్తే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసి తీరుతామని, ఎటువంటి సంబరాలు చేయకుండా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున గ్రామస్తులు గమనించాలని, నియమాలు ఉల్లంఘించి, గీత దాటితే కఠిన పరిస్థితులను ఎదుర్కో వాల్సి ఉంటుందని కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆర్డీవో కార్యాలయానికి శౌచాలయాల వితరణ

నర్సీపట్నం మే 22, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయానికి ఆర్డీవో జయరాం అభ్యర్థుల మేరకు కార్యాలయ సందర్శకుల ప్రయోజనార్థం లయన్స్ క్లబ్ తరపున డాక్టర్ అధికార గోపాలరావు, నవ్య, లయన్స్ క్లబ్ తరపున వెలగా నారాయణరావు శౌచాలయాలు నిర్మించారు. ఈ మేరకు బుధవారం ఆర్డీవో జయరాంకు వీటికి సంబంధించి తాళాలను అందజేశారు.

# సమ్మర్ క్యాంపులో ప్రత్యేక కార్యక్రమాలు

నర్సీపట్నం, మే 22, ప్రభాతవార్త



చర్సీపట్నం శాఖా గ్రంధాలయం గ్రంథాలయాధికారిణి పి.దమయంతి ఆధ్వర్యంలో బుధవారం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఇందులో నాన్న నా హీరో అన్న విషయాన్నీ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్ కథ రూపంలో వివరించారు. రాజారామ్మోహ‌న్ రోయ్ జయంతి సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిమూర్తులురెడ్డి, గ్రూపు-2 కి ప్రీపేర్ అవుతున్న యువతీ యువకులు రామ్ మోహన్ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులురెడ్డి మాట్లాడుతూ రామ్ మోహన్ రాయ్ పోరాడిన సంఘ దూరాచారములు, సంఘ సంస్కరణములు, బాల్యవివాహాలు, సతీసహాగమానంల గురించి విపులంగా వివరించారు. రీసోర్స్ పర్సన్ ఝాన్సీ తెలుగు నెలలను వరుస క్రమంలో ఎలా జ్ఞాపకం ఉంచుకోవాలో కథ రూపంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు రవికుమార్ డ్రాయింగ్ లో మెళుకువలు నేర్పించారు.

# గద్దపేటలో ఘనంగా శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి పండుగ తోలేళ్లు ఉత్సవం



భీమునిపట్నం, మే 22, ప్రభాతవార్త

కోరాడ పంచాయితీ గద్దపేట గ్రామంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మ వారి పండుగ తోలేల్లు ఉత్సవంలో భాగంగా గ్రామమంతా ఘటాలు ఊరేగింపు చేశారు ఈ ఘటాలకు గ్రామంలో ప్రతి ఇంటి వద్ద పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. మహిళల కోలాటాలతో చిడతలతో ఘటాలను ఊరేగింపుగా గ్రామమంతయు తిప్పి అమ్మవారి సన్నిధికి తీసుకువచ్చారు. పండుగలో భాగంగా అమ్మవారి గుడిని ప్రత్యేక విద్యుత్ దీపాల తో అలంకరించి దేదీప్యమానంగా కాంతులతో వెదజల్లేటట్టు చేశారు. అమ్మవారి ఘటాలు ఊరేగింపులో బాణాసంచా మెరమెట్ల గోలిపేటటూ కాల్చారు భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి పోటెత్తారు.

# చిటిక వ్యాధి టీకా చింతూరు మండలంలో ప్రారంభం

చింతూరు (మోతుగూడెం), మే 22, ప్రభాతవార్త



మేకలు, గొర్రెలకు వర్షంలో వచ్చే సీజనల్ చిటుక వ్యాధి నివారణ ముందస్తు చర్యలు భాగంగా మే 15వ తేదీ నుండి చిటుక వ్యాధి వ్యాక్సిన్ చింతూరు మండలంలో ప్రారంభించనట్టు డాక్టర్ కే అన్వేష్ తెలిపారు. బుధవారం రోజు చింతూరు గ్రామపంచాయతీ పరిధిలో వేగితోటలోని మేకలకు, గొర్రెలకు చిటుక వ్యాధి టీకాను వేసినట్టు తెలిపారు. మండలంలో అన్ని గ్రామాలకు చిటుక వ్యాధి ముందస్తు నివారణ కోసం టీకా వేస్తున్నట్టు తెలిపారు. అలాగే గేదలకు వచ్చే గొంతు వాపు కూడా వ్యాక్సిన్ వేస్తున్నట్టు తెలిపారు. పశువులను పెంచే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.కే.అన్వేష్‌తోపాటు జేఏవో మంగారావు, ఎల్.ఎస్.ఏ.రవి, వి.ఏ.జ్యోతి పాటు మండలంలోని 12 మంది పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యమాలకు నవ'ఆజ్యం'..రామరాజ్యం..!

### రాజకీయాలకు అతనో బ్రాండ్‌అంబాసిడర్ - ఎనిమిదోవర్ధంతిలో వక్తలు

కొయ్యూరు, మే22, ప్రభాతవార్త



తమ భూమికోసం, భుక్తికోసం, విముక్తికోసం గిరిజనులు చేపట్టిన ఉద్యమాలకు మాజీఎంపిపి, సిపిఐనేత దివంగత కామ్రేడ్ బదుగురామరాజ్యం కొత్త ఆజ్యంపోసారని, రామరాజ్యం రాకతో గిరిజన ఉద్యమాలు కొత్తఊపు అందుకున్నాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మాజీఎంపిపి, సిపిఐఉమ్మడి విశాఖజిల్లా సహాయకార్యదర్శి కామ్రేడ్ బదుగురామరాజ్యం ఎనిమిదోవర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం అతని సోదరులు ప్రస్తుత ఎంపిపి బదుగురమేష్, ఉపాధ్యాయుడు బదుగురామకృష్ణ, తదితర కుటుంబసభ్యులు అలాగే మండలసిపిఐనేతల సంయుక్తఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కించవానిపాలెంలోని రామరాజ్యం స్మాకఘాట్‌వద్ద పూలమాలలు ఉంచి ఘనంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన సంస్మరణసభలో పలువురు వక్తలుమాట్లా డుతూ -రాజకీయాల్లో నిలదొక్కుకోవాలంటే ఎవరి అండా అవసరంలేదని, ప్రజాసమస్యలపై నిత్యంస్పం దిస్తూ పోరాటాలుసాగించే గుణంఉంటేచాలని రామరాజ్యం నిరూపించారన్నారు. ఏజన్సీ రాజకీయాల్లో కా.రామరాజ్యం ఒకనూతన శకం తీసుకువచ్చారని, ఏజన్సీలో రామరాజ్యానికి ముందు, రామకాజ్యానికి తరువాత అన్నంతగా అతను రాజకీయాలకు ప్రభావితం చేసారన్నారు. వ్యక్తిగతంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా, సామాజిక సమస్యలపై అలుపెరగని పోరాటంచేసిన వ్యక్తి రామరాజ్యం మాత్రమేనని, అతనిని నేటి రాజకీయనేతలు స్ఫూర్తిగా తీసుకోవాలని కొనియాడారు. ఈ వర్ధంతిలో రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీలనేతలు పాల్గొన్నారు. అనకాపల్లిజిల్లా సిపిఐకార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, అల్లూరిజిల్లా కార్యదర్శి పొట్టికసత్యనారాయణ, జెడ్పీటిసి వారానూకరాజు, టిడిపిరాష్ట్రకార్యదర్శి కొట్టగుళ్లిసుబ్బారావు, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, మండలసిపిఐ కార్యదర్శి ఇరువాడదేముడు, మాజీ వైస్‌ఎంపిపి చినతాతీలు, టిడిపినేత బి.శివరామరాజు, వైసిపినేతలు నర్సిక్రిష్ణ, గోకిరిచిన్నారావు, సర్పంచులు పొట్టికశ్రీను, జంపారాజకుమారి, పాటిశేఖర్, వియ్యపునానాజి, పల్లిచిన్నబ్బాయి అలాగే ఉపాధ్యాయుడు చిట్టియ్య, కోటవురట్ల వైసిపినేత కొండలరావు, ఎలమంచిలి ఎఇఒ గంట్యాడదేవుడు, నర్సీపట్నం రైతువిభాగ వైసిపిఅధ్యక్షులు బైపిరెడ్డిసత్యనారాయణ, క్రిస్టియన్‌విభాగం మైఖేల్, దళితనాయకుడు పడవలచక్రవర్తి తదితర అభిమానులు, అన్నిపార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాడేరులో టిడిపి గెలుపు అనుమానమే..!

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ఆసక్తికరవ్యాఖ్య

కొయ్యూరు, మే22, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలకు సంభంధించిన ఈనెల13న జరిగిన పోలింగ్‌సరళినిబట్టి పాడేరులో టిడిపి గెలుపుపై తమకు పూర్తి ధీమాలేదని ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి కొట్టగుల్లిసుబ్బారావు ఆసక్తికరవ్యాఖ్యలు చేసారు. బుధవారం ఒకకార్యక్రమంలో పాల్గొనేందుకు మండలంలోని కించవానిపాలెం విచ్చేసిన ఆయన స్థానిక విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ-పాడేరు మండలకేంద్రంలో టిడిపికి అనుకూలంగా ఉన్నప్పటికీ, మండలలేతర గ్రామాల్లో వైసిపి గాలిఉందన్నారు. వైసిపి ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజల్లోనికి బాగా వెళ్లాయన్నారు. నియోజకవర్గంలోని సుమారు 170మంది స్థానికప్రజాప్రతినిధుల్లో సుమారు 120నుండి 130వరకు వైసిపికి చెందినవారేనని, వారిలో టిడిపికి కేవలం సుమారు 20మంది వరకుమాత్రమే ఉన్నారని, గ్రామాల్లో ఓటర్లు స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల్లో ఉండేఅవకాశాలు ఉన్నందున టిడిపి గెలుపుపై తాము ధీమా కోల్పోతున్నామన్నారు. అయితే ఇండిపెండెంట్ అభ్యర్ధి వంతలసుబ్బారావు వైసిపిఓటుబ్యాంకు చీల్చిఉంటారని తాము భావిస్తున్నందున టిడిపి, వైసిపిమధ్య పోటీ హోరాహోరీగా ఉంటుందని అనుకుంటున్నామన్నారు. ఈ సంధర్భంగా గూడెం,కొయ్యూరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాలకు సంభంధించి పోలింగ్‌సరళిని ఆయన అడిగితెలుసుకున్నారు. కాగా రాష్ట్రంలో ఖచ్చితంగా టిడిపి, బిజెపి, జనసేన కూటమి 100నుండి 110సీట్లతో అధికారంలోనికి వస్తుందని సుబ్బారావు ధీమావ్యక్తం చేసారు.

# ఎన్నికల విజయాలపై ర్యాలీలు వద్దు

### నిబంధనలను పాటించకపోతే చర్యలు : సి.ఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త



వచ్చే నాలుగో తేదీన వెలువడే సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై ర్యాలీలు, సంబరాలు చేయడానికి ఏవిధమైన అనుమతులు లేవని సిఐ సన్యాసినాయుడుఅన్నారు. బుధవారం చికలింత పంచాయితీ కొండలింగంపర్తి గ్రామంలో జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు అధ్యక్షతన పోలీసు జనమైత్రి కార్యక్రమంజరిగింది. ఈసందర్భంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదన్నారు. అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా వివాదాలకు తావులేకుండా పోలీసులకు సహకరించాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలల్లో నమోదు అయితే ఆకేసులు చాలాకాలం ప్రభావం చూపుతాయన్నారు. విజయోత్సవ సంబరాలు జరుపుకోవడానికి కోడ్ తొలగిన పిదప అనుమతులు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ గోవిందరాజులు, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, వైసిపి నాయకులు దూరిపల్లి రత్నరాజు, యువకులు, స్థానికులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కిషోరబాలికలు కోసం మానసిక మాసోత్సవ కార్యక్రమాలు

రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త



మానసిక మాసోత్సవాల్లో భాగంగా కిషోర బాలికలు నెలవారీ జరిగే ఋతుక్రమణలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం బుధవారం రాజవొమ్మంగి బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సిడిపిఓ ఎల్.దేవమణి అధ్యక్షతన జరిగింది. సిడిపిఓ ఎల్.దేవమణి మాట్లాడుతూ కిషోర బాలికల ఆరోగ్య జాగ్రత్తల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ చాలా ఉపయోగకరమని అన్నారు. ఈసందర్భంగా విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ అసోసియేట్ కోఫూరి అనూష మాట్లాడుతూ ఋతుక్రమణ సమయంలో కాటన్ వాడిన వాడాలన్నారు. ప్లాస్టిక్ వినియోగించరాదన్నారు. ఋతుక్రమణలో వినియోగించిన కాటన్ క్లాత్‌ను గోతిలో వేసి కప్పి వేయాలన్నారు. అన్ని రకాల ఆహారపదార్థాలను ఆహారంలో తీసుకోవాలని వివరించారు. ఋతుక్రమణలో మార్పు చాలా మంచిదని అనూష వెల్లడించారు. అనంతరం సిడిపిఓ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈనెల 21 తేదీ నుండి 28 తేదీ వరకూ మానసిక మాసోత్సవ కార్యక్రమాలు అన్ని పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ ఎల్.దేవమణి, కోఫూరి అనూష, సూపర్‌వైజర్ పుల్లి అరుణకుమారి, ఎఎన్ఎమ్ రత్నం, ఎఎన్ఎమ్ అంగన్‌వాడీ హెల్పర్ పి.ఎస్.వి.వి.ఎల్.భారతి, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# జెడ్డంగి పిహెచ్‌సిలో కంటిపరీక్షలకు పెరుగుతున్న రోగులు

రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త



జెడ్డంగి పిహెచ్‌సిలో కంటి పరీక్షలకు వస్తున్న రోగులు సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుంది. కంటి సమస్యతో వచ్చిన వారికి పరీక్షలను చేసి కళ్ళజోళ్ళుఅవసరమైతే రంపచోడవరం ఏరియా హాస్పటల్‌కు పంపిస్తున్నామని కంటి వైద్యనిపుణులు కర్రి అరవింద్‌పణికుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. కాటరాక్ట్, తలనొప్పి వంటి ప్రధాన రోగ సమస్యలతో ఎక్కువగా వస్తున్నారని అన్నారు. దృష్టిలోపం నివారణకు తీసుకోవాల్సిన ఆహార, ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు అరవింద్ పణికుమార్ వెల్లడించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న కంటిపరీక్షలను సంబంధిత సమస్యతో ఉన్నవారు వచ్చి వైద్యసేవలను పొందాలన్నారు.

# ఎ.వణకరాయిలో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త



ఎ.వణకరాయి గ్రామంలో పాఠశాల వద్ద బుధవారం జెడ్డంగి పిహెచ్‌సి డా.నాగార్జున ఆధ్వర్యంలో 104 వైద్యశిబిరం జరిగింది. 22 మంది రోగులకుడా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ ఆహార నియమాల్లో జాగ్రత్తలను పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. ఏవిధమైన అనారోగ్య సమస్యలు ఉన్నా అత్యంత దగ్గరలో ఉన్న జెడ్డంగి పిహెచ్‌సిలో వైద్యసేవలను పొందాలని వైద్యాధికారి సూచించారు. ఈకార్యక్రమంలో డా.నాగార్జున, యం.యల్.హెచ్.పి.కుమారి, ఎఎన్ఎమ్ మల్లేశ్వరి, 104 డిఇఒ. శ్రీనివాస్, ఫైలెట్ శివశంకరరాజు, ఆశవర్కరు ఉషారాణి పాల్గొని వైద్యసేవలను సహకార విధులను నిర్వహించారు. గురువారం కరుదేవపాలెంలో 104 వైద్యశిబిరం జరుగుతుందని డా.యామినిప్రియ తెలిపారు.

# జెడ్డంగిలో గంగాలమ్మ పండుగ

### గిరిజన ఆచారాలకు ప్రతీకలు గ్రామదేవతల పండుగలు

రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త



జెడ్డంగిలో గంగాలమ్మతల్లి పండుగ జరిగింది. పిహెచ్‌సి ప్రక్కనున్న ఎస్టీకాలనీకి చెందిన గిరిజనులు ఐక్యంగా గ్రామదేవతల పండుగలను గత మూడు రోజులుగా చేస్తున్నారు. తొలకరిసాగుకు ముందు గిరిజన ఆచార పద్ధతులతో గ్రామదేవతల పండుగలను చేస్తారు. పంటలు పుష్కలంగాపండి అందరూ ఆనందంగా ఉండాలని గ్రామదేవతల పండుగలను చేసి మొక్కులు తీర్చుకుని కోరుతారు. గ్రామంలో గల దుర్గాదేవి, దూబాలమ్మతల్లి, ఏడూళ్ళమ్మతల్లి ఆలయాల్లో పూజలను చేసారు. ప్రతీరోజూ కోలాటం, మహిళలు నందరాటతో పండుగలు జరిగాయి. బుధవారం ఏడూళ్ళమ్మతల్లి ఆలయం వరకూ వెళ్ళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలను పెట్టి దీప, దూప. నైవేద్యాలతో పూజలను చేసారు. మొక్కులను తీర్చుకున్నారు. మోడిద వెంకటేశ్వర్లు, దబ్బకోట కాసులమ్మ, తాటికొండ సత్యనారాయణ, గూడెం బంగార్రాజు,సాగిన వెంకటరమణ, సులోజు దేవుడు, పాతర రమణ, పొడుగు నూకరాజు, పొడుగు మల్లిఖార్జున, వంటిపల్లి పాపారావు, తాటికొండ రాజబాబు, తెడ్ల లక్ష్మయ్య, దబ్బకోట భానుమూర్తి, తాటికొండ శ్రీనివాస్, భారీ ఎత్తున గిరిజన యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మేకలలో చిటికెల వ్యాధి నివారణకు వ్యాక్సిన్



రాజవొమ్మంగి, మే 22, ప్రభాతవార్త

మేకలు గొర్రెలల్లో వచ్చే చిటికెలవ్యాధి నివారణకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని బుధవారం ప్రారం బించినట్లు రాజవొమ్మంగి పశువై ద్యాధికారిడా. తరుణ్‌కుమార్ తెలిపారు. శరభవరం పంచాయతీ వణకరాయిలో 140 మేకలకు ఎంట్రోట్రాక్సిమా వ్యాక్సిన్‌ను సచివాలయ పశువైద్య సహాయకులు పి.వెంకటేష్ వేసారన్నారు. జెడ్డంగి గ్రామచైతన్య నగర్‌లో 178 మేకలకు లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు పర్యవేక్షణలో జెడ్డంగి సచివాలయ సహాయకులు రమణ, అమీనాబాద్ సచివాలయ సహాయకులు చప్పా వీరబాబు వ్యాక్సిన్‌లను వేయడం జరిగిం దన్నారు. చిటికెలవ్యాధి సోకిన గొర్రెలు, మేకలులో ఒక్కసారిగా గంటలో మేత మేయకుండా చనిపోతాయని డా.తరుణ్‌కుమార్ అన్నారు.

# స్టేషన్‌కు రాంకో సిమ్మెంట్ 50 స్టాపర్లు వితరణ

కశింకోట మే 22 ప్రభాతవార్త




మండలంలోని తాళ్లపాలెం గల రాంకో సెమ్మెంట్ ఫ్యాక్టరీ యాజమా న్యం మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు మూడు లక్షల 50 వేలు విలువగల స్టాపర్లను బుధవారం కశింకోట స్టేషన్‌కు అందజేశారు. ఈ స్టాపర్లను కశింకోట సీఐ వినోద్ బాబు అందుకున్నారు. రాంకో సిమ్మెంట్ ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ పి.వీరపాండ్యన్, ఎం కళాధర్, హెచ్ ఆర్ మేనేజర్, ఎమ్ యువరాజు మండలంలో ప్రమాదాలు జరగకుండా నివారించుటకు స్టాపర్లు అందజేసి నట్లు తెలిపారు. అనకాపల్లి డిఎస్పి ఆఫీసుకు 75 స్టపర్స్ ఇచ్చినట్లు తెలిపారు. రాంకో సిమ్మెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులను సీఐ వినోద్ బాబు, ఎస్సై కే.రమేష్ అభినందించారు.

# ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ నరసింహా యజ్ఞం



అనందపురం, మే 22, ప్రభాతవార్త

మండలంలోని గంభీరం వద్ద ఉన్న హారే కృష్ణ వైకుంఠ ఆలయం నిర్మాణ ప్రదేశంలో బుధవారం నరసింహా జయంతి సందర్భంగా ప్రపంచ శాంతిని సర్వదోష నివారణను కాంక్షిస్తూ నరసి ంహా యజ్ఞం నిర్వహించారు మరేకృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాస్త్ర బద్ధంగా వేద పండితులతో యజ్ఞ కుండీని అలంకరించి యజ్ఞం నిర్వహించారు. హారే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ భక్త అంబరీష్ భక్తులకు ప్రవచనాలు వినిపించి ప్రసాద్ వితరణ చేశారు.

# నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

అనందపురం, మే 22, ప్రభాతవార్త

విద్యుత్ లైన్లలో మరమ్మత్తులు చేపడుతున్న దృష్ట్యా గురువారం నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈఈ సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. బోయిపాలెం, గంభీరం, కల్లివానిపాలెం, యాతపేటతో పాటు ఆయా ప్రాంతాలలోని పరిశ్రమలకు కూడా ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

# రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు సందర్శన

విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త



రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు పోసాని వెంకటేశ్వర్లు టీడీపీ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. పార్లమె ంటరీ లీగల్‌సెల్ అధ్యక్షుడు బత్తిరాజశేఖర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌రోజున జూన్ 4 న న్యాయవాదులు తీసుకోవలసిన జాగ్రత్తలు వారు అందించవలసిన సహాయ సహకారాలను గురించి అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను, కుట్రలను ఎలా అధికమించాలి అనే విషయంపై వివరించారు. టీడీపీ, బిజెపి, లీగల్‌సెల్ న్యాయవాదుల కూటమి క్రియాశీల కమైన పాత్ర వహిస్తూ, వారి యొక్క విశేషమైన సేవలు అందించాలని న్యాయవాదులు సమసమాజ స్థాపకులని వారి సేవలను వెలకట్టలేనివి అని చెబుతూ, తదుపరి కార్యచరణ గురించి జరగబోయే ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలు న్యావాదులు నిర్వహించవలసిన విధులు, బాధ్యతలు గురించి చర్చించడం అయినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు పిఎస్‌నాయుడు, వెన్నెల ఈశ్వరరావు, ఎస్ సతీష్ కుమార్, పల్లా బాలాజీ, పి.కిరణ్‌కుమార్, టీడీపీ ప్రధాన కార్యదర్శి పతివాడ గిరిధర్, ఉపాధ్యక్షులు ఉమాశంకర్, కన్నూరు అప్పలనాయుడు ధర్మాల దుర్గాప్రసాద్, అనురాధ, మీనా, ఉమాదేవి, శాంతి ,డి.నరేష్‌కుమార్, సనపల రమేష్, కుంద్రుపు అచ్చంనాయుడు, శ్రీనివాస్, రాజారావు, జనసేన లీగల్‌సెల్ తరపున శ్రీధర్ మణికంఠ, సాయి, తొపాటు, ఈ కార్యక్రమానికి అనేక మంది న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైంది.

# 27నుంచి నోటి కేన్సర్ పై అవగాహన వారోత్సవం

విశాఖపట్నం, మే 22, ప్రభాతవార్త

ఈనెల 31వ తేదీన నో టోబాకోడే సందర్భంగా గీతం దంత కళాశాల, ఆసుపత్రి ప్రజారోగ్య దంత వైద్య విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నోటి కేన్సర్ పై అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విభాగం అధిపతి డాక్టర్ మనీష్‌కుమార్ తెలిపారు పొగాకు సంబంధిత ఉత్పత్తులను వాడే వారు నోటి కేన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈనెల 27వ తేదీ నుంచి వారం రోజుల పాటు గీతం దంత కళాశాల ఆసుపత్రి మరియు గీతం వైద్య కళాశాలలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పోగాకు వాడుతున్న వారు మందు జాగ్రత్తగా ఈ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా రాబోయే ప్రమాదాన్ని తెలుసుకుని తగిన చికిత్సలో జాగ్రత్త పడవచ్చునని తెలిపారు.

# హారేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నరసింహ జయంతి



విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త

శ్రీ నరసింహ జయంతి ఉత్సవములను హారేకృష్ణ మూమ్మెంట్ ఆధ్వర్యంలో శ్రీ పాండు రంగ స్వామి వారి దేవస్థానంలో బుధవారం శ్రీ నరసింహ యజ్ఞమును నిర్వహించారు. శాస్త్ర బద్ధంగా యజ్ఞ కుండీని అలంకరించి వేదపం డితులచే వేద మంత్రాలతో యజ్ఞం జరిగింది. శ్రీమాన్ నిష్కించిన భక్తదాస స్వామి అవతారం ప్రాముఖ్యతను గురించి భక్తులకు వివరించారు. అనంతరం హారేనామ సంకీర్తన శ్రీ నరసింహ స్వామి వారికి పాండురంగ స్వామివారికి మంగళహారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణచేసారు.

# 240 కేంద్రాలలో కొత్తబ్యాచ్‌లను ప్రారంభించిన బైజూస్

జగదాంబ, మే 22, ప్రభాతవార్త

బైజూస్ ట్యూషన్ సెంటర్‌లు (బిటిసిలు), భారతదేశంలోని అతిపెద్ద శక్తివంమైనలెర్నింగ్ సెంటర్‌ల నెట్‌వర్క్, 2024-25 అకడమిక్ సెషన్‌కోసం వారి 240 స్థానాల్లో పూర్తి స్వింగ్‌లో బ్యాచ్‌లను ప్రారంభించాయి. బిటిసిలు కె-12 విద్యార్థుల కోసం తరగతి గది-ఆధారిత ప్రోగ్రామ్‌లను అందిస్తాయి. బైజూ యొక్క మొత్తం డిజిటల్ లెర్నింగ్ యూనివర్స్‌కు యాక్సెస్‌తో అనుబంధం ఉంది. ప్రస్తుత విద్యాసంవత్సరానికి, బైజూస్ బిటిసిలకు వార్షిక రుసుమును కేవలం రూ.36,000కి తగ్గించింది. ఇది ఇతర ట్యూషన్ తరగతులకంటే మరింత తక్కువ, అదేసమయంలో పాఠ్యాంశాలు, భోధనాశాస్త్రం, డెలివరీ యొక్క చాలా ఉన్నతమైన నాణ్యతను అందిస్తోంది. బైజూష్ కూడా ఉపాధ్యాయుల పాత్రపై బలమైనాసక్తిని కనబరిచింది. గతరెండు నెలల్లో రోజుకు దాదాపు 1200 దరఖాస్తులను స్వీకరించింది. ఈనెల 19న మిస్టర్ బైజు రవీంద్రన్, బైజూస్ వ్యవస్థాపకుడు సిఇఒ, సెంటర్ హెడ్‌లందరిని ఉద్దేశిస్తూ ఇంట్రపెన్యూర్స్‌షిప్‌పై ఆధారంగా ఒక వినూత్న వ్యాపార నమూనాను పరిచయం చేసారు.

# ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో అందుబాటులోకి ఆధునిక వైద్యపరికరాలు

### సిఎస్సార్ కింద రూ1.22 కోట్ల ఆర్థిక సాయం అందించిన హెచ్‌పిసిఎల్

విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త



రోగులకు మరింత నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలందించే క్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో ఆధునిక వైద్యపరికరాలు ఆందుబాటు లోకి వచ్చాయి. ఈమేరకు సీఎస్సార్ కింద హెచ్‌పిసిఎల్ కంపెనీ రూ1.22 కోట్ల ఆర్థిక సాయాన్ని విశాఖపట్నం ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలకు అందించింది. ఈ మొత్తంతో సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున చేతుల మీదుగా ఆవిష్కరించి అందుబాటులోకి తీసుకొచ్చారు. నిపుణుల సూచనల మేరకు ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేసిన ఫాకక్షమెషిన్, ల్యూమిరా 300 స్టాండర్డ్ మైక్రోస్కోప్‌లు, హంఫెరీ విజువల్ ఫీల్డ్ అసలైజర్ తదితర పరికరాలు ఇక నుంచి రోగులకు అందుబాటులో ఉండనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య పరికరాల పనితీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి ప్రయోజనాలను వినియోగ పద్దతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరిటెండెంట్ డా.వి .మీనాక్షి, ఆప్తమాలజీ విభాగాధిపతి డా.టి.జ్యోతిర్మయి, ఏఎంసీ ప్రిన్సిపల్ డా.జి.బుచ్చిరాజు ,హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్‌రాజ్, చీఫ్ జనరల్ మేనేజర్ జి.కిరణ్‌కుమార్ ఇతర వైద్యాధికారులు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీమా పంపిణీలోకి ప్రవేశించిన ఆప్‌స్టాక్స్

విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త

భారతదేశపు ముఖ్యమైన సంపద నిర్వహణ వేదికలో ఒకటైన ఆప్‌స్టాక్స్, తాము బీమా పంపిణీ వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు వెల్లడించింది. సంప్రదాయబద్ధంగా స్టాక్‌లు, ఎఫ్‌అండ్‌ఓ, మ్యూచువ ల్‌ఫండ్‌లలో ప్రోడక్ట్స్ అందించడంద్వారా గుర్తింపు పొందినది ఆప్‌స్టాక్స్, ఇప్పుడు బీమా పంపిణీ రంగంలోకి ప్రవేశజంచటం సమగ్ర సంపద నిర్మాణ వేదికగా అభివృద్ధి చెందే దిశగా ఆప్‌స్టాక్స్ సాధించిన గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. నేడు స్టాక్‌లు, ఐపిఓలు, ఎఫ్‌అండ్‌ఓ, కమోడిటీలు, కరెన్సీలు, ఫెక్స్‌డ్‌డిపాజిట్లు, పిఅండ్‌పి లెండింగ్, ప్రభుత్వ బాండ్‌లు, టి-బిల్లులు, ఎన్సిడి లు, బంగారం, ఇన్సూ రెన్స మరెన్నో ఆర్థిక సాధనాల కోసం ఒక స్టాప్ షాప్‌గా ఆప్‌స్టాక్స్ నిలుస్తుంది. ఈ ప్రవేశంతో, కంపెనీ తమ వినియోగదారులకు వారి అవసరాలకు అనుగుణంగా బీమాను కొనుగోలు చేసిందుకు సరళమైన పారదర్శకమైన అనుకూలీకరించిన అనుభవాన్ని అదించడం ద్వారా భారతదేశ బీమా ల్యాండ్‌స్కేప్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం, ఆప్‌స్టాక్స్ తన ప్లాట్‌ఫారమ్‌లో టర్మలైఫ్ ఇన్సూరెన్స్‌ను అందిస్తోంది. త్వరలో హెల్త్ ,మోటర్ ట్రావెల్ ఇన్సూరెన్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఆప్‌స్టాక్స్‌తో భాగస్వామిగా ఉన్న మొదటి బీమా సంస్థలలో ఒకటిగా హెచ్డిఎఫ్సీ లైఫ్ నిలిచింది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో వారి టర్మ ఇన్సూరెన్స్ ప్లాన్‌లను ఖప్రస్తుతానికి అందిస్తుంది.

# ఆడియో అవసరాలకు వన్‌స్టాప్‌షాప్‌గా ఫ్లిప్కార్ట్ ఆడియో

విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త

ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఆడియో ప్రపంచంలో అవసరాలకు తగినట్లుగా సరైన పరికరాన్ని ఎంపిక చేసుకోవడానికి ఫ్లిప్కార్ట్ అన్ని విధాల దోహదపడుతుంది అని ఆసంస్థ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ప్రీమియం సౌండ్ని కోరుకునే సంగీత ప్రేమికులైనా, గేమర్‌అయినా, నమ్మదగిన రోజువారీ ఇయరబడ్ల కోసం వెతుకుతున్న వారైనా కావాల్సినది ఫ్లిప్కార్ట్ ద్వారా అందిస్తామన్నారు. సాటి లేని విలువ సమ్మశక్యం కాని డీలతో టాప్ బ్రాండ్ల నుండి ఆడియో ఉత్పత్తుల యొక్క విస్తృత ఎంపిక ఇక్కడ ఉందన్నారు. ఇందులో నో కాస్ట్ ఈఎంఐ అవకాశాలు ప్రత్యేకమైన ఆఫర్లు ఉన్నాయన్నారు. ఫ్లిప్కార్లో అత్యుత్తమ ఏనిసీ ఎంపికలు చేసుకోవచ్చున్నారు. రియల్‌మి ఎయిర్ 5, వన్‌ప్లస్ నార్డ్‌బ డ్స్-2, సిఎంఎఫ్ బైనథింగ్ బడ్స్ వంటివి వున్నాయన్నారు. వీటిలో శక్తివంతమైన నాయిస్ క్యాన్సిలే షన్ టెక్నాలజీ ఉండటం వల్ల అద్భుతమైన ఎపంపికలుగా నిలుస్తాయాన్నరు. వద్దనుకునే శబ్దాలను నిశబ్దం చేయడానికి నాయిస్ క్యాన్సిలేషన్ను అందుబాటులో ఉందన్నారు. రియల్ మి ఎయిర్ 5 ప్యాక్‌లో 50డిబీదాని తర్వాత సీఎంఎఫ్35.5 గంటలు వన్‌ప్లస్ నార్డ్ బడ్స్ 2.36 గంటలు బ్యాటరీ జీవితంతో ఆదనంగా, రియల్మీ ఎయిర్5లో లీనమయ్యే ఆడియో కోసం డాల్బీ ఆట్మోను కూడా కలిగిఉందని చెప్పారు.

# శ్రీకుంచాలమ్మ,శ్రీదుర్గాలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న ఆర్ఆర్ఆర్ దంపతులు

జగదాంబ, మే 22, ప్రభాతవార్త



జివిఎంసి 55వ వార్డు రెడ్డి కంచరపాలెం గ్రామ దేవత శ్రీదుర్గాలమ్మ పండుగ సందర్భంగా శ్రీ కుంచాలమ్మ శ్రీదుర్గాలమ్మ అమ్మవార్లను మాజీ ఎంపి, ఉండి నియోజకవర్గం కూటమి అభ్యర్థి కె.రఘురామకృష్ణరాజు దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కె.రఘురామకృష్ణంరాజు దంపతులకు టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత శాలువకప్పి సత్కరించారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే విష్ణుకు మార్‌రాజు కూడా అమ్మవార్లను దర్శించుకున్నారు. రెడ్డికంచరపాలెం గ్రామపెద్దలు, ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీలంకకు ఇండియన్ ఆయిల్ ప్రీమియం ఇంధనం ఎక్స్‌పి 100 ఎగుమతి

జగదాంబ, మే 22,ప్రభాతవార్త

ఇండియన్ ఆయిల్ శ్రీలంకకు ప్రీమియం ఇంధనం ఎక్స్‌పి 100ని ఎగుమతి చేస్తుందని ఇండియన్ ఆయిల్‌డైరెక్టర్ (మార్కెటింగ్) వి.సతీష్‌కుమార్ తెలిపారు. నవీ ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్‌ట్రస్టు (జెఎన్పీటి) నుంచి సుపీరియర్ 100 ఆక్టేన్ ప్రీమియం ఇంధనం, ఎక్స్‌పి 100ని మొట్టమొదటిసారిగా ఎగుమతి చేసిందన్నారు. ఈ ఇంధనం హై ఎండ్ వాహనాలకోసం రూపొందించామన్నారు. ఎక్స్‌పి 100 శ్రీలంకలోని తమ కస్టమర్లకు అత్యుత్తమ పనితీరును అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ మా ఉత్పత్తి శ్రీలంకలో కొత్త మార్కెట్‌ను జయించడానికి బయల్దేరిన ఒక ముఖ్యమైన సందర్భాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. దేశం నుంచి ప్రపంచానికి నాణ్యమైన ఉత్పత్తులను పంపగల సామర్థ్యాన్ని ఇది ప్రదర్శిస్తుందన్నారు. భారతదేశం మొదటిసారి 100 ఆక్టేన్ పెట్రోల్ ఎక్స్‌పి 100 దేశీయంగా అభివృద్ధి చేయబడిందన్నారు. హై ఎండ్ వాహనాలకోసం రూపొందించిన ఎక్స్‌పి 100 అసాధారణమైన యాంటీ నాక్ లక్షణాలు కలవన్నారు. ఇంజిన్ పనితీరు, సున్నితమైన డ్రైబిలిటి, మెరుగైన ఇంధనం దీని ప్రత్యేకత అన్నారు. ఈ సందర్భంగా లంక ఇండియన్ ఆయిల్ కంపెనీ చైర్మన్, (ప్లానింగ్ అండ్ బిజినెస్ డెలప్‌మెంట్) డైరెక్టర్ సుజోయ్ చౌదరి మాట్లాడుతూ ఈ ఉత్పత్తి శ్రీలంకకు పంపడంపై ఆనందం వ్యక్తం చేసారు. ఇది చాలా చారిత్రాత్మకమైన రోజుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిఎం (ట్రాఫిక్) జెఎన్‌పిఎ, లంక ఐఓసి బృందం, ఇండియన్‌ఆయిల్ ఉద్యోగులు, పోర్టు అధికారులు, మిస్టర్ గిరీష్ థామస్ పాల్గొన్నారు.

# జన్మభూమి ఎక్స్‌ప్రెస్ భోగి లింక్ కట్



విశాఖపట్నం, మే 22 ప్రభాతవార్త

జన్మభూమి ఎక్స్‌ప్రెస్ సాంకేతిక సమస్యను పరిష్కరించి రైల్వే అధికారులు రైలు బయలుదేరి వెళ్ళడానికి చొరవు తీసుకున్నారు. రైలు నెంబరు (12805) విశాఖపట్నం-లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లోని ఎం-1, డి-1 కోచ్‌లలో సాంకేతిక లోపం తలెత్తడంతో వాల్తేరు డివిజన్ అధికారులు వేగంగా స్పందించారు. సమాచారం అందుకున్న డీవిజనల్ రైల్వే మేనేనజరు సౌరభ్ ప్రసాద్ తక్షణమే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రెండు కోచ్‌ల మార్చడంతో సమర్థవంతంగా తయారైంది. జన్మభూమి సుమారు 9.30 గంటలకు తన గమ్యస్థానాం నుండి బయలుదేరి వెళ్ళింది.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SANGADI KANAKA MAHALAKSHMI D/O SANGADI RAJU, R/O 62-10-44/2, SATYAVEDAM COLONY, MAHALAKSHMI NAGAR, KAKINADA, changing my name from SANGADI KANAKA MAHALAKSHMI to GUVVAN LAKSHMI D/O SANGADI RAJU henceforth being called as **GUVVAN LAKSHMI** for all purposes.

(Ro.No. 7831)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పర్యాటకులకు ఆకట్టుకుంటున్న చాపరాయి అందాలు

డుంబ్రిగుడ రూరల్, మే 22, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం దేశ విదేశాల నుంచి సందర్శింత పర్యాటకులకు చాపరాయి అందాలు ఎంతగానో ఆకర్షణీయంగా ఆకట్టుకుంటుంది. సుమారు రూ.40 లక్షలతో పాడేరు ఐటీడీఏ ద్వారా చాపరాయి జలపాతాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక నిధులు కేటాయించి దేశ విదేశాల నుంచి తిలకించేందుకు వస్తున్న పర్యటకులకు చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. గార్డెన్ అందంగా తయారుచేసి విద్యుత్ కాంతులు, తాగు నీరు సదుపాయాలు కల్పించారు. రాత్రి సమయంలో కూడా చూసేందుకు వీలుగా మెర్క్యూరి విద్యుత్ కాంతులు ఏర్పాటు చేశారు. దీంతో చాపరాయి అందాలు ఎంతో అందంగా చుపరులకు ఆకట్టుకునే విధంగా చాపరాయి కళకళలాడుతుంది.

## చిన్నారులకు ఉచితంగా పాల డబ్బాలు పంపిణీ

డుంబ్రిగుడ రూరల్, మే 22, ప్రభాతవార్త



తల్లిపాలకు దూరమైన చిన్నారులకు ఉచితంగా పాల డబ్బాలు పంపిణీ చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర ట్రస్టీ సభ్యులు ఎన్.జోస్పిన్, ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు వంతల రాంబాబు తధితరులు చేతులు మీదుగా పంపిణీ యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో డంబ్రిగూడ మండలం పెద్ద అంజోడ మరియు బొందుగూడ గ్రామ బురిడీ జోసప్, కిలో జగత్రమ్, కీళ్లో బసంతికి తల్లిపాలు అందక తల్లిదండ్రులు పాల డబ్బాలు కొనలేని పరిస్థితిని గమనించి తల్లిపాలకు దూరమైన చిన్నారులకు నెల నెలకు ఉచితంగా పాలడబ్బాల ఇవ్వడానికి ట్రస్టు సభ్యుడు సురేంద్ర ముందుకొచ్చారు. అనంతరం మాట్లాడుతూ యూనిటీ ఫర్ ఛారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీ చిన్నారికి దత్తత తీసుకొని ఏడాది పాటు ఉచితంగా పాలడబ్బాలు ట్రస్టు వారు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఆదివాసీ తల్లి పాలు అందని అనేక మంది చిన్నారులకు ఉచితంగా పాలడబ్బాలు అందిస్తున్నారని అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ ఆదివాసీ చిన్నారులకు మరింత సేవా కార్యక్రమాలను చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నీలి జోష్ఫిన్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు గ్రామ ఆశ, అంగన్ వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో ఆటల పోటీలు

డుంబ్రిగుడ, మే 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉన్న శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు ఆటల పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను నిర్వహించి విద్యార్థులకు వారి వారి నైపుణ్యతని గుర్తించి ఈ ఆటల పోటీల్లో గెలుపు పొందిన బహుమతులు ప్రధానం చేస్తామని శాఖ గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత అన్నారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు ఇస్తామని ఇందులో వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నేడు కొక్కిరాపల్లి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, మే 22, ప్రభాతవార్త

నేడు 33/11కె.వి పెద్దపల్లి ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి కొక్కిరాపల్లి ఫీడర్ సంబంధించిన లైన్లు మెయింటినెన్స్ పనులు, చెట్టు కొమ్మలు తొలగించు పనులు నిమిత్తం గురువారం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 12గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు క్రింది గ్రామాలకు కరెంటు సప్లై నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ తెలిపారు. కొక్కిరాపల్లి, పెద్దపల్లి, రాంనగర్ వ్యవసాయ కనెక్షన్లు, ఎర్రవరం వ్యవసాయ కనెక్షన్లు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు అవకాశం ఉన్నచోట ఉదయం 5గం.ల నుండి 8గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం 12గం.ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రెండు గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయబడును అని కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## సత్యవరం ఉపాధ్యాయుడు కోన బాబురావుకి డాక్టరేట్

### పలువురు అభినందనలు..

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం డి.ఎల్.పురంనకు చెందిన కోన బాబురావుకి అర్థ శాస్త్రంలో బ్రిడ్జింగ్ జెండర్ గ్యాప్ ఇన్ ప్రైమరీ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అను అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం డాక్టరేట్ (పి.హెచ్.డి) ప్రధానం చేసింది. బాబురావు రెండు అంతర్జాతీయ పరిశోధన పత్రాలు కూడా సమర్పించాడు. కాగా ప్రస్తుతం కోన బాబురావు పాయకరావుపేట మండలం సత్యవరం ఉన్నత పాఠశాల యందు ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్నారు. డాక్టరేట్ అందు కోవడం పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు. ఇదే విషయంపై జికె ఎడ్యుకేషనల్ సొసైటీ హైదరాబాద్ పటాన్ చెరువు గతిక్ కళాశాల అధ్యాపకుడిగా పనిచేస్తున్న డా.ఉండా శ్రీనివాసరావు, నక్కపల్లి మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు కురుందాసు నూకరాజు, నక్కపల్లి మండలం కో-ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, మాజీ ఎంపిటిసి గింజల వెంకటరమణ, సర్పంచ్ కిల్లాడ కృష్ణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, గింజల శ్రీనివాసరావుతోపాటు విశ్రాంతి ఉపాధ్యాయుడు బి.దశరధిరాజు, ఉపాధ్యాయురాలు ఎస్.రాజులు, వి.పద్మావతి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కోరాడ చంద్రరావు, సీనియర్ పాత్రికేయులు పక్కుర్తి నాగేశ్వరరావు, బంగారం వర్తకులు కిల్లాడ శ్రీనివాసరావు, డిఆర్ పురం ఎంపిటిసి కొండ్రకాసులు, పాయకరావుపేట ఫర్నిచర్ రెడ్డి, కూరాకుల చిరంజీవి, కూరాకుల అప్పారావు తదితరులు అభినందనలు తెలిపారు. కోన బాబురావుకు డాక్టరేట్ రావడం డిఎల్ పురం గ్రామానికి ఎంతో గొప్ప పేరు అని పలువురు కొనియాడారు.

## కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నాం : ఆర్వో గీతాంజలి

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



జూన్ 4న జరిగే ఓట్లు లెక్కింపుకు సంబంధించి పాయకరావు పేట అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కోసం 14 టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, 22 రౌండ్లు లెక్కింపు వుంటుందని ఆర్వో కె.గీతాంజలి బుధవారం చెప్పారు. ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్లతో కలిపి మొత్తం 22 రౌండ్లు వుంటాయని చెప్పారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం రెండు టేబుళ్లు ఏర్పాటు చేసే అవకాశం వుందన్నారు. లేదా 500 ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో 2111 పోస్టల్బ్యాలెట్ ఓట్లు పోలైనట్టు ఆమె చెప్పారు.నియోజకవర్గంలో 2,50,744 ఓట్లు వుండగా, 2,06,626 ఓట్లు పోలైనట్టు చెప్పారు. 292 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 14 టేబుళ్లు, 22 రౌండ్లలో లెక్కింపు వుంటుందని చెప్పారు. ఓట్లు లెక్కింపుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లెక్కింపు పాల్గొనే నిర్వహణ సిబ్బందికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సెక్షన్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కౌంటింగ్ సంబంధించి అన్ని ఏర్పాట్లు జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఆరో గీతాంజలి చెప్పారు.

## బోడపాటి పరామర్శ..

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రిలో క్యాన్సర్‌తో బాధ పడుతున్న మండలంలోని పెద్ద తీనార్ల గ్రామానికి చెందిన మైలపల్లి రమణమ్మని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు బుధవారం పరామర్శించారు. రమణమ్మ కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని పెద్దతీనార్ల జనసేన నాయకులతోపాటు సమన్వయ కమిటీ సభ్యుడు పిక్కి స్వామి, మైలపల్లి గిరీష్, చింతకాయల జగ్గన్నాధ రావు, గనగళ్ల వరహాల బాబు, మైలపల్లి నానాజీ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## బోయపాలెం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, మే 22, ప్రభాతవార్త

24న శుక్రవారం 33/11కెవి పరదేశీపాలెం సబ్ స్టేషన్ 11కెవి బోయపాలెం ఇండస్ట్రియల్, 11కెవి కే.కే.పాలెం 11కెవి పరదేశిపాలెం, లైన్ మెయింటనెన్స్ వర్కు కొరకు, ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు బోయపాలెం, గంభీరం, గంభీరం ఏపిఐఐసి, కొత్త కళ్లివానిపాలెం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## సాకేతపురం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మే 22, ప్రభాతవార్త

11కెవి ఎన్ఎడి విద్యుత్ ఫీడర్లో మరమ్మత్తుల నిమిత్తం సాకేతపురం, విమాననగర్, కాకానీనగర్, ఎన్ఎడి ఏరియా తదితర ప్రాంతాల్లో శుక్రవారం 24న ఉదయం 8గం. నుంచి మధ్యాహ్నం 12గం. వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## జీవ వైవిధ్యంపై వ్యాసరచన పోటీలు..

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త




ప్రకృతిని రక్షించేందుకు పునరుద్ధరణ కోసం మానవ మనుగడతో పాటు సమస్తమైన జీవ రాసులు రక్షించేందుకు అందరం కలిసికట్టుగా ప్రకృతిని కాపాడుకోవాలని రబీంద్రనాథ్ ఠాగోర్ ఇంగ్లీష్ క్లబ్ వ్యవస్థాపకుడు వై.వెంకట రమణ అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డి గల్లు శాఖ గ్రంథాలయంలో బుధవారం గ్రంథాలయం అధికారి కె.జనార్ధనరావు ఆధ్వర్యంలో నిర్వహిం చిన వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో వై.వెంకట రమణ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జీవ వైవిధ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు జీవ వైవిధ్యంపై ప్రకృతిని కాపాడుకోవాలని సూచించారు. ఈ వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జూన్ 7న బహుమతులు ప్రదానం జరుగుతుందని జనార్దనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వి.రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములు నిరంతర పర్యవేక్షణ

పాడేరు, మే 22, ప్రభాతవార్త




జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పాడేరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, అడిషనల్ ఎస్పీ ధీరజ్ సంయుక్తంగా డిగ్రీ కళాశాలను సందర్శించి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ప్రతిరోజు స్ట్రాంగ్ రూములో తనిఖీల్లో భాగంగా బుధవారం సందర్శించి స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. ఓట్లు లెక్కింపు విభాగాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం లాగ్ బుక్‌లో అధికారులందరూ సంతకాలు చేశారు. నో ఫ్లయింగ్ జోన్‌గా కౌంటింగ్ సెంటర్లు జిల్లాలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు ఉపరితలంపై ఎటువంటి డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలు, ఫోటోలను చిత్రీకరణను నిషేధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి ఫోటోలు వీడియోలు చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ ఎం.రాజు, డి.ఈ అనుదీప్, సిఐ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం

### సంజీవిని, థింసా, ఆర్‌వైఎస్ఎస్ ఆధ్వర్యంలో దేశీ విత్తన వైవిధ్యంపై చర్చా సమావేశం

అరకులోయ, మే 22, ప్రభాతవార్త



అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో గిరిజన సంఘం సహకారంతో స్వచ్ఛంద సంస్థలైన సంజీవి ని, థింసా, ఆర్‌వైఎస్ఎస్ నిర్వాహకులు బుధవారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవంను ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా తూర్పు కనుమలలో దేశి విత్తన వైవిధ్యంపై చర్చా సమావేశం నిర్వహించి, గిరి రైతులకు దేశీ విత్తనాలు గురించి, వాటి సంరక్షణ గురించి వివరించారు. స్థానిక వ్యవసాయ ఉత్పత్తులు, చిరుధాన్యాల సాగు పద్ధతులు, అధిక దిగుబడి పొందే విధానాలు, సాగు సమయంలో పాటించాల్సిన మెళకువలపై గిరి రైతులకు సలహాలు సూచనలు అందించి అవగాహన పరిచారు. ఈ సందర్భంగా సంజీవిని సంస్థ నిర్వాహకులు దేముళ్ళు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ జీవ విద్య దినోత్సవంను జరుపుకుంటున్నారని, దీనిలో భాగంగానే జీవ వైవిధ్యంతో నిండి ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవంను జరుపుకోవాలన్న ఉద్దేశంతో సంజీవిని, థింసా, ఆర్‌వైఎస్ఎస్ వాసన్ సంస్థలు సంయుక్తంగా గిరిజన సంఘం సహకారంతో అరకులోయలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వైవిధ్యంపై గిరిజన రైతులతో చర్చ జరిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైదరాబాద్‌కి చెందిన ఎన్.బి.పి.జి.ఆర్ ప్రిన్సిపల్, సీనియర్ సైంటిస్ట్ డా.శరత్ మాట్లాడుతూ జీవ వైవిధ్య చట్టంపై గ్రామస్థాయి నుండి సమాజంలోని అన్ని వర్గాలకు అవగాహన అవసరం అన్నారు. చింతపల్లి అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌కి చెందిన శాస్త్రవేత్తలు సురేష్ కుమార్, నందూలు మాట్లాడుతూ రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న అల్లూరు జిల్లా డిపిఎం ఏ.భాస్కరరావు, ఆర్డీవో హేమ సుందర్‌లు మాట్లాడారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు కు గిరిజన సంఘం తరఫున సహాయ సహకారాలు అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశీ విత్తన వైవిధ్యంపై రైతులు అవగాహన పొంది ఉండాలన్నారు. సాంప్రదాయ విత్తనాల గురించి తెలుసుకొని ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జీవ వైవిధ్యాన్ని అడవులని ప్రతి ఒక్కరు కాపాడాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. కాగా ఇటీవల కాలంలో బయోడైవర్సిటీని సమర్ధవంతంగా అమలుపరిచి నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలు పొందిన గిరిజన రైతులను ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అంతకు ముందు గిరిజన సంఘం కార్యాలయం ప్రాంగణంలో 312 రకాలకు చెందిన వివిధ వంగడా లను, మొక్కలను, అరుదైన మొక్కల జాతులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బురిడీ దావిద్, అరకులోయ నియోజకవర్గంకు చెందిన పలువురు గిరిజన రైతుల పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములు నిరంతర పర్యవేక్షణ

పాడేరు, మే22, ప్రభాతవార్త



జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పాడేరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ భావనా వశిస్ట్, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, అడిషనల్ ఎస్పీ ధీరజ్ సంయుక్తంగా డిగ్రీ కళాశాలను సందర్శించి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ప్రతిరోజు స్ట్రాంగ్ రూములో తనిఖీల్లో భాగంగా బుధవారం సందర్శించి స్ట్రాంగ్ రూములను తనిఖీ చేశారు. ఓట్లు లెక్కింపు విభాగాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం లాగ్ బుక్‌లో అధికారులందరూ సంతకాలు చేశారు. నో ఫ్లయింగ్ జోన్‌గా కౌంటింగ్ సెంటర్లుజిల్లాలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలు ఉపరితలంపై ఎటువంటి డ్రోన్ కెమెరాలు, వీడియో కెమెరాలు, ఫోటోలను చిత్రీకరణను నిషేధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి ఫోటోలు వీడియోలు చిత్రీకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఆర్ ఎం.రాజు, డి.ఈ అనుదీప్, సిఐ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అరకు పార్లమెంట్ స్ట్రాంగ్ రూమ్‌ని తనిఖీ చేసిన

## బీజేపీ అరకు పార్లమెంట్ రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక

### స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన భద్రత


పాడేరు, మే22, ప్రభాతవార్త



జాతీయ ఎన్నికల కమిషన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత మధ్య ఈవిఎం మిషన్లు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు పోలీసులు వలయంలో ఉన్న అరకు పార్లమెంట్ ఈవిఎం మిషన్లు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌ని బుధవారం ఉదయం బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక భద్రతా ఏర్పాట్లను పాడేరు డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఈవిఎం మిషన్లు కేంద్ర ప్రభుత్వ బలగాలు, స్థానిక పోలీసులు ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు తీసుకున్నారు అని ఆయన తెలిపారు, రాష్ట్రంలో కొన్ని చోట్ల కేంద్ర ప్రభుత్వం బలగాలతో భద్రత కల్పించినా రాష్ట్ర ఇంటలిజెన్స్ వర్గాలు ద్వారా కేంద్ర ప్రభుత్వంకి నివేదికలో అసంఘీక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ఇంటలిజెన్స్ వర్గాలు ద్వారా తెలుస్తోందని అందుకే రాష్ట్రంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జూన్ 4వ తేదీ వరకు పాడేరులో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చెయ్యడానికి జిల్లా కలెక్టర్ విజయ సునీతకి జిల్లా ఎస్పీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వేంపాడు హైస్కూలు ఎఫ్.ఏ.సి. హెచ్.ఎం.గా మూర్తిరాజు నియామకం

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



మండలంలో వేంపాడు హైస్కూల్‌కి ఎఫ్.ఏ.సి. ప్రధానోపాధ్యాయుడుగా ఎం.మూర్తిరాజును నియమిస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. గతంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసిన నరసింహరావు ఏప్రిల్ నెలలో పదవీ విరమణ చేయడంతో ఆ పోస్ట్ ఖాళీ ఏర్పడింది. అనంతరం విద్యాభివృద్ధికి ఆటంకం లేకుండా ఎఫ్.ఏ.సి బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు అందడంతో 22న విధులలో జాయినయ్యారు. రెగ్యులర్ ప్రధానోపాధ్యాయుడును నియమించేవరకూ ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు తదితరులు ఆయనను అభినందించారు.

### భూ మాయాజాలం కథనానికి స్పందన

## కదిలిన రెవెన్యూ యంత్రాంగం

### తిమ్మాపురం కొండ ఆక్రమణపై చర్యలు -ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు -సొసైటీ పేరిట జరిపిన అక్రమ నిర్మాణాలపై విచారణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో పచ్చటి కొండలను సైతం తొలిచేస్తూ కబ్జా చేసే భూ రాబందుల అక్రమాలను ప్రభాత వార్త వెలుగులోకి తీసుకువచ్చింది. అందమైన భీమిలి బీచ్ రోడ్డు ప్రాంతంలో తిమ్మాపురంలోని ఓ కొండను సైతం కబ్జా చేసి గ్రావెల్ మాఫియాకు తెగబడడమే కాకుండా ఓ సొసైటీ పేరిట నిర్మాణాలు చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రభాతవార్త బుధవారం భూ మాయాజాలం అనే కథనాన్ని ప్రచురించింది. ఈ కథనానికి రెవెన్యూ యంత్రాంగం స్పందించి రంగంలోకి దిగి కొండ ఆక్రమణపై చర్యలకు ఉపక్రమించారు. తిమ్మాపురంలో ఓ కొండను జేసీబీలతో తవ్వి లారీలతో దర్జాగా మట్టి, రాయి తరలించుకుపోయి లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారు. అలాగే ఆ స్థలాన్ని చదును చేసుకుంటూ ఫ్లాట్స్ విభజించి విక్రయించేస్తున్నారు. ఇదంతా స్థానికంగా ఉండే ఓ వ్యక్తి ది విశాఖపట్నం టౌన్ ఫిషర్ ఉమెన్ డ్రై ఫిష్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరిట చేసే నిర్వాకం ఎవరైనా ప్రశ్నిస్తే తమకు రెవెన్యూ అధికారులు కొండను కేటాయించారని, అందుకే నిర్మాణాలు చేస్తున్నామని చెబుతూ సదరు వ్యక్తి అందరిని మోసగిస్తూ కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నాడు. దీంతో కొండ ఆక్రమణ విషయం తెలియడంతో ప్రభాతవార్త భూ మాయాజాలం అనే మెయిన్ క్యాప్షన్ తిమ్మాపురంలో కొండ ఆక్రమణ సొసైటీ సభ్యుల పేరుతో ఇళ్ల నిర్మాణాలు అదే ముసుగులో గ్రావెల్ మాఫియా రెవెన్యూ అధికారుల జాడేది..? జిల్లా కలెక్టర్ మల్లికార్జున దృష్టి సారించాల్సిందే అనే సబ్ క్యాప్షన్స్‌తో ప్రత్యేక కథనాన్ని బుధవారం ప్రచురించింది. దీంతో స్పందించిన భీమిలి తహసీల్దార్ గోవింద చర్యలు చేపట్టారు.. తిమ్మాపురంలో ఆక్రమణకు గురైన కొండ ప్రాంతంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అనుమతులు లేకుండా సదరు భూమిలో ప్రవేశించినా లేదా ఆక్రమించుటకు ప్రయత్నించినా సెక్షన్ 4(1), 4(2), 4(3) ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) ఆక్ట్ 1982 ప్రకారం అలాగే సెక్షన్ 183, 186,188 భారతీయ శిక్షా స్మృతి ప్రకారం ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరిక బోర్డులో తెలిపారు. అలాగే అక్కడ జరిగిన నిర్మాణాలపై కూడా సమగ్ర విచారణ జరుపుతున్నామని భీమిలి తహశీల్దార్ గోవింద ప్రభాతవార్తకు తెలిపారు.

## అయ్యన్నను కలిసిన తోట...

నక్కపల్లి, మే 22, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రస్తుత నర్సీపట్నం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి చింతకాయల అయ్యన్న పాత్రుడును మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ మర్యాదపూర్వకంగా నర్సీపట్నంలోని తన ఇంటి వద్ద కలిశారు. ఈ సందర్భంగా ఆయనను తోట నగేష్ ఘనంగా సత్కరించారు. ఎన్నికల విశ్లేషణపై పలు విషయాలు ఆయనతో తోట మాట్లాడారు. ఉమ్మడి కూటమి విజయం సాధించడం ఖాయమని ఈ సందర్భంగా తోటతో అయ్యన్న చెప్పినట్లు నగేష్ స్థానిక విలేకరులకు తెలిపారు.

## రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి మృతి

### మరొకరికి తీవ్ర గాయాలు

యలమంచిలి, మే 22, ప్రభాతవార్త



యలమంచిలి జాతీయ రహదారి లక్కవరం వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని మరొక్కరికి తీవ్రంగా గాయాలు పాలయ్యారని రూరల్ ఎస్సై సింహాచలం తెలిపారు. రూరల్ ఎస్సై సింహాచలం తెలిపిన వివరాలు ప్రకారం జాతీయ రహదారి లక్కవరం వద్ద బుధవారం ఉదయం రెండు బైకులు ఢీకొన్నట్లు తెలిపారు. మృతుడు మండలం దోసలపాడు గ్రామానికి చెందిన పల్లా లక్ష్మణ్ రావు గుర్తించామని తాపీ పని నిమిత్తం గాజువాక వెళుతుండగా ఈ ప్రమాదం సంభవించిందని తీవ్ర గాయాలు పాలన లక్ష్మణరావు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చెందాడని ఈ ప్రమాదంలో గాయపడిన ఉద్దండం గిరీష్ నక్కపల్లి మండలం డొంకాడ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు చికిత్స కోసం కేజీహెచ్ తరలించాలని తెలిపారు. మృతుడు పల్లా లక్ష్మణరావు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోర్టులో దొంగ హల్చల్

### బ్లేడుతో గొంతు కోసుకునే ప్రయత్నం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



చిన్న కేసులో అరెస్ట్ చేస్తారా.. అంటూ ఓ దొంగ కోర్టులో బ్లేడుతో గొంతు కోసుకునే ప్రయత్నం చేసి హల్చల్ సృష్టించాడు. ఈ ఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కొత్తవలస, మంగళపాలెంకు చెందిన దేశభక్తుల సాయి(20)పై గతంలో దువ్వాడ, గాజువాక పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడెనిమిది కేసులు పెండింగ్లో ఉన్నాయి. హత్యాయత్నానికి పాల్పడిన కేసులోనూ నిందితుడిగా ఉన్నాడు. ఓ ల్యాప్టాప్ చోరీ చేసిన కేసులో గాజువాక నేర విభాగ పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి మంగళవారం గాజువాక కోర్టుకు తరలించారు. అయితే తనను ఈ చిన్న కేసులోనే అరెస్టు చేశారని, ఎక్కడ కోసుకుంటే ఏమవుతుందో తనకు తెలుసునంటూ కోర్టు హాల్లోనే హల్ చల్ చేశాడు. తన వెంట తెచ్చుకున్న తుప్పుపట్టిన ఓ స్టేషనరీ బ్లేడ్తో గొంతు కోసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో న్యాయమూర్తి ఆదేశాలతో సదరు సాయిని హుటాహుటిన పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి ప్రస్తుతం బానే ఉందని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కొత్తగా ప్రవేశపెట్టిన మూడు క్రిమినల్ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని రిటైర్డ్ ఐజి ఇ.దామోదర్ అన్నారు. బుధవారం నగరంలోని ఓ హోటల్లో కేంద్ర ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ బ్రాడ్ కాస్టింగ్ విజయవాడకు చెందిన పీఐబీ ఏర్పాటు చేసిన "వార్త ల్యాప్ ఆన్ త్రీ న్యూ క్రిమినల్ లాస్" అంశంపై జరిగిన వర్క్ షాప్‌కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేస్తే రసీదు ఇవ్వలేదు, న్యాయం జరుగుతుందా అనే అభద్రత భావం ఉంటుందని తెలిపారు. కాని నేడు ఆధునిక విజ్ఞానము వచ్చాక బాధితులు తమకు జరిగిన అన్యాయంపై సంఘటన స్థలం నుండి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఆన్లైన్లో ఫిర్యాదు చేయవచ్చున్నారు. పైగా ఆ ఫిర్యాదు రికార్డెడ్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. బాధితులకి సరైన న్యాయం జరగడం కోసం చట్టాలలో మార్పులు తేవడం జరుగుతుందన్నారు. అలాగే నేరస్తులను విచారించడానికి పోలీసులకు జ్యుడీషియల్ కస్టడీ కాల పరిమితి పెంచనున్నారని తెలిపారు. పెరిగిన సాంకేతిక టెక్నాలజీ నేరాలను నివారించడానికి ఉపయోగించుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదంలోని మరణాలను తగ్గించడానికి, గోల్డెన్ అవర్‌లో చేర్చితే మరణాలను నివారించవచ్చని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులో క్షతగాత్రులను వదిలేసి వెళ్ళిపోతే వారిపై కూడా చర్యలు తీసుకునేలా పరిశీలన ఉందని అన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ చట్టాల ద్వారా బాధితులకు న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం కలిగిస్తుందని తెలిపారు. ఈ చట్టాలతో పరిధితో సంబంధం లేకుండా సంఘటనా స్థలం నుండే ఫిర్యాదు చేసి ఇ-ఎఫ్ఐఆర్ పొందవచ్చున్నారు. ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని ప్రభుత్వం ఈ చట్టాలను తీసుకువచ్చిందని వివరించారు. దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ రిజిస్ట్రర్ డాక్టర్ సిపి నందిని మాట్లాడుతూ గతంలో ఇండియన్ ఇండియన్ పీనల్ కోడ్‌లో కొన్ని చట్టాలు ఉండేవని తర్వాత వాటి సంఖ్యను పెంచుతూ అనేక చట్టాలను చేర్చారన్నారు. ఆర్గనైజింగ్ నేరాలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. అంతేకాకుండా కోర్టులో సమర్పించే ఎవిడెన్స్‌లో కొత్తగా ఎలక్ట్రానిక్ అల్ డిజిటల్ ఎవిడెన్స్ చేర్చారని తెలిపారు. ముఖ్యంగా పాత్రికేయులకు ఆధునిక చట్టాలపై అవగాహన ఉండాలని ఆమె సూచించారు. అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ వై.ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు..

గాజువాక, మే 22, ప్రభాతవార్త

జీతాలు ఇవ్వకుండా ఉక్కు ఉద్యోగుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్న ఉక్కు యాజమాన్య చర్యలను ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి. 21 రోజులు గడిచిన తర్వాత కార్మికులకు సగం వేతనాలు వేసి అధికారులకు మొండి చేయి చూపడం దుర్మార్గమని అన్నారు. బుధవారం ఉక్కు డెడికేషన్ పార్కులో వేలాది మంది కార్మికుల పాల్గొని తీవ్ర నిరసన తెలిపారు. అనంతరం అఖిలపక్ష కార్మిక సంఘాల నేతలు ఒక్కో యూనియన్ నుండి ఒక్కొక్కరు చొప్పున సిఎండి, డైరెక్టర్లను కలిసి కార్మికుల వ్యతిరేకతను తెలిపారు. డార్స్ స్థానంలో కొత్తగా ప్రవేశపెట్టిన బార్స్( బయోమెట్రిక్) పనితీరుపై కార్మికుల వెసులుబాటుపై గతంలో ఉన్న ప్రయోజనాలు సైతం అమలు చేయట్లేదని సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. బార్స్ (బయోమెట్రిక్) వల్ల వస్తున్న ఇబ్బందులు, మెడికల్ పర్మిషన్, బ్యాంకు పర్మిషన్, వంటి అంశాలపై నిర్దిష్టంగా వర్క్స్ హెచ్ఓడికి ఆదేశాలు ఇవ్వాలని సిఎండిని కోరారు. ఉద్యోగుల వేతనాలు బుధవారమే పూర్తిగా చెల్లించాలని పట్టుబట్టారు. దీనిపై స్పందించిన సిఎండి అతుల్ భట్ మాట్లాడుతూ కార్మికుల వేతనాలు గురువారం సాయంత్రానికల్లా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. మెడికల్ పర్మిషన్ వెంటనే అమల్లోకి వస్తుందని, బ్యాంకు ఇతర పర్మిషన్ల విధి విధానాలపై జూన్ 1 నాటికి సర్కులర్ జారీ చేస్తామన్నారు, బయోమెట్రిక్‌కు సహకరించిన కార్మిక సంఘాలకు ధన్యవాదాలు తెలిపారు. కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ పూర్తిస్థాయి ఉత్పత్తి ద్వారానే అధికమించగలమని అన్నారు. కాగా, వచ్చే నెల జీతాలు సకాలంలో చెల్లించాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని అఖిలపక్ష కార్మిక సం ఘాలు హెచ్చరించారు. ఉత్పత్తికి కావలసిన రా మెటీరియల్ సమకూరిస్తే కార్మిక వర్గం అంకిత భావంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిఎండి అతుల్ భట్, ఇతర డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జే అయోధ్యరామ్, వరసాల శ్రీనివాసరావు, విల్లా మోహన్ కుమార్, డి.అప్పారావు, కొమ్మినేని శ్రీనివాస్, దేవిడ్, జీవీ రమణారెడ్డి, శ్రీనివాస్ నాయుడు, మహాలక్ష్మి నాయుడు, సిహెచ్ సన్యాసిరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బోరుభద్రలో ఉచిత వైద్య శిబిరం

సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామంలోని ఎంపీయుపి స్కూల్ ఆవరణలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు తెలిపారు. నరసన్నపేటకు చెందిన ఫిజియోథెరపిస్ట్, సైకాలజిస్ట్ డాక్టర్ లఖినేని సంధ్యారాణి ఆధ్వర్యంలో నరాలు, కండరాలు, ఎముకలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

సంతబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా జరుగుతున్న పోటీల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## డొంకూరులో వివాహిత ఆత్మహత్య

ఇచ్ఛాపురం, మే 22 ప్రభాతవార్త



బూర్జపాడు పంచాయతీ డొంకూరులో వాసుపల్లి ఉష (30) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుంది. రూరల్ ఎస్సై ఎన్.లక్ష్మణ్ చెప్పిన వివరాలు ప్రకారం మృతురాలు గత కొంతకాలంగా తీవ్రమైన మైగ్రేన్ తలనొప్పితో బాధ పడుతున్నట్లు చెప్పారు. ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. భర్త రామారావు, పదేళ్ల కుమార్తె రిత్విక, ఐదేళ్ల కుమారుడు నందన్ ఉన్నారు. కేసు మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలకృష్ణాపురంలో కార్డన్ సెర్చ్




ఇచ్ఛాపురం, మే 22 ప్రభాతవార్త

రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సమ స్యాత్మక గ్రామం అయిన బాలకృష్ణాపురంలో సర్కిల్ పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వ హించారు. ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో హింసాత్మక ఘటనలు తలెత్తకుండా ముందస్తుగా కవాతు నిర్వహించారు. రూరల్ ఎస్సై లక్ష్మణ్, కవిటి ఎస్సై రాము పాల్గొన్నారు.

## అవధానుల చెరువు నుంచి అక్రమంగా మట్టి తరలింపు

ఆముదాలవలస, మే 22 ప్రభాతవార్త



సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం, పాలవలస గ్రామాల మధ్య ఉన్న అవధానుల చెరువు నుంచి మట్టి తవ్వకాలు అక్రమంగా జరుగుతున్నాయని సమీప గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శ్రీకాకుళం మండలం పొన్నాం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ దందాను నడుపుతున్నట్లు చెబుతున్నారు. చెరువులో మట్టి తవ్వకాలు చేపట్టాలంటే ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని తగిన పన్నులు చెల్లించి పనులు జరపాలి. అలా కాకుండా పగలు, రాత్రి అనే తేడాలు లేకుండా ఇష్టారాజ్యంగా జేసీబీలతో తవ్వకాలు చేపట్టి పొలాలను నాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మట్టి, గ్రావెల్, కంకర, మెటల్ వంటివి రవాణా చేయాలంటే ప్రస్తుత ప్రభుత్వ నిబంధనల ప్రకారం విశ్వసముద్రం అనే ఏజేన్సీకి తగిన పన్నులు చెల్లించి రవాణా చేయాలి. అలా కాకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తే తగిన అపరాధ రుసుం విధిస్తారు. ఈ నిబంధనలను పట్టించుకోని మట్టి దందాదారుడు తనదైన శైలీలో కొత్త దందాకు తెరలేపారు. పాలవలస నుంచి లారీల ద్వారా మట్టిని తరలిస్తున్న క్రమంలో ఆముదాలవలస మండలం మునగవలస జంక్షన్ వద్ద విశ్వసముద్రం ఏజేన్సీకి చెందిన సిబ్బంది లారీలు నిలుపుదల చేసి పన్నులు విధించి రశీదులు ఇస్తున్నారు. ఈ పన్ను నుంచి తప్పించుకునేందుకు సదరు వ్యక్తి ఏజెన్సీ సిబ్బందికి కొంత మొత్తం అడ్డదారిలో సమర్పించి రాత్రి వేళ మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నాడు. రాత్రి సమయాల్లో రెవెన్యూ, పోలీస్‌శాఖలు రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలుసుకుని అర్ధరాత్రి తన దందాను కొనసాగిస్తున్నాడు. చెరువు మట్టిని ఇటుక బట్టీలకోసం వాడుతున్నందున మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా తీసుకుని అక్రమ మార్గంలో మట్టిని రాత్రి సమయాల్లో తరలించుకుపోయి అక్కడ వ్యాపారులకు అధిక లాభార్జనకు అమ్ముతున్నాడు. ఈ దందా గత వారం రోజుల నుంచి జరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేకపోవడంతో రైతులు మండిపడుతున్నారు.

## రామతీర్థంలో ఘనంగా వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం

### నరసింహస్వామి జయంతి




నెల్లిమర్ల,మే 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవసా ్థనంలో జరుగుతున్న వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్స వంలో భాగంగా బుధవారం అర్చకులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ప్రాత:కాలార్చన, బాలభోగం నిర్వహించారు. అలాగే గ్రామ బలిహరణ, వైదిక సదస్యం నిర్వహించారు. యాగశాలలో సుందర కాండ హవనం నిర్వహించారు. నమ్మాళ్లవారు తిరునక్షత్రం సందర్భంగా ఉత్స వ మూర్తుల వద్ద నమ్మాల వారికి పంచామృత అభిషేకం విశేషార్చన లను నిర్వహి ంచారు. సాయంత్రం ఆరు గంటలకు నరసింహ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి సాయిరామాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఇఓ వై.శ్రీనివాసరావు పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన అర్చకులు సాయిరామాచార్యులుతో పాటు అర్చకులు ఖండవిల్లి కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యంపై రైతులకు వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన కల్పించాలి



కోటబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

పల్లెల్లో రైతులు పండిన పంటలు నూర్చిన తర్వాత వాటిని కాల్చుతు న్నారని వాటిని కాల్చడం వల్ల వచ్చే కాలుష్యంపై వ్యవసాయశాఖ అధికా రులు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది అవగాహన కల్పించాలని బీజెపి జిల్లా మోర్చ అధ్యక్షులు, మాజీ సైనిక అధికారి మెట్ట మన్మధరావు కోరారు. మండలంలో చాలా గ్రామాల్లో రైతులు వరి, మినప, పెసర, చోడి, జోన్న, శెనగ తదితర పంటలను నూర్చిన తర్వాత వాటిని పొలాల్లోనే ఉంచి మంటలు పెట్టి కాల్చుతున్నారని దీంతో పల్లెలు కాలుష్యంతో కొట్టుమిట్టాడుతున్నాయని, ఈ పొగ వల్ల చాలా మంది వృద్ధులు, చిన్నారులు, రోగులు ఊపిరి ఆడక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు నూర్చిన తర్వాత వచ్చిన వాటిని ఒక దగ్గర వేసి వాటిని కుళ్లబెడితే అవి సేంద్రీయ ఎరువుగా పొలాలకు వాడుకోవచ్చని వ్యవసాయ అధికారులు రైతు భరోసా సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గతంలో పశువులు ఎక్కువగా గ్రామాల్లో పెంచుకునేవారు కనుక పండిన పంటను నూర్చిన తర్వాత వాటిని జాగ్రత్తగా ఉంచి పశువులకు మేతగా పెట్టేవారు. కాని ప్రస్తుతం పశువులు చాలా తక్కువగా ఉన్నందున వాటిని రైతులు దాచి పెట్టుకోకుండా కాల్చేస్తున్నారని, వారికి అవగాహన కల్పించి కోటబొమ్మాళి మండలాన్ని మరో ఢిల్లీలా మార్చవద్దని ఆయన హితవు పలికారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

### ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు



నెల్లిమర్ల,మే 22 ప్రభాతవార్త

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) జిల్లా అద్య క్షుడు పి.రామచంద్రరావు అన్నారు. నెల్లిమ ర్ల మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఆ సంఘం నెల్లిమర్ల తాలూకా యూ నిట్ కార్యవర్గ సమావేశం జరిగింది. సంఘం తాలూకా శాఖ అధ్యక్షుడు పి.వీరన్నదొర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగుల సమస్యలను జిల్లా కమిటి దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషిచేస్తామని అన్నారు. అలాగే అపరిష్కృతంగా మిగిలి ఉన్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులు ఐక్యంగా ఉన్ననాడే హక్కుల సాధన జరుగుతుందని అన్నారు.నెల్లిమర్ల తాలూకా కమిటి అధ్యక్షుడు వీరన్నదొర మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల జిల్లా నాయకత్వం చురుగ్గా స్పందించడం అభినందనీయమని అన్నారు. నెల్లిమర్ల తాలూకా యూనిట్‌ను కార్యవర్గ సభ్యులు సహకారంతో మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావే శానికి జిల్లా కార్యదర్శి కంది వెంకటరమణతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.వి.రమణ, విజయనగరం పట్టణ తాలూకా ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేష్, నెల్లిమర్ల తాలూకా కమిటి అధ్యక్షుడు వీరన్నదొర,ప్రధాన కార్యదర్శి టి.శివప్రసాద్,అసోసియేట్ అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి,కోశాధి కారి ఎం.మురళి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టర్ ఆదినారాయణకు ప్రతినెలా రూ.5వేల పారితోషకం

### ఎస్టేట్ ఆఫీసర్ రావు ఉదారత



నెల్లిమర్ల, మే 22 ప్రభాతవార్త

సెంచూరియన్ విశ్వవిద్యాలయం బిబి ఎ విద్యార్థి బట్టు ఆదినారాయణకు విశ్వ విద్యాలయం ఎస్టేట్ ఆఫీసర్ ఎస్ఎస్ రావు 5వేల రూపాయిల పారితోషకం అందజేశారు. వైస్ చాన్స లర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి తన చాంబర్‌లో మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్స హించడం అభినం దించదగ్గ విషయమని అన్నారు. ఇటీవల అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటా నగర్‌లో జరిగిన ఖేలో ఇండియా విశ్వవిద్యాలయాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆదినారాయణ 81 కిలోల కేటగిరిలో రజత పతకం సాధించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఎస్ఎస్ రావు మాట్లాడుతూ తాను ఆదినారా యణకు ప్రతి నెలా 5 వేల రూపాయిల పారితోషకం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ,స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ,కోచ్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు (బిపి) పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

### మిమ్స్ డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్

నెల్లిమర్ల,మే 22 ప్రభాతవార్త


ఇక్కడి మిమ్స్ వైద్య కళాశాల జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తపోటు (బిపి) నివారణ మాసోత్స వాలను పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిమ్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్టాడుతూ అధిక రక్తపోటు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇప్పటికై రక్తపోటు సమస్యతో ఉన్న వారు నివారణ విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అన్నారు. అధిక రక్తపోటును గుర్తించడం, కొలవడం, లక్షణాలు, అధిక రక్తపోటు వల్ల కలిగే అనర్ధాలు గురించి ఆయన వివరిఒంచారు. మిమ్స్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో ప్రపంచ రక్తపోటు నివారణకు సంబంధించి అవగాహన కోసం మాసోత్స వాలు నిర్వహించనున్నట్లు వివరించారు. బిపి నివారణకు సంబంధించి తీసుకోవాల్సి న జాగ్రత్తలపై రైల్వేస్టేషన్, బస్ స్టాండ్‌లల్లో అవగాహన కేంద్రాలను ఏర్పాటుచే యనున్నట్లు, అలాగే పరీక్ష కేంద్రాలను కూడా నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డాక్టర్ లక్ష్మీకుమార్‌తో పాటు మిమ్స్ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్‌లు డాక్టర్ బి.మల్లేశ్వ ర్‌కుమార్, డాక్టర్ కృష్ణచైతన్య తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## సహ్రాక్షి దేవతా స్వరూపం.. దేవిపురం..



విశాఖపట్నం, ప్రభాతవార్త

దేవిపురం, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం జిల్లా, ఉన్న అరుదైన హిందూమత ఆలయ సముదాయం. ఈ ఆలయ సముదాయం ప్రధానంగా హిందూమతానికి సంబంధించిన శక్తి పాఠశాలకు అనుబంధముగా ఉంది. అది దేవత స్వరూపమైన సహ్రాక్షి (వెయ్యి కళ్ళు కలిగింది)కి, ఆమె భర్త కామేశ్వరుడు (శివుని అంశ)కు అంకితం.



శ్రీకాకుళం వార్త



## ఊడికలపాడులో 108 పశువులకు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు



కోటబొమ్మాళి, మే 22 ప్రభాతవార్త

మండలంలో గల ఊడికలపాడు గ్రామ ంలో 108 పశువులకు బుధవారం జబ్బ వాపు నివారణ టీకాలు వేయడం జరిగిం దని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాల్లో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతుందని కావున రైతులం దరూ పశువైద్య సిబ్బందికి సహకరించి తమ యొక్క పశువులకు టీకాలు వేయించుకునే బాధ్యతను తీసుకుని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించు కోవాలని ఆయన పాడి రైతులకు కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తున్నా యని, ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం, ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి కణజాలము కుళ్లుతుందని,దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతాయన్నారు.

## వేతనదారులందరికీ పనులు కల్పించాలి



రేగిడి, మే 22 ప్రభాతవార్త

రేగిడి మండల కేంద్రంలో ఏపీడీ మీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయకులతో వారాంతపు సమావేశంలో భాగంగా బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడు తూ అన్ని గ్రామ పంచాయతీల్లో వేతనదారులు అందరికీ పనులు కల్పించాలని 300రూపాయలు వచ్చే విధంగా కొలతలు ఇచ్చి పని చేయించాలని ఏపీఓ హరినాథ్ సూచించారు. అలాగే మెట్టు పొలం ఉన్న సన్న చిన్నకారు రైతులకు పండ్ల తోటలు వేసుకోవడానికి అవకాశం ఉందని మరియు తోటలు ఉన్న రైతులకు కందకాలు మరియు చెట్టు చుట్టూ ట్రెంచ్‌లు తవ్వుకొనుటకు మరియు చిన్ననీటి కుంటలు త్రవ్వుటకు అవకాశం ఉందని తెలిపారు. 90 రోజులు హౌసింగ్ పేమెంట్ చేయాలని తెలిపారు. మేట్లు ప్రతిరోజు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సంకాబత్తుల హరినాథ్, ఈసీ రామినాయుడు, సాంకేతిక సహాయకులు మరియు క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరం స్కూల్‌లో సీటు ఒక 'వరం'

### ఐసీడీఎస్ పీడీ బగాది శాంతిశ్రీ



ఆముదాలవలస, మే 22 ప్రభాతవార్త

ఇటీవల సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాస్, శ్రీకాకు ళం గుజరాతిపేటలోని ఏవిఎన్ఎం హైస్కూల్‌ను సందర్శించిన నేప థ్యంలో ఈ పాఠశాలను నర్సరీ నుం చి ప్లస్ 2 వరకు ఒకే క్యాంపస్‌లో ఉండే విధంగా ఒక అంతర్జాతీయ ప్రమాణాలు గల విద్యాలయంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో విద్యా శాఖ కమిషనర్ వారి ద్వారా ఉత్త ర్వులు ఇప్పించడం జరిగింది. అందులో భాగంగా నేడు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బగాది శాంతిశ్రీ, జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఆర్.విజయకుమారి, జిల్లా అకడమిక్ మానటరింగ్ అధికారి గుంట లక్ష్మీనారాయణ, అందరు సెక్టోరల్ అధికారులు పొందరవీధిలో హోమ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ వర్కర్లు, ఐసిడిఎస్ సిడిపిఓ జి.శోభారాణి, ఎంఇఓ కృష్ణ, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారుల బృందం అందుబాటులో ఉన్న డాటా ప్రకారం ఆ ఈడు పిల్లల ఇంటింటికి ప్రవేశాలు కోరుతూ పాఠశాల ప్రత్యేకతలను తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల పిఎం శ్రీ పథకంలో ఎంపిక కావడం వలన విద్యాబోధనతో పాటు విద్యార్థి సమగ్ర సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే విధంగా క్రీడలు, కోకరికులర్ యాక్టివిటిస్‌కు కూడా సమాన ప్రాతినిద్యం ఉంటుందని అధికారులందరూ ముక్తకంఠంతో తెలిపారు.



## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

పాతపట్నం, మే 22, ప్రభాతవార్త

పాతపట్నం మండలం, రౌతులక్ష్మీపురం గ్రామ కాపురస్తులు తూలుగు రామారావు (65) ఈరోజు ఉదయం నాలుగు గంటలకు స్వర్గస్తులయ్యారు. తన ఏకైక కుమార్తె రవళి బాధను దిగమింగుకొని తండ్రికి తలకొరివి పెట్టి, కర్మకాండ చేసింది. రవళి చేసిన కార్యక్ర మం ముందు తరానికి మార్గదర్శకమైన కార్యక్ర మంగా గ్రామస్తులు గుర్తించి హర్షం తెలిపారు. రామారావుకి భార్య భారతమ్మ ఉన్నారు. రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూ రాలని, సర్పంచ్ అంపోలు శ్రీదేవి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి అపర్ణ, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు, గ్రామస్తులు ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు, వారి శ్రేయోభిలాషులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# టి 20లోకి రాని ఆ నాలుగు జట్లు



## ఐపిఎల్ అగ్రస్థానంలోని టీమ్స్‌కు దక్కని చోటు

## అట్టడుగు స్థాయి జట్లలోని ప్లేయర్లకు పెద్ద పీట

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17 దాదాపు రెండు నెలల సుదీర్ఘ ప్రయాణం తర్వాత ముగింపు దశకు చేరింది. మరో మూడు రోజుల్లో జరిగే రెండు మ్యాచ్‌లతో ఈ సీజను విజేత ఎవరో తేలనుంది. ఈ మెగా ఐపీఎల్ ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు జూన్ 2 నుండి ప్రారంభయ్యే ఐసీసీ టీ 20 విశ్వకప్ కప్ కోసం సన్నద్ధమవ్వనున్నారు. ఈ టీమిండియాలోని కొందరు ప్లేయర్లు ఈ నెల 25నే మ్యాచ్ జరిగే వేదిక న్యూయార్క్‌కు బయలు దేరుతుండగా, మిగిలిన వారు ఈ నెల 26 ఫైనల్ మ్యాచ్ అయిన తదుపరి వెళ్లనున్నారు. అయితే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడే టీమిండియా ప్లేయర్లలో ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో టాప్ పొజిషన్‌కు చేరిన జట్లకు చెందిన వారు లేక పోవడం విశేషం. ఈ ఐపీఎల్‌లో ప్లేయర్ల ప్రదర్శన ఆధారంగా వరల్డ్ కప్ టీమ్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు ఎంపిక చేశారు. వీరిలో ఐపీఎల్ లీగ్ స్టేజ్ ముగిశాక పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లలో టీ 20 వరల్డ్ కప్‌లో స్థానం దక్కించుకున్న 15 మంది టీమిండియా ప్లేయర్లలో ఒక్కరూ లేకపోవడం చర్చనీయాంశమైంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్‌ను మెయిన్ టీమ్‌లోని ప్లేయర్లలో చోటు కల్పించకుండా కేవలం రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపిక చేశారు. ఈ విధంగా ఈ సీజన్‌లోని మొత్తం నాలుగు జట్ల నుండి ఒక్క ఇండియన్ ప్లేయర్ కూడా వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. ఈ జట్లలో కోల్‌కతా నైట్ రైడర్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తోపాటు, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ నుండి ఒక్కరూ లేకపోయారు. ఇక ఈ సీజన్ చివరి స్థానంలో ఉన్న ముంబయి ఇండియన్స్‌లో మాత్రం అత్యధికంగా 4 గురు, ఢిల్లీ క్యాపిటల్స్ నుండి 3 ప్లేయర్లు ఉన్నారు. రాజస్థాన్ రాయల్స్ టీమ్ నుండి జైశ్వాల్, సంజూ శాంసన్, యుజ్వేంద్ర చాహల్ ఉన్నారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు నుండి విరాట్ కోహ్లీ, సిరాజ్‌లకు బెర్త్ దక్కింది. చెన్నై సూపర్ కింగ్స్ నుండి శివమ్ దూబే, రవీంద్ర జడేజా వరల్డ్ కప్ టీమ్‌లో స్థానం సంపాదించుకున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ నుండి రిషభ్ పంత్, పటేల్, కుల్దీప్, ముంబయి ఇండియన్స్ నుండి రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్, బుమ్రా టీ 20 వరల్డ్ కప్‌కు టీమిండియాలో చోటు దక్కింది. కాగా టీ 20 వరల్డ్ కప్-2024 కోసం జూన్ 5 నుండి టీమిండియా పోరాటం ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్ జట్టుతోను, జూన్ 9న దాయాది పాకిస్థాన్ జట్టుతో టీమిండియా తలపడనుంది.



## మలేసియా మాస్టర్స్ ప్రిక్వార్టర్స్‌లో గాయత్రి జోడీ

**ఢిల్లీ:** మలేషియా మాస్టర్స్‌లో భారత్ యంగ్ షట్లర్లు ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. కౌలాలంపూర్‌లో జరిగిన విమెన్స్ డబుల్స్ తొలి రౌండ్‌లో ట్రీసా-గాయత్రి జోడీ 21-14, 21-10తో చైనాకు చెందిన హుయాంగ్ యు సన్-లియాంగ్ టింగ్ యుపై గెలిచారు. ఇక మెన్స్ సింగిల్స్‌లో నలుగురు బరిలోకి దిగినా ఒక్కరు కూడా మెయిన్ డ్రాకు అర్హత సాధించ లేక పోయారు. సతీశ్ కుమార్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడగా, ఆయూష్ షెట్టి కూడా నిరాశపర్చాడు. శంకర్ సుబ్రమణ్యం 12-21, 17-21తో ఇండోనేషియాకు చెందిన రుస్తావిటో చేతిలో కంగుతిన్నాడు. విమెన్‌లో తన్యా హేమంత్ 21-23, 8-21తో చైనీస్ తైపీ లిన్ సిహ్ యున్ చేతిలో ఓడింది. డబుల్స్‌లో పాలక్ అరోరా-ఉన్నతి హుడా 10-21, 5-21తో చైనీస్ తైపీ సు యిన్-లిన్ జియున్ చేతిలో పరాజయం చెందారు. మరో వైపు బీడబ్ల్యూఎఫ్ మెన్స్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ మళ్లీ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరింది.



## ఆట

## షార్జా మాస్టర్స్‌లో డ్రాతో గట్టెక్కిన అర్జున్

**ఢిల్లీ:** షార్జా మాస్టర్స్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ (తెలంగాణ) ఏడో రౌండ్స్‌లో అధిగమించాడు. ఇరాన్‌కు చెందిన పర్హామ్ మగ్సూద్ (4.5)తో తలపడి ఏడో రౌండ్స్‌లో డ్రాతో గట్టెక్కాడు. స్టార్టింగ్‌లోనే బలమైన డిఫెన్స్‌తో ఆడిన ఇరాన్ ప్లేయర్ అర్జున్‌కు పుంజుకునే ఛాన్స్ ఇవ్వ లేదు. గేమ్ మధ్యలో అర్జున్ చకచకా పావులు కదుపుతూ ముందుకెళ్లినా ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించ లేకపోయాడు. ఈ రౌండ్ తర్వాత అర్జున్ ఐదు పాయింట్లతో సంయుక్తంగా మూడో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. మరో గేమ్‌లో అరవింద్ చిదంబరం ఇరాన్‌కు చెందిన బ్రాడియా డానేశ్వర్ చేతిలో ఓడి టాప్ ప్లేస్‌ను కోల్పోయాడు. ప్రస్తుతం అరవింద్ 5 పాయింట్లతో ఉండగా, బ్రాడియా ఐదున్నర పాయింట్లతో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు.



## కోహ్లీ భద్రతకు ముప్పు

### పోలీసుల అదుపులో నలుగురు అనుమానితులు

### ప్రాక్టీస్ మ్యాచ్ రద్దు చేసుకున్న బెంగళూరు టీమ్

**ఢిల్లీ:** విరాట్ కోహ్లీకి ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉందా. అవుననే చెబుతున్నారు అహ్మదాబాద్ పోలీసులు. అహ్మదాబాద్‌లో నలుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారి దగ్గర నుండి పోలీసులు ఆయుధాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ విషయం గురించి బెంగుళూరు, రాజస్థాన్ జట్లకు పోలీసులు సమాచారం ఇచ్చారు. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు తమ ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. అరెస్ట్ విషయం కోహ్లీకి తెలిసింది. దీనికి రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు యాజమాన్యం స్పందిస్తూ కోహ్లీ జాతీయ నిధి అని, విరాట్ భద్రతే అత్యధిక ప్రాధాన్యమని, అందుకే రిస్క్ తీసుకోలేమని స్పష్టం చేసింది. మరోపక్క లీగ్ సెకండాఫ్ నుండి గేర్ మార్చి దూకుడు పెంచిన రాయల్‌న ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు మరికొన్ని గంటల్లో ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో పోటీ పడనుండగా, అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ పోరుకు ముందు రాయల్ ఛాలెంజర్స్ ప్రాక్టీస్ సెషన్ ఆడాల్సి ఉంది. కానీ ఆ జట్టు అనూహ్యంగా ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అనుమానిత ఉగ్రవాదుల అరెస్ట్ వల్ల బెంగుళూరు జట్టు ఉన్న హోటల్ దగ్గర భారీ సెక్యూరిటీని మొహరించారు. ప్రత్యేక ఎంట్రీని కూడా ఏర్పాటు చేశారు. ఐపీఎల్ అనుబంధ మీడియా సిబ్బందిని కూడా అనుమతించడం లేదు. ఇక రాజస్థాన్ జట్టు ప్రాక్టీస్ కోసం ప్రయాణించిన బస్సును మూడు పోలీసు వాహనాలు ఎస్కార్ట్ చేశాయి. అలాగే వారు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో మైదానం దగ్గర భారీగా పోలీసులు కాపలాగా ఉన్నారు.

## ఒలింపిక్స్ బెర్త్ కన్ఫర్మ్ అయిన ఆరుగురు రెజ్లర్లకు భారీ ఊరట



**ఢిల్లీ:** ఇటీవలే ముగిసిన బిష్కెక్, ఇస్తాంబుల్ అర్హత టోర్నీలలో సత్తా చాటి పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు ఖాయం చేసుకున్న భారత్‌కు చెందిన ఆరుగురు రెజ్లర్లకు భారీ ఊరట దక్కింది. ఈ రెజ్లర్ల కేటగిరీలలో మళ్లీ ట్రయల్స్ నిర్వహించ బోమని భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్ (డబ్ల్యూఎఫ్ఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఏడుగురు సభ్యులతో కూడిన సెలక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు సంజయ్ సింగ్ వెల్లడించాడు. ట్రయల్స్ వల్ల రెజ్లర్లు ఒక వేళ గాయాల బారిన పడితే అది మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉండటంతో ఆ ప్రయత్నాలను విరమించుకుంది. అయితే ఈ నిర్ణయం పట్ల సీనియర్ రెజ్లర్ ఒకరు కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాగా పారిస్ ఒలింపిక్స్‌లో టికెట్ ఖాయం చేసుకున్న రెజ్లర్లలో 50 కిలోల విభాగంలో వినేశ్ ఫోగట్, 53 కిలోల విభాగంలో అంతిమ్ సంఘల్, 57 కిలోల విభాగంలో అన్షు మాలిక్, 68 కిలోల విభాగంలో నిషా దహియా, 76 కిలోల విభాగంలో రితికా హుడా, 57 కిలోల విభాగంలో అమన్ సెహ్రావత్ ఉన్నారు. పారిస్ ఒలింపిక్స్ ముందు మళ్లీ ట్రయల్స్ నిర్వహణ వద్దని వీరంతా భారత్ రెజ్లింగ్ ఫెడరేషన్‌కు లేఖ రాశారు.

# వాణిజ్యం

## పేటీఎం నికర నష్టం రూ.550కోట్లు..

**న్యూఢిల్లీ, మే 22:** ఆన్‌లైన్ సేవలను అందిస్తున్న పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తన నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. గత త్రైమాసికంలో కంపెనీ భారీ నష్టాలను చవిచూడడంతో పాటు ఆదాయం కూడా దారుణంగా పడిపోయింది. ఫలితాలను ప్రకటిస్తూ, 2023-24 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.550 కోట్ల నష్టాన్ని చవిచూశామని, అంతకుముందు యేడాది ఇదే త్రైమాసికంలో రూ.160 కోట్లుగా ఉన్నామని కంపెనీ తెలిపింది. చెడు ఫలితాల ప్రభావం పేటీఎం షేర్లపై కూడా కనిపించింది. షేర్ మార్కెట్లో ఒడుదుడుకులు ఎదుర్కొంది. ఆర్‌బిఐ నిషేధం ప్రభావం కంపెనీ ఫలితాలపై స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తాజా గా జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాలను పేటీఎం వెల్లడించింది. నాలుగవ త్రైమాసిక ఫలితాలను పేటీఎం వెల్లడించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.168.4 కోట్ల నుంచి రూ.550 కోట్లకు పెరిగిందని తెలిపింది. ఫిన్‌టెక్ కంపెనీ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ ఆదాయం 25శాతం పెరిగి రూ.9,978 కోట్లకు చేరుకుంది. ఐపిఒ ప్రారంభించిన తర్వాత కంపెనీ పూర్తి సంవత్సరం రూ.559 కోట్లను నమోదు చేసింది. ఆదాయం పెరిగిన తర్వాత, కంపెనీ దృష్టి ఇప్పుడు బీమా, క్రెడిట్ వృద్ధిపై పడింది. వార్షిక ప్రాతిపదికన, 2022-23ఆర్థిక సంవత్సరం జనవరి, మార్చి త్రైమాసికంతో పోలిస్తే 2023-24 అదే త్రైమాసికంలో 3శాతం తగ్గింది. కంపెనీ ఆదాయం రూ.2,334.5కోట్ల నుంచి రూ.2,267.1 కోట్లకు తగ్గినట్లు గణాంకాలను విడుదల చేసింది. 2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి, కంపెనీ ఏకీకృత నికర నష్టం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.1,776.5 కోట్ల నుంచి రూ.1,422.4 కోట్లకు తగ్గింది. వివిధ కార్యకలాపాల ద్వారా పేటీఎం ఆదాయం 24.9శాతం పెరిగి రూ.7,977.8 కోట్ల నుంచి రూ.9,977.8 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో నికర చెల్లింపు మార్జిన్, అధిక మార్జిన్ ఆర్థిక సేవల వ్యాపారంలోవృద్ధి కారణంగా సహకార లాభం 42శాతం పెరిగి రూ.5,538 కోట్లకు చేరుకుంది. చెల్లింపు సేవల ద్వారా కంపెనీ ఆదాయం 2024లో 26 శాతం పెరిగి రూ.6,235 కోట్లకు చేరుకుంది.



## 'ఏఐ'ని మనుషుల్లా చూడడం ఆపాలి: సత్య నాదెళ్ల

**వాషింగ్టన్, మే 22:** టెక్ కంపెనీలు ఏఐపై లోతైన పరిశోధనలు చేపడుతున్నాయి. ఈ క్రమంలో ఏఐ సాధనాల్లో మనుషుల తరహా లక్షణాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. నవ్వడం, పాడడం, వివిధ గొంతులతో మాట్లాడగలిగే పర్సనల్ అసిస్టెంట్‌ను ఇటీవల ఓపెన్‌ఏ ఆవిష్కరించింది. అయితే ఈ తరహా ప్రయోగాలపై మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏఐను మనుషుల్లా భావించడం ఆపాలని సూచించారు. ఏఐలో మనుషుల తరహా లక్షణాలను తీసుకురావాలనే ఆలోచన సరికాదని తాను భావిస్తున్నట్లు నాదెళ్ల వెల్లడించారు. అలాగే ఏఐని ఒక సాధనంగా మాత్రమే ట్రీట్ చేయాలని మనుషులకు ఉపయోగించినట్లుగా నామవాచకాలు, సర్వనామాలు వాడడంపై కూడా ఆయన భిన్నంగా స్పందించారు. 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్' అనే పదజాలంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని 'డిఫరెంట్ ఇంటెలిజెన్స్' అనే పదజాలంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని 'డిఫరెంట్ ఇంటెలిజెన్స్'గా వ్యవహరించి ఉండాల్సిందని సూచించారు. మనుషులకు మాత్రమే 'ఇంటెలిజెన్స్' ఉంటుందని, ప్రత్యేకంగా దాన్ని ఆర్టిఫిషియల్‌గా పొందాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ఏఐతో



పూర్తిగా వాణిజ్యపరమైన సంబంధమే ఉండాలని నాదెళ్ల సూచించారు. అవసరమైనప్పుడు సేవలందించే సాధనంగా మాత్రమే ఉపయోగించుకోవాలని తెలిపారు. మనుషుల మధ్య బంధాన్ని రీప్లేస్ చేసేలా అది ఉండకూడదన్నారు.

## కళానిధి మారన్ నుంచి రూ.450 కోట్ల రిఫండ్ కోరనున్న స్పైస్‌జెట్

**న్యూఢిల్లీ, మే 22:** ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పైస్ జెట్ విమానయాన సంస్థ, తన మాజీ ప్రమోటర్ అయిన కళానిధి మారన్ నుంచి రూ.450 కోట్ల మేర రిఫండ్ కోరనుంది. గతంలో మారన్‌కు, ఆయనకు చెందిన కెఎఎల్ ఎయిర్‌వేస్‌కు చెందిన రూ.730 కోట్ల మొత్తం నుంచి అదనంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి వెనక్కి ఇవ్వాలని అడగనుంది. ఈ మేరకు ఆ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఆ కంపెనీ నుంచి ఈ ప్రకటన వెలువడింది. మారన్-స్పైస్‌జెట్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ 2018లో రూ.580 కోట్లు మారన్‌కు చెల్లించాలని స్పైస్ జెట్‌ను ఆదేశించింది. వడ్డీ కూడా చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ వ్యవహారంలో 2023లో ఢిల్లీ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించింది. దీనిపై స్పైస్‌జెట్ అప్పీల్‌కు వెళ్లింది. దీంతో డివిజన్ బెంచ్ గత తీర్పులను పక్కన బెట్టి మారన్‌కు రూ.270 కోట్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో స్పైస్‌జెట్‌కు ఊరట లభించినట్లయింది. గతంలో స్పైస్‌జెట్‌కు ప్రమోటర్‌గా వ్యవహరించిన కళానిధి మారన్, తనకున్న 58.46 శాతం వాటాను ప్రస్తుత ప్రమోటర్ అజయ్ సింగ్‌కు బదిలీ చేశారు. ప్రతిఫలంగా 1500 కోట్ల రూపాయల అప్పుల బాధ్యతను అజయ్‌సింగ్ తీసుకున్నారు. అయితే ఈ ఒప్పందంలో భాగం తనకు కొన్ని వారెంట్స్‌ను జారీచేయలేదని మారన్ ఆరోపించారు. దీంతో ఈ వ్యవహారం కోర్టుకెళ్లింది. దీనిపై మధ్యవర్తిత్వ కోర్టు, ఢిల్లీ సింగిల్ బెంచ్ తీర్పులను అనుసరించిన స్పైస్‌జెట్, మారన్, ఆయనకు చెందిన కాల్ ఎయిర్‌వేస్‌కు 580 కోట్ల రూపాయలు అసలు, 150 కోట్ల రూపాయలు వడ్డీ చొప్పున 730 కోట్ల రూపాయలు చెల్లించింది. ఢిల్లీ హైకోర్టు తాజా తీర్పు నేపథ్యంలో స్పైస్‌జెట్ ఇప్పుడు అదనంగా చెల్లించిన రూ.450 కోట్లు రిఫండ్ కోరనుంది. ఈ క్రమంలో బుధవారం స్పైస్‌జెట్ షేర్లు స్వల్పంగా లాభపడింది.



## అదానీ గ్రూప్‌పై బొగ్గు మరకలు..

**ముంబై, మే 22:** గతేడాది మొత్తం అదానీ చుట్టూ హిండెన్ బర్గ్ రూపంలో ఉచ్చు బిగుసుకుంది. ఎట్టకేలకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సమర్థవంతంగా ఆ గండం గట్టెక్కారు. కాగా ఇప్పుడు మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది. నల్ల బంగారం మరకలు అంటుకుంటున్నాయి. ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ పంపిణీ సంస్థ తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాంగెడ్‌కో) విషయంలో అదానీ గ్రూప్‌పై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును అత్యంత ఖరీదైన ఇంధనంగా విక్రయించి లావాదేవీలు జరిపినట్లు మీడియా నివేదికలు చెబుతున్నాయి. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) సంస్థ సేకరించిన పత్రాలతో కూడిన నివేదికలు మీడియా సంస్థ రిలీజ్ చేసింది. 'అదానీ గ్రూప్ తక్కువ గ్రేడ్ బొగ్గును విద్యుత్ తయారీ కోసం మండిస్తోంది. ఎక్కువ ఇంధనాన్ని తగలబెట్టడం గాలి నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. తద్వారా బంపర్ లాభాలను పొంది ఉండవచ్చు' అని రిపోర్ట్ పేర్కొంది. నివేదిక ప్రకారం జనవరి 2014లో ఇండోనేసియాకు చెందిన బొగ్గును 3,500 కేలరీలు చొప్పున అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. దీన్ని నౌకల ద్వారా తమిళనాడులోని టాంగెడ్కోకు రవాణా చేసి 6వేలు కేలరీలు అత్యంత విలువైన గ్రేడ్ బొగ్గుగా విక్రయించారు. ఈ విధంగా గౌతమ్ అదానీ రెట్టింపు కంటే ఎక్కువ లాభాలను ఆర్జించారు. తమ సంస్థపై వచ్చిన ఆరోపణలు, మీడియా నివేదికలను అదానీ గ్రూప్ ఖండించింది. లోడింగ్, డిశ్చార్జ్ సమయంలో బొగ్గు నాణ్యతను స్వతంత్రంగా పరీక్షించామని తెలిపింది. కస్టమ్స్ అధికారులు, టాంగెడ్‌కో శాస్త్రవేత్తలు కూడా టెస్ట్ చేశారని వివరణ ఇచ్చింది.



## ఇప్పుడు ఇంటిపేరు మ్యాటర్ కానేకాదు:

### జొమాటో సిఇఒ వీడియోపై మోడీ పోస్ట్



**న్యూఢిల్లీ, మే 22:** నేటి భారతంలో ఇంటిపేరుతో పట్టింపు లేదని ప్రధాని మోడీ అన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో జొమాటో ప్రారంభ రోజుల నాటి అనుభవాలను ఆ సంస్థ సిఇఒ దీపిందర్ గోయల్ వివరించారు. ప్రభుత్వ సహకారంతో చిన్న పట్టణానికి చెందిన కుర్రాడు కూడా జొమాటో వంటి సంస్థను స్థాపించడం సాధ్యమవుతుందని తాను నిరూపించినట్లు చెప్పారు. దానికి సంబంధించిన వీడియోను రీపోస్టు చేస్తూ మోడీ స్పందించారు. 'నేటి భారతంలో ఇంటి పేరుతో పట్టింపులేదు. శ్రమించడమే ఇక్కడ ముఖ్యం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మీ ప్రయాణం ఒక ప్రేరణ, స్ఫూర్తిదాయకం. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం అనుకూల వాతావరణాన్ని అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం' అని మోడీ హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నిర్వహించిన 'విశేష్ సంపర్క్' కార్యక్రమంలో గోయల్ పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్ ప్రారంభించాలన్న ఆలోచన వచ్చిన వెంటనే తన తండ్రితో చర్చించానని చెప్పారు. అప్పుడు ఆయన 'నీ తండ్రి స్థాయి ఏంటో తెలుసా? ఇంత చిన్న ఊరిలో మనం ఏమీ చేయలేం. అది అసాధ్యం' అని సందేహం వ్యక్తం చేశారని గుర్తుచేసుకున్నారు. ప్రభుత్వ సహకారంతో తన కల సాకారమైందని, 2008లో సంస్థను స్థాపించినప్పటి నుంచి నేటి వరకు లక్షలాది మందికి ఉపాధి కల్పించడం పట్ల సంతోషం వ్యకనతం చేశారు. ఈ విడియోను కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి 'ఎక్స్' వేదికగా షేర్ చేయగా, దానికి ప్రధాని మోడీ బదులిచ్చారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగి సాయి. రిలయన్స్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సెన్సెక్స్ 250 పాయింట్ల మేర లాభపడగా, నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉద యం 74,165 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,860.33-74,307.97 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి సెన్సెక్స్ 267.75 పాయింట్లు పెరిగి 74,221.06 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 68.75 పాయింట్లు పెరిగి 22,597.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.28గా ఉంది. హిందుస్థాన్ యూనిలీవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఏసియన్ పెయింట్స్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 82.89 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.